అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 24-6-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 116 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,

పెన్షనర్లకు అలవెన్స్‌లు పెంపు

ఉత్తర్వులు జారీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. విభాగాల వారీగా ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే అలవెన్స్‌ను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం శుక్రవారం ఆర్థికశాఖ ఉత్తర్వులిచ్చింది.

జీవో ప్రకారం ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలివే...

- ట్రావెలింగ్ అండ్ కన్వీనియన్స్ అలవెన్స్ ...9లో



బీజేపీని గద్దెదించాలి

విభేదాలను పక్కన పెట్టి పని చేద్దాం : పాట్నాలో ప్రతిపక్షాల సమావేశంలో నేతలు

జులైలో సిమ్లాలో తదుపరి సమావేశం

ఉమ్మడి ఎజెండాను ఖరారు చేస్తాం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారత లౌకిక ప్రజాస్వామ్య పునాదికి, సమగ్రతకు పెను ముప్పుగా పరిణమిస్తున్న సంఘ్ పరివార్ శక్తులను, బీజేపీని అధికారం నుంచి గద్దె దించడమే లక్ష్యంగా జాతీయ రాజకీయాల్లో ఐక్యంగా ఉద్యమించాలని ప్రతిపక్ష పార్టీ నేతల సమావేశంలో అంగీకారం కుదిరింది. జాతీయ ప్రయోజనాల కోసం 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఐక్యంగా పోరాడాలని, విభేదాలను పక్కనపెట్టి వెసులుబాటుతో పనిచేయాలని ప్రతిపక్ష నేతలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఇందుకు గాను ...2లో

కలిసి పనిచేద్దాం...

బీహార్ సీఎం నితీశ్ కుమార్

"సమావేశం ఫలప్రదమైంది. ఈ సమావేశంలో పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. 17 పార్టీలు కలిసి పని చేయాలని నిర్ణయించాం. లోక్‌సభ ఎన్నికల్లో కలిసి ఐక్యంగా పోటీ చేయడానికి ఏకాభిప్రాయం కుదిరింది. కేంద్రంలోని ప్రస్తుత పాలనపై ఐక్యంగా పోరాడేందుకు ఉమ్మడి కూటమి ఏర్పాటుకు నేతలంతా ...2లో



లౌకిక ప్రజాస్వామ్య నిర్మాణమే లక్ష్యం

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి

దేశాన్ని ఫాసిస్ట్ హిందుత్వ దేశంగా మార్చేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోంది. భారత లౌకిక ప్రజాస్వామ్య నిర్మాణాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా సాగుతోంది. దీనిని ఐక్యంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైంది.. సమాఖ్య సూత్రాలు, లౌకికవాదం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ స్తంభాలన్నీ నిరంతరం దాడికి గురవుతున్నాయి. లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా మన చరిత్రను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. సంఘ్ పరివార్‌పై సమిష్టిగా వ్యతిరేకత రావాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అంతర్గత భద్రతా ఉల్లంఘనల ...2లో

బీజేపీపై సంఘటిత పోరు

సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

బీజేపీపై సంఘటిత పోరాటానికి అంగీకారం కుదిరింది. తొమ్మిదేండ్ల బీజేపీ పాలన దారుణంగా ఉంది. దేశ ప్రజాస్వామ్య, లౌకిక నిర్మాణం దాడికి గురైంది. మత-కార్పొరేట్ కూటమికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం సిగ్గులేకుండా కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోంది. సమాఖ్య వ్యవస్థను కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. సమిష్టి పోరాటంతోనే బీజేపీని అధికారం నుంచి తరిమికొట్టగలం.

సిమ్లాలో ఎజెండా రూపొందిస్తాం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

భవిష్యత్తు ఎజెండా సిద్ధం చేసేందుకు జులైలో హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో ప్రతిపక్ష నేతల తదుపరి సమావేశం నిర్వహించనున్నాం. ఉమ్మడి ఎజెండాను సిద్ధం చేయాలనుకుంటున్నాం. ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై వచ్చే సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటాం. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తాం. కేంద్రంలో బీజేపీని గద్దె దించేందుకు కలిసికట్టుగా కృషి చేస్తాం. 2024 ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఆయా రాష్ట్రాల్లో కలిసికట్టుగా ఏవిధంగా పోరాడాలనే విషయంపై ఒక ఎజెండాను ఖరారు చేస్తాం.


పొద్దునా...సాయంత్రం

కరెంట్ షాక్



పీక్ డిమాండ్ పేరుతో అధిక విద్యుత్ చార్జీలు

- గెజిట్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్రాలు అమలు చేయాలని ఆదేశాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మోడీ సర్కారు ఎవర్నీ వదలట్లేదు. ప్రభుత్వం అందించే ఏ సేవా ఉచితం కాదు. అన్నింటికీ డబ్బు చెల్లించాల్సిందే. తొలుత నామమాత్రంగా రుసుములు పెట్టి, ఆ తర్వాత వివిధ రకాల పేర్లతో చార్జీలు పెంచేసి సామాన్యుడిని బాదేయడం మోడీ సర్కారు ప్రత్యేకత! ఇప్పుడు ఇదే తరహాలో పీక్ డిమాండ్ పేరుతో కరెంటు చార్జీలనూ పెంచుతూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎవరికైనా సహజంగా కరెంటుతో ఎప్పుడు పని ఉంటుంది? ఉదయం పిల్లల్ని స్కూళ్లకు తయారు చేయడం దగ్గరి నుంచి ఆఫీసులు, రోజువారీ పనులకు వెళ్లే టైం ఉదయం 6 నుంచి 10 గంటల లోపే...అలాగే సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఇండ్లలో లైట్లు, ఫ్యాన్లు వేసుకొని పనులు చేసుకుంటారు. ఇప్పుడు మోడీ సర్కారు దృష్టి ఈ 'టైం'పై పడింది. ఆ టైంలో కరెంటు వాడితే అధిక చార్జీలు వసూలు చేయాలంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. పైగా దాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలనీ ఆదేశించారు. దీనికి పర్యావరణహితం హ్యాష్‌ట్యాగ్ కట్టి కర్బన ఉద్గారాలు తగ్గించి, సాంప్రదాయ ఇంధన వనరులు...సోలార్, విండ్, జలవిద్యుత్ వంటి వాటిని ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం అంటూ ప్రకటించారు. మోడీ ...2లో

చైనాతో ప్రచ్ఛన్న యుద్ధం పేరిట...

మోడీతో జట్టు కట్టొద్దు



అమెరికాకు హార్వర్డ్ వర్సిటీ ప్రొఫెసర్ జసనోఫ్ హెచ్చరిక



న్యూఢిల్లీ : భారత్‌లో ప్రజాస్వామ్యం, పౌర సమాజం, మైనారిటీల హక్కులపై గత 40 సంవత్సరాలుగా జరుగుతున్న దాడులు నరేంద్ర మోడీ పాలనలో పరాకాష్టకు చేరుకున్నాయని హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాయా జసనోఫ్ విమర్శించారు. చైనాతో ప్రచ్ఛన్న యుద్ధం సాగించే ఉద్దేశంతో మోడీతో జట్టు కట్టవద్దని ఆమె అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ఆమె గురువారం ఓ వ్యాసం రాస్తూ ...9లో



సీఎం సారూ... కనికరించండి

బదిలీల కోసం స్పౌజ్ టీచర్ల నిరీక్షణ

- 18 నెలలుగా ఎదురుచూపులు
- 13 జిల్లాల్లో దంపతులకు తప్పని తిప్పలు
- ఖాళీలున్నా పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బదిలీల కోసం స్పౌజ్ టీచర్లు 18 నెలలుగా ఎదురుచూస్తున్నారు. 13 జిల్లాల్లోని ఉపాధ్యాయ దంపతులను ఒక చోటకు చేర్చాలని కోరుకుంటున్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ సార్...కనికరించాలంటూ వేడుకుంటున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకుగాను 20 జిల్లాల్లో ఉపాధ్యాయ దంపతుల బదిలీలను ప్రభుత్వం పూర్తి చేసింది. మిగతా 13 జిల్లాల బదిలీలను మాత్రం చేపట్టకుండా నిషేధం విధించింది. అయితే మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో గతేడాది జనవరిలో స్కూల్ అసిస్టెంట్ విభాగంలోని 615 మందికి స్పౌజ్ బదిలీలను చేపట్టారు. ఇంకా 1,600 మందికి స్పౌజ్ కోటాలో ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉన్నది. వారంతా 2022, జనవరి నుంచి అంటే 18 నెలలుగా స్పౌజ్ బదిలీల కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు. మంత్రులు, విద్యాశాఖ అధికారులను కలిసి విన్నవించినా, నిరసనలు, ముట్టడులు నిర్వహించినా బదిలీల సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. స్పౌజ్ బదిలీలు జరగకపోవడంతో మహిళా ఉపాధ్యాయుల బాధలు వర్ణనాతీతం. విద్యాసంవత్సరం ...9లో

గృహలక్ష్మితో గూడు గోస తీరదు

ఇంటి నిర్మాణానికి రూ.15లక్షలు ఇవ్వాల్సిందే..

- 27లోపు ప్రభుత్వం నిర్దిష్ట ప్రకటన చేయాలి
- ఇండ్ల స్థలాల పోరాటం ఆగదు : తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ- జైపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకంతో గూడులేని వారి గోడు తీరదని, ఇంటి నిర్మాణానికి రూ.15లక్షలు ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. ఇండ్లు, ఇంటి స్థలాల కోసం చేపట్టిన పేదల పోరాటం ఎవరి బెదిరింపులకూ ఆగదని స్పష్టం చేశారు. పోరాటంలో విజయం సాధించే వరకు పేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం ఈ నెల 18న మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించిన బస్సు ...9లో



అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రక్షణ శాఖ

భూములివ్వండి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఏరియాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలి

- కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి కేటీఆర్ వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రక్షణ శాఖ భూములను త్వరగా బదిలీ చేయాలని రాష్ట్ర మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీ రామారావు కోరారు. శుక్రవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ (ఎస్‌సీబీ) సివిల్ ఏరియాల తొలగింపును వేగవంతం చేయాలని, ఎస్‌సీబీ ఏరియాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నట్టు తెలిపారు. మెహదీపట్నం వద్ద స్కైవాక్ అభివృద్ధి, హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రోడ్ లో ప్యారడైజ్ జంక్షన్ (జింఖానా గ్రౌండ్స్ దగ్గర) నుంచి ఓఆర్‌ఆర్ జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ అభివృద్ధి, ఎన్‌హెచ్-44లో కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఓఆర్‌ఆర్ ...2లో

వేగంగా విస్తరిస్తున్న నైరుతి

పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

- 401 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. దీంతో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం రాష్ట్రంలో 401 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. వచ్చే రెండు,మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొన్ని ప్రాంతాల్లో, మోస్తరు వానలు ఎక్కువచోట్ల పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, ...9లో

సవరించిన రాజ్యాంగ పీఠికనే వాడదాం

పదో తరగతి సాంఘికశాస్త్రం పాఠ్యపుస్తకాలపై దాన్ని అతికించాలి

- డీఈవోలకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి ఆదేశం



వివరాలు 3లో..

పొలిటికల్ హీట్

రాష్ట్రంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు

- ఎత్తుకు పై ఎత్తులు
- సోషల్ మీడియా వేదికగా రూమర్ల ప్రచారం
- జనాన్ని గందరగోళపర్చడమే లక్ష్యం
- ఉత్తమ్ కారెక్కుతున్నారని ప్రచారం
- కేంద్రమంత్రులతో కేటీఆర్ భేటీపై అనుమానాలు
- ఢిల్లీకి రమ్మంటూ ఈటల, రాజగోపాల్‌రెడ్డికి బీజేపీ అధిష్టానం పిలుపు
- కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకేతో కోమటిరెడ్డి సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అధికారం కావాలి. దానికోసం జనాన్ని తమవైపుకు తిప్పుకోవాలి. ప్రత్యర్థులపై అవిశ్వాస ప్రచారం చేయాలి. దానికి సోషల్ మీడియాను వేదిక చేసుకోవాలి. సంచలనం కల్గించే కామెంట్స్ చేయాలి. దానికి ప్రత్యర్థులూ అంతే ఘాటుగా స్పందించాలి. అంతిమంగా ఓటర్లను గందరగోళపర్చాలి. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి ఇలాగే ఉంది. వీటన్నింటికీ దూరంగా జనం గోసను నెత్తికెత్తుకొని, పేదలకు ఇండ్లు, ఇంటి జాగాలు ఇవ్వాలంటూ కమ్యూనిస్టులు భూపోరాటాలు చేయబడితిరి. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నకొద్దీ ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లను షురూ చేసింది. తాజాగా ఓ బృందం ఢిల్లీ నుంచి వచ్చి శాంతిభద్రతలు సహా ఏర్పాట్లపై ఎస్పీలు, కలెక్టర్లతో భేటీ అయ్యింది. ఇంతే వేగంగా రాజకీయపార్టీలు కూడా ఎత్తుగడలు వేస్తున్నాయి. పీసీసీ మాజీ చీఫ్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారంటూ శుక్రవారం ఓ సోషల్ మీడియా పోస్ట్ వైరల్‌గా మారింది. చివరకు ఢిల్లీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి...అలాంటిదేం లేదంటూ ప్రకటన చేశారు. అయినా వైరల్ ఆగకపోవడంతో 'లీగల్'గా చర్యలు తీసుకుంటానంటూ హెచ్చరించారు. ఈ పోస్ట్ ఎవరి సృష్టి? పొగలేకుండా నిప్పు రాజుకుంటుందా? అనే చర్చ రాష్ట్ర రాజకీయవర్గాల్లో జరుగుతున్నది. ఇక మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఆపార్టీ చేరికల కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ మధ్య 'అధికార మార్పిడి' సైలెంట్ వార్ కొనసాగుతూనే ఉంది. మునుగోడులో ఓటమి తర్వాత అక్కడ బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైలెంట్ అయ్యారు. ఈటల, కోమటిరెడ్డి కాంగ్రెస్‌లోకి జంప్ అంటూ ప్రచారం జరుగుతున్నది. దీంతో వాళ్లిద్దర్నీ ఢిల్లీ రమ్మని బీజేపీ అధిష్టానం వర్తమానం పంపింది. దేశానికి మేమే ప్రత్యామ్నాయం అంటున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రులతో భేటీ అయ్యారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో 'ఉప్పు-నిప్పు' పై నీళ్లు చల్లి, ఇద్దరూ దోస్తులవుతున్నారంటూ మరో ప్రచారం ...9లో



పోరుబాటలో కమ్యూనిస్టులు



ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటూ ప్రతి దానికీ రాజకీయ రంగు పులుముతున్నాయి. కమ్యూనిస్టు పార్టీలు మాత్రం ఎప్పటిలాగే ప్రజాసమస్యలపై తమ గళాన్ని విప్పుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పించాలని కొట్లాడుతున్నాయి. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట పట్టి ప్రజల్ని కదిలిస్తున్నది. రాజకీయ కొట్లాటను పక్కనబెట్టి ప్రజాసమస్యలపై దృష్టిసారించాలని పాలకులకు హితవు పలుకుతున్నది.

బీజేపీని గద్దెదించాలి

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం బీహార్ రాజధాని పాట్నాలో 17 రాజకీయ పార్టీలు సమావేశం అయ్యాయి. దాదాపు నాలుగు గంటలపాటు జరిగిన సమావేశానికి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అధ్యక్షత వహించారు. ప్రతిపక్ష పార్టీలు మరింత సమన్వయంతో ముందుకు సాగడానికి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించడానికి,తగిన రాజకీయ వ్యూహం కోసం.. జులై రెండో వారంలో హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

సిద్ధాంతాల మధ్య పోరు ఇది : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

ఇది సిద్ధాంతాల మధ్య పోరు.. "మాకు కొన్ని విభేదాలు ఉండవచ్చు, అయితే ఒక లక్ష్యం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాం. మా భావజాలాన్ని కాపాడుకోవడానికి కృషి చేస్తాం" . నిజానికి, తమలో విభేదాలు ఉన్నప్పటికీ కలిసికట్టుగా పోరాడాలని నిర్ణయించుకున్నాం. సిద్ధాంతాలపై పరస్పరం చర్చించుకుని వాటిని పరిరక్షించుకునేందుకు కృషి చేస్తాం.. దేశ పునాదులపై బీజేపీ దాడి చేస్తోంది. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడితేనే దేశాన్ని రక్షించుకోవచ్చు. దేశం కోసం త్యాగాలు చేయడానికి తమ పార్టీ సిద్ధంగా ఉన్నది. ఢిల్లీ ఆర్డినెన్స్ వివాదంపై ఆప్‌తో విభేదాలు లేకుండా చూసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది.

యునైటెడ్ ఫ్రంట్ ప్రజల ఆశీర్వాదం :ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్

"ఇక్కడ (పాట్నా) ప్రారంభమైన జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) ఉద్యమం మాదిరిగానే, మా ఐక్య ఫ్రంట్‌కు ప్రజల ఆశీస్సులు లభిస్తాయి" .

కలిసే ఉన్నాం..కలిసికట్టుగా పోటీ చేస్తాం: మమతా బెనర్జీ

ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా ఉన్నాయని, కలిసికట్టుగానే ఎన్నికల్లో పోరాడతాయని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. పాట్నాలో ఏదైతే ప్రారంభమైనా ప్రజా ఉద్యమం రూపుదిద్దుకుంటుందని పాట్నాలో తొలి సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. "మేమంతా ఐక్యంగా ఉన్నాం. బిజెపికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుతాం" అని అన్నారు. "బీజేపీ చరిత్రను మార్చాలని కోరుకుంటుంది. మేము చరిత్రను రక్షించేలా చూస్తాం " అని అన్నారు. తాము ప్రతిపక్ష పార్టీలమేనని, దేశభక్తి ఉన్న దేశ పౌరులమని, 'భారత్ మాతను' ప్రేమించే వారిమని ఆమె నొక్కి చెప్పారు. ఫాసిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించడమే తమ లక్ష్యమని చెప్పారు.

జమ్మూకాశ్మీర్‌కు చేరని ప్రజాస్వామ్యం: ఒమర్ అబ్దుల్లా

అతలాకుతలమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు, తిరిగి ప్రజాస్వామ్యాన్ని పాదుకొలిపేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ పాట్నాలో సమావేశమైనట్టు నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రజాస్వామ్యం హత్యకు గురైన దేశంలోనే తాను, మెహబూబా ముఫ్తీ ఉన్నామని అన్నారు.

ప్రజాస్వామ్యంపై అమెరికాలో గురువారంనాడు చర్చ లు జరిగాయని, జమ్మూకశ్మీర్‌కు ప్రజాస్వామ్యం ఎందుకు చేరువకాలేదని ఒమర్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంపై దాడి జరగడం జమ్ము కాశ్మీర్‌లో ప్రారంభమైందని, ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతోందని పీడీపీ అధినేత మెహబూబా ముఫ్తీ విమర్శించారు. మన రాజ్యాంగం, లౌకికవాదం, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతున్న తీరు జమ్మూ కాశ్మీర్‌లో మొదలైంద న్నారు. ఇప్పుడు ఇది దేశవ్యాప్తంగా జరుగుతోందని పేర్కొన్నారు.

దేశ సమగ్రతను కాపాడేందుకు మేము కలిసి వచ్చాం: ఉద్ధవ్ థాకరే

మాకు భిన్నమైన సిద్ధాంతాలు ఉన్నాయని, కానీ దేశ వైవిధ్యం, సమగ్రతను కాపాడటానికి తాము కలిసి వచ్చామని మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాకరే అన్నారు.

ఈ సమావేశంలో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్, మణోజ్ కుమార్ ఝా (ఆర్‌జేడీ), తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, టిఆర్ బాలు (డీఎంకే), జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ (జేఎంఎం), ఢిల్లీ, పంజాబ్ సిఎంలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, రాజ్యసభ ఎంపీలు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా (ఆప్), ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), కెసి వేణుగోపాల్ (కాంగ్రెస్), సుప్రియా సులే, ప్రఫుల్ పటేల్ (ఎన్‌సీపీ), ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ (శివసేన ఉద్ధవ్ ఠాక్రే), అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, ఫిర్హాద్ హకీమ్ (టీఎంసీ), లలన్ సింగ్ (జేడీయూ), దీపాంకర్ భట్టాచార్య (సీపీఐ(ఎంఎల్)) పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్య నిర్మాణమే లక్ష్యం :ఏచూరి

(మొదటిపేజీ తరువాయి)

వంటి ప్రజలను ప్రభావితం చేసే సమస్యలపై ప్రతిపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనను నిర్వహించనున్నాయి.. బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు రాష్ట్రాల్లో చర్చలు జరగనున్నాయి.

కలిసి పనిచేద్దాం...: నితీశ్

(మొదటిపేజీ తరువాయి)

అంగీకరించారు" . తాము జాతీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నామని, దేశ చరిత్రను మార్చడానికి, జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోంది.

పొద్దునా...సాయంత్రం కరెంట్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

సర్కారు చెప్తున్న 'సంప్రదాయ ఇంధన వనరులు' అన్నీ ఇప్పటికే ప్రయివేటు కార్పొరేట్ సంస్థల చేతుల్లోనే ఉన్నాయి. అంతిమంగా వారికి లబ్ధి చేకూర్చడమే కేంద్రం లక్ష్యమని స్పష్టమవుతుంది. దానికోసం 'పీక్ అవర్' పేరుతో జనాన్ని బాదేసేందుకు సిద్ధపడ్డారు. ఇప్పటికే వంటింట్లో గ్యాస్ బండ సబ్సిడీని పూర్తిగా ఎత్తేసి, దాని ధరను రూ.1,200 చేర్చిన విషయం తెలిసిందే. 2023 విద్యుత్ సంస్కరణల పేరుతో భవిష్యత్‌లో కరెంటు బిల్లుల్ని ఇదే తరహాలో పెంచడమే మోడీ సర్కారు లక్ష్యంగా పనిచేస్తున్నది. పీక్ అవర్‌లో కరెంటు వాడితే అధిక చార్జీలు చెల్లించాలి. ఆ తర్వాత వాడే కరెంటు చార్జీల్లో 20 శాతం రాయితీ అంటూ 'బట్టల దుకాణాల్లో వ్యాపారులు ఇచ్చే డిస్కౌంట్ల' తరహాలో ప్రకటన చేసింది. ముందే టారిఫ్ రేట్లు పెంచేసి, దానిలో 20 శాతం రాయితీ అంటూ మరో మోసపూరిత వ్యాపారానికి మోడీ ప్రభుత్వం తెరలేపిందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ కొత్త విధానాలు 2024 ఏప్రిల్ 1 నుంచి తొలుత 10 కిలోవాట్ల లోపు వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు అమలు చేస్తారు. గృహ వినియోగదారుల కరెంటు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించి, 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తేస్తామని కేంద్రం ప్రకటించింది. ఇక్కడితో ఈ 'దందా' నిలిచిపోవట్లేదు. కరెంటు కనెక్షన్ తీసుకొనేటప్పుడు వినియోగదారుడు ఎన్ని కిలోవాట్లు వాడుకుంటారో ముందే చెప్పాలి. అంతకుమించి ఎక్కువ వాడుకుంటే జరిమానాలు, సర్‌చార్జీల పేరుతో ఏడాదికోసారి వడ్డీతో సహా లెక్కించి బిల్లులు పంపుతారు. కడితే సరి...లేకుంటే కనెక్షన్ కట్! మోడీనా...మజాకా!!



అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ అభివృద్ధి, హెచ్‌ఆర్‌డీసీఎల్ ప్రాజెక్ట్ కింద లింక్ రోడ్లు, కొన్ని రోడ్ల విస్తరణ పనులు వంటి ప్రాజెక్టుల కోసం భూమి బదిలీ చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో మంత్రి కేటీఆర్ వెంట ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, జి.రంజిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి చైర్మెన్ బోయినపల్లి వినోద్, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఉన్నారు.

తెలంగాణ అభివృద్ధి చాటాలే...

తెలంగాణ అభివృద్ధిని ప్రపంచానికి చాటేలా తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు. అమరులకు ..అభివృద్ధే అసలైన నివాళి అని తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఐటీ, ఏరో స్పేస్, డిఫెన్స్, ఫార్మా లైఫ్ సైన్సెస్ ఇలా అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతితో ముందుకు పోతున్న హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం కేంద్రం సహకరించాలని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. తొమ్మిదేండ్లలో హైదరాబాద్ నగరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా వచ్చింది గుండు సున్నా అని విమర్శించారు.

హైదరాబాద్ లాంటి నగరంలో స్కైవేల నిర్మాణం కోసం అనేక సార్లు విజ్ఞప్తి చేశామని, రక్షణ శాఖ మంత్రులు మారుతున్నా, కేంద్ర ప్రభుత్వ వైఖరి మారలేదని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్.. ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేసినా ఎలాంటి స్పందన లేదని, జూబ్లీ బస్టాండ్ నుంచి రాజీవ్ రహదారి వరకు ఒక స్కై వే నిర్మాణం, పారడైజ్ చౌరస్తా నుంచి మేడ్చల్ ఓఆర్ఆర్ వరకు మరో స్కై వే నిర్మాణం కోసం రక్షణ శాఖ భూములు ఇవ్వాలని అనేకసార్లు విజ్ఞప్తి చేశామని, కానీ ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు మరోసారి ఈ విషయాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

రక్షణ శాఖ నుంచి రాజీవ్ రహదారి వైపు స్కై వేల నిర్మాణం కోసం 96 ఎకరాల భూమి, మేడ్చల్ వైపు మరో 56 ఎకరాల భూమి ఇస్తే అంతే విలువ కలిగిన భూమిని ఇస్తామని చెప్పినా స్పందన లేదని విమర్శించారు. స్కై వేల మాదిరే స్కై వాక్‌ల నిర్మాణాన్ని కూడా చేస్తున్నామని, ఉప్పల్‌లో చేపట్టిన స్కై వాక్ పూర్తయిందని, కానీ రక్షణ శాఖ పరిమితుల వలన మెహదీపట్నంలో ప్రారంభించిన ప్రాజెక్టు ఆగిపోయిందని అన్నారు. గోల్కొండ, ఇబ్రహీం బాగ్ లింకు రోడ్ల కోసం అవసరమైన రక్షణ భూమిని కూడా కోరామని, కంటోన్మెంట్లో నిరుపయోగంగా ఉన్న భూములను జీహెచ్ఎంసీకి ఇస్తే అక్కడ ప్రజలకు అవసరమైన ఆస్పత్రులు, కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తామని అన్నారు. తమ వైపు నుంచి ప్రయత్న లోపం లేకుండా గత పది సంవత్సరాలుగా ఈ అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నామని, ఈసారి అయినా సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

నేడు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరితో భేటీ

నేడు (శనివారం) పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలుస్తామని, లక్డీకపూల్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు మెట్రో రైల్ విస్తరణ, నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రో కోసం విజ్ఞప్తి చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే అనేకసార్లు ఈ అంశంలో డీపీఆర్‌లు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద ఎంఎంటీఎస్ కోసం అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినా కేంద్రం నుంచి స్పందన లేదని విమర్శించారు. ఎస్ఆర్డీపీ కింద అనేక కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసామని, కానీ రసూల్ పురా వద్ద మూడు, నాలుగు ఎకరాల హోం శాఖ భూమి అందిస్తే అక్కడ ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు పూర్తి అవుతుందని అన్నారు. ఈ విషయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని, ఈ విషయంలో అమిత్ షాను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం కలిసి రావాలని కోరారు. పటాన్‌చెరువు నుంచి హయత్ నగర్ వరకు మెట్రో విస్తరణ కు కూడా కేంద్రం కలిసి రావాలన్నారు.

కేంద్రం సహకరించట్లే....

తొమ్మిదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం తెలంగాణకు సహకరించలేదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని కొనసాగిస్తుందని విమర్శించారు. ఒకవేళ కేంద్రం తన వైఖరి మార్చు కోకుంటే ప్రజల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని హెచ్చరించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిది అమాయ కత్వమో, అజ్ఞానమో తెల్వదని, కిషన్ రెడ్డి ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ప్రజలకు ఇచ్చిన అప్పును కూడా కేంద్రం ఇచ్చిన నిధులుగా చూపించారని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో సుమారు 10 చిన్న పట్టణాలకు మెట్రోలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లో ఎందుకు మెట్రోకి సహకరించాలడం లేదో తెలపాలని అన్నారు. హైదరాబాద్‌లో వరదలు వస్తే సహకరించని కేంద్రం, గుజరాత్, ఇతర బీజేపీ రాష్ట్రాల్లో వరదలు వస్తే ఎందుకు నిధులిచ్చిందో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. నిస్సహాయంగా ఉన్న కిషన్ రెడ్డిని కంటే పెద్ద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తాము ఇవ్వగలమని అన్నారు. ప్రధానమంత్రి మోడీకి అవకాశం ఇస్తే ఢిల్లీని కూడా తీసుకెళ్లి గుజరాత్‌లో పెడతారని విమర్శించారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశాన్ని అభివృద్ధి చేయడంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు విఫలం అయ్యాయని దుయ్యబట్టారు.

భూదాన పత్రాలు పొందిన పేదలందరికీ పట్టాలివ్వాలి

- సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ, ఓపీడీఆర్, ఏఐఆర్‌డబ్ల్యూఓ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూదాన పత్రాలు పొందిన పేదలందరికీ వెంటనే పట్టాలివ్వాలని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది టి.లక్ష్మీదేవి, ఏఐఆర్‌డబ్ల్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు బీవీ.సుధారాణి, సీపీఐ(ఎంఎల్) ఆర్ఐ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం, రాష్ట్ర కమిటీ సభ్యులు పూర్ణచందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో భూదాన్ యజ్ఞ బోర్డు చైర్మెన్ గున్నా రాజేందర్‌రెడ్డి తారామంతిపేటలోని 235, 236, 615, 616, 617 తదితర సర్వే నెంబర్లలో 2014 మార్చి, ఏప్రిల్ నెలల్లో కుటుంబానికి 100 గజాల చొప్పున ఇంటి స్థలాలను ఇచ్చి ప్రొసీడింగ్స్ ను జారీ చేసారని గుర్తుచేశారు. ఆ ప్రొసీడింగ్ ఆర్డర్లు పొందిన పేదలు తాము ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని హయత్‌నగర్ ఎస్డీఓ కార్యాలయంలో తలా రూ.3200 జమచేశారని తెలిపారు. అప్పటి జాయింట్ కలెక్టర్ కూడా పేదలకు డీ ఫాం పట్టాలివ్వాలని కలెక్టర్‌కు లేఖ రాశారని గుర్తుచేశారు. కలెక్టర్ ఇవ్వకుండా తాత్సారం చేశారని ఆరోపించారు. సీఎం కూతరు కవిత, మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, తదితరులకు వినతిపత్రాలిచ్చినా, ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేసినా రాష్ట్ర సర్కారు పట్టడం లేదని వాపోయారు. ఆ పేదలకు డీ ఫాం పట్టాలివ్వాలని హైకోర్టు చెప్పినా రాష్ట్ర సర్కారు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

పార్టీ మారేటోళ్లను మేం ఆపబోం

- మునిగిపోయే నావలో ఎక్కితే వారికే నష్టం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పార్టీని వీడి వేరే పార్టీలోకి వెళ్లాలనుకునే వాళ్లను తాము ఆపబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. మునిగిపోయే నావలాంటి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే వారికే నష్టమని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ..శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ లేకుంటే జమ్మూకాశ్మీర్ పాకిస్థాన్‌లో, కలకత్తా బంగ్లాదేశ్‌లో భాగమయ్యేవన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A NO. 631 OF 2020
IN
O.S NO. 226 OF 2020

BETWEEN
Smt Vonteru Laxmi @ Sheelam Galamma .....*Petitioner/Plaintiff*
AND
Smt Sheelam Laxmi and others .....*Respondents/ Defendants*

NOTICE

To
2. Smt Papagari Poolamma, W/o. Late Venkat Reddy, D/o. Late Sheelam Anji Reddy, Age: 58 years, Occ: House Wife, R/o. C/o. P. Santosh Reddy, H.No.G-2, Sri Kalyan Residency, Sai Venkat Enclave, Nizampet Road, Nizampet, Ranga Reddy District - 500 090.
3. Smt Papagari Niranjana, W/o. Narsimha Reddy, D/o. Late Sheelam Anji Reddy, Age 53 years, Occ: House Wife, R/o. H.No.1-9-202/7/2/1, First Floor, Near Ramalayam, Ram Nagar, Hyderabad.
5. Smt Koduru Arundathi @ Sheelam Premalatha, W/o. Koduru Anji Reddy, D/o. Late Sheelam Anji Reddy, Age 43 years, Occ: House Wife, R/o. Mamidiyala Mumpu Gramam Village, Marukukku Mandal, Siddipet District. Presently Residing at Double Bedrooms Houses Colony at Vontimamidi Village, Mulugu Mandal, Siddipet District.
8. Smt Sheelam Godavari, D/o. Sheelam Agi Reddy, Age 41 years, Occ: House Wife, R/o. H.No.3-8-34, Reddy Street, Jangaon Town, Mandal and Distnct.
12. Smt Sheelam Kaveri, D/o. Sheelam Agi Reddy, Age 38 years, Occ: Software Employee, R/o. H.No.3-8-34, Reddy Street, Jangaon Town, Mandal and District.
14. Gaddam Venkataiah, S/o. Late Somaiah, Age 83 years, Occ: Business, R/o. H.No.1-6- 97/A, Gunj, Bhongir Town and Mandal, Yadadri-Bhongir District.
15. Sheelam Anjamma, W/o. Sheelam Agi Reddy, Age 63 years, Occ: House Wife, R/o. H.No.3-8-34, Reddy Street, Jangaon Town, Mandal and District.

That the above case posted on 30-08-2023 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case **on 30-08-2023 at 10.30AM**, the matter will be decided exparte.

BY THE ORDER OF THE HON'BLE COURT
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S NO. 226 OF 2020

BETWEEN
Smt Vonteru Laxmi @ Sheelam Galamma .....*Plaintiff*
AND
Smt Sheelam Laxmi and others .....*Defendants*

NOTICE

To
2. Smt Papagari Poolamma, W/o. Late Venkat Reddy, D/o. Late Sheelam Anji Reddy, Age: 58 years, Occ: House Wife, R/o. C/o. P. Santosh Reddy, H.No.G-2, Sri Kalyan Residency, Sai Venkat Enclave, Nizampet Road, Nizampet, Ranga Reddy District - 500 090.
3. Smt Papagari Niranjana, W/o. Narsimha Reddy, D/o. Late Sheelam Anji Reddy, Age 53 years, Occ: House Wife, R/o. H.No.1-9-202/7/2/1, First Floor, Near Ramalayam, Ram Nagar, Hyderabad.
5. Smt Koduru Arundathi @ Sheelam Premalatha, W/o. Koduru Anji Reddy, D/o. Late Sheelam Anji Reddy, Age 43 years, Occ: House Wife, R/o. Mamidiyala Mumpu Gramam Village, Marukukku Mandal, Siddipet District. Presently Residing at Double Bedrooms Houses Colony at Vontimamidi Village, Mulugu Mandal, Siddipet District.
8. Smt Sheelam Godavari, D/o. Sheelam Agi Reddy, Age 41 years, Occ: House Wife, R/o. H.No.3-8-34, Reddy Street, Jangaon Town, Mandal and Distnct.
12. Smt Sheelam Kaveri, D/o. Sheelam Agi Reddy, Age 38 years, Occ: Software Employee, R/o. H.No.3-8-34, Reddy Street, Jangaon Town, Mandal and District.
14. Gaddam Venkataiah, S/o. Late Somaiah, Age 83 years, Occ: Business, R/o. H.No.1-6- 97/A, Gunj, Bhongir Town and Mandal, Yadadri-Bhongir District.
15. Sheelam Anjamma, W/o. Sheelam Agi Reddy, Age 63 years, Occ: House Wife, R/o. H.No.3-8-34, Reddy Street, Jangaon Town, Mandal and District.

That the above case posted on 30-08-2023 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case **on 30-08-2023 at 10.30AM,** the matter will he decided exparte.

BY THE ORDER OF THE HON'BLE COURT
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR

ఊహాజనిత కథనాలను ప్రసారం చేస్తున్నారు..

వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తనకూ తెలంగాణ ప్రజలకు మధ్య దూరం పెంచేందుకు ప్రయత్ని స్తున్నారని వైఎస్ఆర్ టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఊహాజ నిత కథనాలను ప్రసారం చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆమె వాపోయారు.

తెలంగాణ ప్రభుత్వం
ఇ.ఇ. పిహెచ్ఎండి నిజామాబాద్

కొటేషన్ నోటీసు

నెం.05/2023-24, తేది:22-06-2023

ద్రుబ్బా క్రిమిటోరియం వద్ద అవసరానికి అనుగుణంగా డ్రిప్ ఇరిగేషన్ విధానం ఏర్పాటులో భాగంగా కొటేషన్ నోటీసు ఆహ్వానించడమైనది. కొటేషన్ల సమర్పణ తేది:26-06-2023, ఉ.గం.11-30 నిమిషాలకు ముగిస్తుంది. పూర్తి వివరాల కోసం కార్యాలయపు పనివేళల్లో దయచేసి సంద్రదించండి: ఇఇ పిహెచ్ డివిజన్ నిజామాబాద్, సంప్రదించాల్సిన నెంబర్: 6309506351.

సం/-
ఇఇ పిహెచ్ డివిజన్, నిజామాబాద్

DIPR R.O.No.804-DP/CL/ADVT/1/2023-24, Dt: 23.06.2023

తెలంగాణ ప్రభుత్వం : రహదారుల మరియు భవనముల శాఖ

టెండరు నోటీసు

సి.టి.ఎస్. నం : షార్ట్ సి.టి.ఎస్ నం.5/ఈఈ/డి.బి./సెక్.డి/2023-24 తేది: 17.06.2023

పనులు : 9 పనులు, పనుల పేర్లు : నిజామాబాదు జిల్లాలోని పర్యవేక్షక అభియంత గారి కార్యాలయములో గోడ నిర్మాణము పనులు మరియు డి ఎ ఓ డి ఈఈ గదుల కోసం గోడల నిర్మాణము గురించి, అంచనా మొత్తం : రూ.8.46 లక్షలు వేలం వేయుటకు ప్రారంభ తేది మరియు చివరి తేది : 24.06.2023 నుండి 28.06.2023 సాయంత్రం 3.30 గం.ల వరకు, టెక్నికల్ బిడ్ ప్రారంభ తేది : 28.06.2023 @ సా. 3.30 గం. లకు, ప్రైస్ బిడ్ ప్రారంభ తేది : 28.06.2023 @ సా. 4.00 గం.లకు. పైన తెలుపబడిన పనులు వివరములు కార్యనిర్వాహక అభియంత (ర.మ.భ) నిజామాబాద్ కార్యాలయములో తేది 24.06.2023 నుండి 28.06.2023 వరకు సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వాహక అభియంత (ర.మ.భ) డివిజన్, నిజామాబాద్

DIPR R.O.No.811-DP/CL/ADVT/1/2023-24. Dt: 23-06-2023

ఇ-వేలం ద్వారా విక్రయ ప్రకటన

ఐబిబిఐ(లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్,2016లోని నిబంధన 32 ప్రకారం కంపెనీ యొక్క విక్రయం/ ఆన్‌గోయింగ్ కన్సర్న్ ద్వారా వాణిజ్యం/ ఎస్‌వి ఎస్‌విఎస్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క ఆస్తుల (లిక్విడేషన్‌లో) ("కార్పొరేట్ డెటార్") విక్రయం

రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లాట్ నెం.31, 2వ అంతస్తు, ఫేజ్-1, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ.
కార్పొరేట్ కార్యాలయం: డోర్ నెం.8-3-167/డి/714/ఎ, శ్రీ పద్మ కృష్ణా యొక్క నివాసం, లక్ష్మీ నగర్, ఎర్రగడ్డ, హైదరాబాద్-500038, తెలంగాణ.

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ద్వారా కంపెనీ యొక్క విక్రయం/గోయింగ్ కన్సర్న్ విధానం ద్వారా వాణిజ్యం/కార్పొరేట్ డెటార్ యొక్క ఆస్తుల విక్రయం నిమిత్తం లిక్విడేటర్ నియమించబడ్డారు. విక్రయం ఇ-వేలం యొక్క ప్లాట్‌ఫామ్ https: www.bankeauctions.com ద్వారా నిర్వహించబడును. (మొత్తం లక్షల రూపాయల్లో)

నెం.	ఆస్తి వివరణ	రిజర్వ్ ధర	ఇఎండి మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం
1	గోయింగ్ కన్సర్న్ ద్వారా కంపెనీ పూర్తి స్థాయిలో	56.25	5.625	0.05
2.	ఇ-వేలం తేదీ& సమయం	24-07-2023, ఉ.గం.10-00 నుండి మ.గం.1-00 వరకు		
3.	అర్హత సమర్పణకు చివరి తేది/బిడ్ డాక్యుమెంట్	8,జులై,2023		
4.	తనిఖీ కోసం చివరి తేది	17,జులై,2023 (ఉ.గం.11-00 నుండి సా.గం.4-00 వరకు) సంప్రదించాల్సిన వ్యక్తి: లిక్విడేటర్ యొక్క మొబైల్ నెంబర్: 7032808974		
5.	ఇఎండి సమర్పణకు చివరి తేది	22607-2023 (సా.గం.5కంటే ముందుగా)		

ముఖ్యాంశాలు:
1) లిక్విడేషన్ ఎస్టేట్ పేరిట సిడి యొక్క ఫైనాన్షియల్ క్రెడిటార్ల యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ అన్ని ఐబిఐ పేరిట అక్కడ నుండి రిలింక్విష్ చేయబడినవి.
2) ఔత్సాహిక బిడ్డర్ అనగా ఎవరైతే వారి యొక్క ఇ-వేలం ప్రక్రియలో బిడ్ సమర్పించనున్నారో వారికి సూచించడమేమనగా వారంతా లిక్విడేటర్ యొక్క ఇ-మెయిల్. liquidation.svsvs@gmail.com వద్ద సమర్పించాలి , తద్వారా బిడ్ సమర్పణకు అవసరమైన నిర్ధారణ పొందేందుకు అవకాశం ఉంటుంది.
3) ప్రీబిడ్ అర్హతను పొందిన బిడ్డర్లంతా మరియు అర్హత నిర్ధారణ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చును. దీని కోసం బిడ్ యొక్క రిజర్వ్ ధర అనగా రూ.56,25,00,000/- (రూపాయలు యాభై రెండు కోట్ల ఇరవై ఐదు లక్షలు మాత్రమే) సమర్పించాల్సి ఉంటుంది.

ఇ-వేలం యొక్క షరతులు మరియు నిబంధనలు:
1) ఇ-వేలం ద్వారా విక్రయానికి సంబంధించిన సమాచారం ఔత్సాహిక బిడ్డర్లకు అనగా ఎవరైతే వేలంలో పాల్గొనదలచారో వారంతా కార్పొరేట్ డెటార్ ద్వారా నిర్వహించే విక్రయ విధానంలో ఇ-వేలం ద్వారా పాల్గొనవచ్చును.
2) ఇ-వేలాన్ని "ఎక్కడ ఎలా ఉన్నదో అదే విధంగా" "ఏదైతే ఉన్నదో అదే విధంగా" మరియు "రికోర్స్ ఆధారితం లేకుండా" సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, గుర్గావ్ ద్వారా నిర్వహించబడును. (https://www.bankeauctions.com)
3) ఈ నోటీసును ఇ-వేలం ప్రాసెస్ ద్వారా సంబంధిత సమాచారం యొక్క మెమోరాండమ్ ద్వారా అనగా వీటి కార్పొరేట్ డెటార్ యొక్క ఆస్తుల వివరాలు, లిక్విడేటర్ వద్ద లిక్విడేషన్ అందుబాటులో ఉన్న దాని ప్రకారం పొందుపర్చిన వివరాలకు అనుగుణంగా రిఫర్ చేసుకోవాలి. పేరు మరియు టెక్నికల్ సపోర్ట్ యొక్క కాంటాక్ట్ నెంబర్ అనగా శ్రీ పి.ధరణి కృష్ణ, మొబైల్ నెంబర్: 9948182222 మరియు ఇ-మెయిల్ ద్వారా అయినట్లయితే liquidation.svsvs@gmail.com పై మెయిల్ చేయగలరని మనవి.
4) ఇ-వేలంలో పాల్గొనే ఔత్సాహిక వేలందారులకు సూచించడమేమనగా వారంతా బిడ్ ఫామ్‌ను నింపే ముందుగా ఇ-వేలంలోని షరతులు మరియు నిబంధనలను చదువుకొని పూరించాలని కోరడమైనది మరియు ఇ-వేలంలో పాల్గొనే ముందుగా జాగ్రత్తగా చదువుకొని బిడ్ ఫామ్‌ను సమర్పించాలి.
5) అన్ని బిడ్లను స్వీకరించే లేదా తిరస్కరించే లేదా ఇ-వేలాన్ని వాయిదా వేసే/రద్దు చేసే అధికారం లిక్విడేటర్‌కు ఉంటుంది, ఈక్రమంలో ఎలాంటి కారణాలను చూపే అవసరము లేదని తెలియజేయనైనది.
6) ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ కోడ్, 2016లోని నిబంధనలకు అనుగుణంగా మరియు రెగ్యులేషన్స్‌కు అనుగుణంగా విక్రయం నిర్వహించబడును.

గొల్ల రమాకాంత రావు
లిక్విడేటర్
ఎస్‌వి ఎస్‌విఎస్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క విషయంలో
ఐపిఎఐసిఎఐ ద్వారా జారీ చేయబడిన ఎఫ్ఎ యొక్క చెల్లుబాటు తేది:20-12-2023

తేది:24-06-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం-జి

ఆసక్తి వ్యక్తీకరణ కోసం ఆహ్వానం
మెసర్స్ కృష్ణా ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియాలోని రెగ్యులేషన్ 36ఎ(1) ప్రకారం) (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 ప్రకారం

సంబంధిత వివరాలు		
1.	పాన్/సిఐఎన్/ఎల్ఎల్‌పి నెం.తో పాటు కార్పొరేట్ డెటార్ పేరు	మెసర్స్ కృష్ణా ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి (LLPIN: AAF-5769)
2.	రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా	ఇంటి నెం. 1-18/1,ప్రభాత్‌నగర్ కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500060, ఇండియా
3.	యుఆర్ఎల్ వెబ్‌సైట్	వర్తించదు, కార్పొరేట్ డెటార్‌కు ఎలాంటి వెబ్‌సైట్ పని చేయడం లేదు
4.	అత్యధికంగా స్థిరాస్తులు ఆస్తులు ఉన్న ప్రదేశం మరియు వివరాలు	కార్పొరేట్ డెటార్‌కు వాణిజ్య కార్యకలాపాల్లో ఉన్నారు కాబట్టి,ఎలాంటి స్థిర ఆస్తులు లేవు.
5.	ఇన్‌స్టాల్ చేయబడిన మెయిన్ ప్రొడక్ట్/ సేవలు	కార్పొరేట్ డెటార్ వాణిజ్య కార్యకలాపాల్లో ఉన్నారు కాబట్టి వర్తించదు
6.	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన సేవలు/ ఉత్పత్తులు మరియు పరిమాణం	Rs.97,18,990.50
7.	పనిచేస్తున్న వారి సంఖ్య/ వర్క్‌మెన్	ఇన్‌సాల్వెన్సీ ప్రక్రియ ప్రారంభం నాటికి కార్పొరేట్ డెటార్ వద్ద ఉద్యోగులెవరూ లేరు
8.	గత ఆర్థిక సంవత్సరం యొక్క వివరాలు అనగా (షెడ్యూల్స్‌తో పాటుగా) రెండు సంవత్సరాలు, క్రెడిటార్ల యొక్క జాబితాలు, తదుపరి ఈవెంట్ల యొక్క తేదీలు మరియు వివరాలు అందుబాటులో ఉన్నవి	రిజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా: ఎ-710,ఉషా ఎన్‌క్లేవ్,సనోదయ కాలనీ,శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, ఎల్లారెడ్డిగూడ, సత్యసాయి నిగమగామం, హైదరాబాద్, తెలంగాణ-500073, ఇండియా. Email: krishnapremiumcareirp@gmail.com Mobile: +91-7358046767
9.	కోడ్‌లోని సెక్షన్ 25 (2)(హెచ్)ప్రకారం రిజల్యూషన్ అప్లికెంట్స్ యొక్క అర్హత	పూర్తి వివరాల కోసం సంప్రదించాల్సిన ఇ-మెయిల్: Krishnapremiumcareirp@gmail.com
10.	ఇన్‌సాల్వెన్సీ ప్రారంభం తేది	10.04.2023 (ఆర్డర్ కాపీ అందుబాటులో ఉన్న తేది:12-04-2023)
11.	ఆసక్తి వ్యక్తీకరణను పొందేందుకు చివరి తేది	09, జులై, 2023
12.	ప్రాస్పెక్టివ్ రిజల్యూషన్ అప్లికంట్స్ యొక్క ప్రొవిజనల్ లిస్ట్ జారీ యొక్క తేది	19, జులై, 2023
13.	ప్రొవిజనల్ లిస్ట్‌కు సంబంధించి అభ్యంతరాలను పొందేందుకు మరియు సమర్పణకు చివరి తేది	24, జులై, 2023
14.	ఇఓఐ సమర్పణకు ప్రాసెస్ ఇ-మెయిల్	krishnapremiumcareirp@gmail.com

మెసర్స్ కృష్ణా ప్రీమియం కేర్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి (సిఐఆర్‌పి కింద)
బోగ రామ్ నారాయణ
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI Regn.No. IBBI/IPA-003/IPA/ICAIN401/2022-2023/14095
చిరునామా : ఎ-710, ఉషా ఎన్‌క్లేవ్, సనోదయా కాలనీ, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, ఎల్లారెడ్డిగూడ, సత్యసాయి నిగమగామం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500073, ఇండియా.
తేది:21-06-2023
ప్రదేశం: హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ
ఫారం-VI
(చట్టం 30/2013లోని సెక్షన్ 11(1) మరియు నియమము 19లోని ఉప నియమము 1 ప్రకారము)

ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి ఫైల్ నెం. జి1/1218/2017 తేది:15.06.2023
రెవెన్యూ డివిజనల్ అధికారి, కోరుట్ల గారి లేఖ బి2/9788/2015 తేది:02.06.2023

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలములోని కోరుట్ల గ్రామ పరిధిలోగల ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన భూమి విస్తీర్ణం (0-07 1/4) భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా <u>దక్షిణ మధ్య రైల్వే వారు జగిత్యాల మరియు నిజామాబాద్ పోవు బ్రాడ్ గేజ్</u> నిర్మాణం కొరకు అవసరము ఉన్నదని తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు భావిస్తున్నారు. కావున <u>దక్షిణ మధ్య రైల్వే వారు జగిత్యాల మరియు నిజామాబాద్ పోవు బ్రాడ్ గేజ్</u> నిర్మాణం కోసం నోటిఫై చేయబడింది. జగిత్యాల జిల్లా కోరుట్ల గ్రామాలు మరియు మండల పరిధిలోని లైన్ జగిత్యాల్ నుండి నిజామాబాద్ నిర్మాణ పనులు ఎక్కువ లేదా అంతకంటే తక్కువ (0-07 1/4) ఎకరాల భూమిని కొలిచే ప్రామాణిక కొలత దీని వివరాల వివరణ క్రింది విధంగా భూసేకరణ కోసం ప్రతిపాదించబడింది.

షెడ్యూల్
గ్రామం: కోరుట్ల మండలం: కోరుట్ల జిల్లా: జగిత్యాల

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	భూమి వివరణ	భూమి స్వభావము	సేకరించవలసిన విస్తీర్ణం	ఆస్తిగల వ్యక్తుల పేర్లు వివరాలు	దిశ్యలు	నిర్మాణములు
1	215/1/2	బంజారు	ఖుష్కి	0-07 1/4	ఉస్మాన్ అబ్దుల్ ఖయ్యూం తండ్రి అబ్దుల్ హమీద్	తూ: 367, ప: 216 ఉ: 371, ద: 359	లేవు

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013లోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు తెలియచేయుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది. భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జగిత్యాల, రెవెన్యూ డివిజనల్ అధికారి, కోరుట్ల మరియు తహశీల్దార్ కోరుట్ల వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, జగిత్యాల / రెవెన్యూ డివిజనల్ అధికారి, కోరుట్ల గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణ సంబంధిత సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశంలో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కలిచే అధికారం, భూమిని తవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుసుకొనుటకు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అధికారము ఇచ్చియున్నారు. సదరు సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్ జగిత్యాల గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఇట్టి నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు / అమ్మకాలు / రాతలకు సంబంధించిన చర్యలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయనైనది. ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా భూసేకరణపై సెక్షన్-15(1) ప్రకారం అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్, జగిత్యాల/ రెవెన్యూ డివిజన్ అధికారి, కోరుట్ల ముందు వారి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి,కోరుట్ల
సం/- అదనపు కలెక్టర్, జగిత్యాల
సం/- జిల్లా కలెక్టర్, జగిత్యాల

DIPR Ro.No.378/LA-PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
జిల్లా కలెక్టర్, కామారెడ్డి

(భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం,2013 చట్టం 30/2013లోని సెక్షన్11(1) మరియు రూల్ 19లోని సబ్-రూల్1 ప్రకారం మరియు తెలంగాణ భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం,2016)

ఫారం-6

ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్ గారి లేఖ సంఖ్య జి1/5844/2022 తేది:16-06-2023
రాజస్వ మండలాధికారి గారి ఫైల్ నెం.ఎ/1655/2021 తేది:05-06-2023
జిల్లా గెజిట్ నెం.131 తేది:20-06-2023

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లాలో నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.10.24గుంటలు ప్రజాప్రయోజనార్థం అనగా మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా అడ్డుకట్ట (వైర్) నిర్మాణం కొరకు దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం,2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణలో సముచిత పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం,2013లోని సెక్షన్ 6(2)మరియు 10(4)ను అనుసరించి మినహాయించిన పరిధిలో ఉన్నందున చాప్టర్-2లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్-3లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు.

ఇట్టి భూసేకరణ విషయములో ఎవరు కూడా నిర్వాసితులు గావించబడటం లేదు. నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కామారెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు నెం.19 రెవెన్యూ (ఔ.ఎ.) మరియు (ఎల్.ఎ.) తేది:11-02-2015 ప్రకారం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో విస్తీర్ణం ఎ.10.24 గుంటలు గల భూమి మరియు నిర్మాణములు ఈక్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్
గ్రామము: వడ్డేపల్లి మండలం: నిజాంసాగర్ జిల్లా: కామారెడ్డి

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	భూమి స్వభావము	భూమి రకము	సేకరించవలసిన విస్తీర్ణం (ఎ.గుం)	భూమి పట్టాదారు ఆస్తి దారు/ అనుభవదారు పేరు మరియు చిరునామ	సరిహద్దులు తూ	ప	ఉ	ద	చెట్లు సంఖ్య	రకము	నిర్మాణములు రకము	విస్తీర్ణం
1	42/1	పట్టా	మెట్ట భూమి	0-04	రంగని రమ్య భర్త విశ్వేశ్వర్	43	42/2	మంజీరా	42/1	-	-	పైప్ లైన్ 125 ఫీట్	-
2	42/2	పట్టా	మెట్ట భూమి	0-20	ఎర్రోళ్ల సాయిలు తండ్రి సైదయ్య	42/1	42/1	మంజీరా	42/2	2+1	[illegible]	-	-
3	42/అ	పట్టా	మెట్ట భూమి	0-04	రంగని రమ్య భర్త విశ్వేశ్వర్	43/1	42/1	మంజీరా	43/1	6	ఈత	-	-
4	43/ఆ 2/2	పట్టా	మెట్ట భూమి	0-04	రంగని దీప భర్త చంద్రశేఖర్	43/1	42/1	మంజీరా	43/1	-	-	-	-
5	43/అ 1	పట్టా	మెట్ట భూమి	0-04	రంగని చంద్రశేఖర్ తండ్రి వెంకట్ రావు	43/1	42/1	మంజీరా	43/1	-	-	-	-
6				9-25	మంజీరా నది								
7				0-03	మంజీరా నది								
మొత్తం విస్తీర్ణం				10-24									

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 నెం.30/2013లోని నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూనష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, కామారెడ్డి మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి, బాన్సువాడ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారు రాజస్వ మండలాధికారి గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత భూ యజమానులు ఏవైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15వ విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి/భూసేకర అధికారి రాజస్వ మండలాధికారి, బాన్సువాడ గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- భూసేకరణ అధికారి/ రాజస్వ మండలాధికారి బాన్సువాడ
సం/- అదనపు కలెక్టర్, కామారెడ్డి
సం/- జిల్లా కలెక్టర్ కామారెడ్డి

DIPR Ro.No.392/LA-PP/Advt/Pub/2023-24

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహల్లి హోసూర్, మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేణా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	సిద్ధేశ్వర (గ్రెయిన్స్), ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ కోడిప్యాక రమేష్/ కోడిప్యాక స్వేత/ డోర్ నెం.1-5-1 28, సిరిసిల్లా రోడ్, కామారెడ్డి, నిజామాబాద్ - 503110/ 503110/ 069605012709/ 069605014879/ 069655000017.	ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 2020.0చ.అ.లు (8) రూమ్‌లు కలిగియున్నది, మొదటి అంతస్తు ఏరియా 1560.0చ.అ.లలో 191.3చ.మీ.లకు సమానమైన 2060.0చ.అ.లు (228.8చ.గ.ల) పూర్తి ఏరియా విస్తీర్ణంతో ఎం.సి.నెం.1-15-128 (న్యూ), 1-5-54 (పాతది) కలిగిన రెండు అంతస్తుల ఆర్‌సిసి రూఫ్ ఇంటిలో విడదీయలేని 3/4వ భాగం, మరింత స్పష్టంగా అనుబంధపు మ్యాప్‌లో ఎరుపు రంగులో పేర్కొనబడినది, సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఏ.బాలయ్య ఇల్లు, పడమర: కె.నారాయణ ఇల్లు, వార్డు నెం.1, బ్లాక్ నెం.5, సిరిసిల్లా రోడ్, కామారెడ్డి టౌన్ & జిల్లా, ఎం.సి.& ఎం.పి.కామారెడ్డి లిమిట్స్‌లోపు, జెడ్.పి.నిజామాబాద్, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా కామారెడ్డి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, నిజామాబాద్ వద్దగలదు.	17-05-2023 Rs. 1,52,30,320.00/-	27/03/2023

నోటీసు సరిగా బట్వాడాఅగుటకు కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: జూన్ 23, 2023
ప్రదేశం: నిజామాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల జోరు..!



బడిబాటలో.. కొత్తగా లక్ష మందికిపైగా విద్యార్థుల చేరిక

- ప్రయివేటు స్కూళ్ల నుంచీ జాయినింగ్స్
- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో పెరుగుతున్న ఆసక్తి

ముగిసిన బడిబాట.. కొనసాగనున్న ప్రవేశాలు ప్రక్రియ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల ధనదాహం, దోపిడీ.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెరుగుదల నేపథ్యంలో ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయి.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండగా.. అందుకు అనుగుణంగా విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి స్పందన వస్తోంది. ప్రధానంగా సర్కారు బడుల్లో మనబస్తీ-మనబడి ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అంతకంతకూ ఆసక్తి పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులపాటు నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. ఉపాధ్యాయులు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లో ఇంటింటికీ తిరిగి కొత్తగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికిపైగా విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించినట్టు అధికారులు చెబుతున్నారు. ప్రయివేటు స్కూళ్ల నుంచి కూడా చేరినట్టు చెబుతున్నారు. ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. పూర్తి లెక్కలు రావాల్సి ఉంది. 1 నుంచి 12 తరగతి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ స్కూళ్లల్లో బడిబాట కార్యక్రమం జరిగింది.

పెరిగిన విద్యార్థుల సంఖ్య

విద్యార్థులను సర్కారు స్కూళ్ల వైపు ఆకర్షించడం కోసం ప్రభుత్వం ప్రతియేటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈనెల 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం రోజుకొక కార్యక్రమంతో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన జరుగుతోంది. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ, డిజిటల్ విద్య, మన (బస్తీ), ఊరు- మనబడిలో భాగంగా పాఠశాలల అభివృద్ధి వంటి తదితర సౌకర్యాలను వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడులవైపు ఆకర్షించేలా అవగాహన కల్పించారు. గతేడాదితో పోల్చిచూస్తే ఈ విద్యాసంవత్సరం లక్ష మందిని చేర్పించినట్టు సంబంధిత అధికారులు చెప్పారు. ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇదంతా టీచర్లు, అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని విద్యాశాఖ అధికారులంటున్నారు.

ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ..

బడిబాటలో భాగంగా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బస్తీలు, కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ మధ్యలో చదువు మానేసిన వారిని, బాలకార్మికులను, బడీడు పిల్లలను, ప్రయివేట్ పాఠశాలల్లో చదివే వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేశారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగాయి. మరో నెల రోజులపాటు ఈ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని సంబంధిత అధికారులు తెలిపారు. నగరవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 691 ఉండగా.. 1,14,607 మంది విద్యనభ్యసిస్తున్నారు.

బడిబాటలో క్లాసుల వారీగా నూతన అడ్మిషన్ల సంఖ్య చూస్తే.. ప్రీప్రైమరీ 504 మంది, 1వ తరగతిలో అంగన్వాడీ నుంచి 1,226 మంది, ప్రయివేట్ స్కూళ్ల నుంచి 809, నేరుగా ప్రవేశాలు 3863 మంది, మొత్తం 1వ తరగతిలో 5,898 మంది అడ్మిషన్లు పొందారు. ఇక ఆయా ప్రయివేట్ పాఠశాలల నుంచి 2వ తరగతి నుంచి 12వ తరగతి వరకు 6918 మంది ప్రవేశాలు పొందగా.. ఒకటి నుంచి కలిపితే ప్రయివేట్ పాఠశాలల నుంచి 7,727 మంది చేరారు. ఇలా మొత్తం 12816 విద్యార్థులను స్కూళ్లలో చేర్పించారు. ప్రవేశాల ప్రక్రియ వచ్చే నెల వరకు కొనసాగనుందని, ఇంకా విద్యార్థుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ కనీజ్ ఫాతీమా తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరిలో 4600 చేరినట్టు జిల్లా అధికారులు తెలిపారు.

కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థుల సంఖ్య

హైదరాబాద్	-	12816
మేడ్చల్-మల్కాజిగిరి	-	4600
సంగారెడ్డి	-	6348
మెదక్	-	4135
సిద్దిపేట	-	6185
జనగామ	-	4580
వరంగల్	-	4604
హన్మకొండ	-	3725
మహబూబాబాద్	-	3054
భూపాలపల్లి	-	1860
ములుగు	-	2006
నాగర్‌కర్నూల్	-	5008
మహబూబ్‌నగర్	-	4250
వనపర్తి	-	3653
నారాయణ్‌పేట్	-	2150
గద్వాల్	-	135
ఆదిలాబాద్	-	4537
ఖమ్మం	-	3,847
భద్రాద్రికొత్తగూడెం	-	7,111

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- అంగన్‌వాడీలకు రూ.26,000 వేతనం ఇవ్వాలి : తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి



నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలపై యూనియన్ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త జీపు జాతా శుక్రవారం వనపర్తి జిల్లాకు చేరుకుంది. జాతాకు సీఐటీయూ, అంగన్వాడీ నాయకులు జిల్లా కేంద్రంలోని మర్రికుంట ధర్నాచౌక్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. మర్రికుంట దగ్గర ధర్నాచౌక్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద అధ్యక్షత వహించిన బహిరంగ సభలో జయలక్ష్మి మాట్లాడారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 45 సమావేశం తీర్మానం ప్రకారం అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అంగన్వాడీ వ్యవస్థను రద్దు చేసేందుకు, అంగన్‌వాడీ టీచర్ల ఉపాధిని తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై పనిభారం తీవ్రంగా పెరిగిందని, ఐసీడీఎస్‌కు సంబంధం లేని అనేక విధులను చేయిస్తున్నారన్నారు. ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధం లేని బీఎల్ఓ డ్యూటీలను నిబంధనల ప్రకారం మరెవరికైనా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఏం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఎన్.రాములు, మద్దిలేటి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కవిత, యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జి జ్యోతి, కార్యదర్శి సుమతి, ఆత్మకూరు ప్రాజెక్టు నాయకులు వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ, జిల్లా కోశాధికారి రాధా, పెబ్బేరు ప్రాజెక్టు నాయకులు శాంతాబాయి, అలివేల, వనపర్తి నాయకులు విజయలక్ష్మి, ఊర్మిళ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనతోపాటు వైద్య పరీక్షలూ అవసరం

- సినీ కార్మికులకు స్టార్ ఆస్పత్రి సహకారంతో వైద్య పరీక్షలు : ప్రముఖ సినీ హీరో చిరంజీవి



నవతెలంగాణ-బంజారాహిల్స్

క్యాన్సర్‌పై అవగాహనతోపాటు వైద్య పరీక్షలూ అవసరం అని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అవసరమని ప్రముఖ సినిమా హీరో చిరంజీవి అన్నారు. క్యాన్సర్ నుంచి తమ అభిమానులు, సినీ కార్మికులను రక్షించేందుకు చిరంజీవి ఒక అడుగు ముందుకు వేశారు. జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నేత్ర రక్తనిధి, స్టార్ హాస్పిటల్ సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. స్టార్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గోపీచంద్, ఇతర వైద్యులతో కలిసి శుక్రవారం ఆయన రక్తనిధి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో ఇంకా లోపం ఉందనీ, దాన్ని పూర్తిస్థాయిలో భర్తీ చేయడానికి స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ ఆస్పత్రుల సహకారం ప్రభుత్వానికి అవసరమనీ అన్నారు. అవగాహనతో పాటు వైద్య పరీక్షలు నిరంతరంగా సాగితేనే క్యాన్సర్ నుంచి ప్రజలను కాపాడుకోగలుగుతామని తెలిపారు. క్యాన్సర్ పట్ల ఎంత అవగాహన కల్పిస్తే అంత ఈ వ్యాధిని దూరం చేయగలమని సూచించారు. స్టార్ ఆస్పత్రి సహకారంతో సినీ కార్మికులు, వారి కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స చేయించే ఏర్పాట్లు చేస్తామన్నారు. స్టార్ ఆస్పత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ ఈ సేవలు విస్తృతంగా కొనసాగించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణంలో నివసిస్తున్న వారు అత్యధికంగా కాలుష్య కోరల్లో వృత్తిరీత్యా జరిగే పరిణామాలతో ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని, దీనికి వైద్యులు సూచించే వైద్య పరీక్షలతోపాటు క్రమం తప్పకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు, నిద్రలేమి సమస్యలను అధిగమించాలని అన్నారు. నిత్యం కాలినడక, యోగా వంటి కార్యక్రమాలు చేస్తూ ఆరోగ్యాన్ని కొంతమేర సురక్షితం చేసుకోవచ్చని సూచించారు. క్యాన్సర్లను సకాలంలో గుర్తిస్తేనే మనిషి ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా కాపాడుకోగలమని వైద్యులు సైతం తెలియజేస్తున్నారని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని సకాలంలో చికిత్స తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో సినీ కార్మికులు, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, స్టార్ ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొంతమంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరుతారు

- నల్లగొండలో అన్ని సీట్లు కారుకే...
- రేవంత్ పార్టీ మారలేదా?
- ఇష్టాగోష్టిలో మండలి చైర్మెన్ గుత్తా



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న రోజుల్లో కొంత మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు రాష్ట్రంపై అవగాహన లేదని ఎద్దేవా చేశారు. వచ్చేఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో అన్ని స్థానాల్లో కారు పరుగుపెడుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనమండలిలోని తన ఛాంబర్‌లో ఇష్టాగోష్టిలో విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తాను ఎక్కడా పోటీ చేయబోనని తెలిపారు. తన కుమారుడికి పార్టీ అవకాశం ఇస్తే పోటీలో ఉంటారని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్నారు. కాంగ్రెస్‌లో చేరుతామంటూ చెప్పుకునే ఖమ్మం, మహబూబ్‌నగర్ నేతలు వాళ్ళ గురించి వాళ్లే ఎక్కువగా ఊహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని తన కోరిక అని చెప్పారు. జిల్లా రాజకీయాల్లో అంతర్గత కలహాలు అనేది సహజమన్నారు. జిల్లా నాయకత్వంపై పూర్తిస్థాయి సంతృప్తి ఎక్కడా ఉండదని చెప్పారు. ఎన్నికలు వచ్చినపుడల్లా చేరికలు, మార్పులు, చేర్పులు అనేది సహజమేనన్నారు. ఖమ్మంలో 2018 ఎన్నికల కంటే ఎక్కువ సీట్లు బీఆర్ఎస్‌కు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ లేకుండానే కూటమి అని సీఎం కేసీఆర్ అంటున్నాడు కాబట్టే ఆయన విపక్ష సమావేశాలకు పోవడం లేదని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లోకి వెళ్లబోరని స్పష్టం చేశారు. తమ వారసుల కోసం వేరే పార్టీలోకి వెళ్లబోమనీ, అవకాశం రాకపోతే పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి మద్దతు ఇస్తామన్నారు. వారసత్వ రాజకీయాలు అనేవి కేవలం గుర్తింపు వరకు మాత్రమేనన్నారు. అవి విజయం సాధించేందుకు పనికి రావన్నారు. రేవంత్‌రెడ్డి మాటలకు అంతూ పొంతూ ఉండదనీ, ఆయన మాత్రం పార్టీ మారలేదా? అని ప్రశ్నించారు. రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వకుండా పార్టీ అధ్యక్షుడికి ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని కేంద్రం తీసుకురావాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందే తప్ప ఒక్క న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల విభజన హామీలు కేంద్రం పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.

ఆర్థిక, అనారోగ్య సమస్యలతో.. కుమార్తెతో సహా దంపతుల ఆత్మహత్య

నవతెలంగాణ-పెనుబల్లి

ఆర్థిక, అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన దంపతులు.. కుమార్తెతో సహా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కొత్తకారాయగూడెం గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. పోట్రు వెంకట కృష్ణారావు (40), సుహాసిని (38) దంపతులకు అమృత (18), కార్తీక్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుహాసినికి నెలన్నర క్రితం ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా తిరువూరులో గర్భసంచికి శస్త్రచికిత్స జరిగింది. అప్పుడు నమూనాలను బయాప్సీకి పంపగా గురువారం క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది. తిరువూరు వైద్యులను సంప్రదించగా కీమో థెరపీకి హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో దంపతులతో పాటు కూతురు అమృత(18) ముగ్గురూ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తిరువూరు నుంచి స్వగ్రామానికి వచ్చేటప్పుడు మూడు స్టూళ్లు, తాడు కొనుగోలు చేసుకొని వచ్చారు. అనంతరం కొత్తకారాయిగూడెంలోని మామిడితోటకు చేరుకున్నారు. గురువారం రాత్రి అక్కడే మామిడిచెట్టుకు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి సీఐ హనూక్, ఎస్ఐ సూరజ్ చేసుకొని పరిశీలించారు. ఇది ఇలా ఉండగా వీరి కుమారుడు కార్తీక్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఇటీవలే స్వగ్రామానికి వచ్చాడు. తను ఇంటి వద్ద ఉండిపోవడం, చెల్లితో సహా తల్లిదండ్రులు ఆస్పత్రికని వెళ్లి తిరిగి ఇంటికి రాకుండా ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర దు:ఖంలో మునిగిపోయాడు.

సవరించిన రాజ్యాంగ పీఠికనే వాడదాం

- పదో తరగతి సాంఘికశాస్త్రం పాఠ్యపుస్తకాలపై దాన్ని అతికించాలి
- డీఈవోలకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సవరించిన రాజ్యాంగ పీఠికనే వాడతామంటూ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) స్పష్టం చేసింది. దాన్ని డౌన్‌లోడ్ చేసి డీఈవోలకు పంపించామని తెలిపింది. పదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాల కవర్ పేజీపై దాన్ని అతికించాలని ఆదేశించింది. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి తెలుగు, ఆంగ్ల మాధ్యమం సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాల కవర్ పేజీపై రాజ్యాంగ పీఠికలో సామ్యవాదం, లౌకిక పదాల్లేకుండా ముద్రించిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో డైరెక్టర్ స్పందించారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి ఒకటి నుంచి పదో తరగతి వరకు పాఠ్యపుస్తకాలకు కొత్తగా డిజైన్ రూపొందించామని ఆమె తెలిపారు. అయితే పదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాల్లోని కవర్ పేజీపై పాత రాజ్యాంగ పీఠికను డౌన్‌లోడ్ చేసి కొత్త డిజైన్ చేసి ముద్రించారని పేర్కొన్నారు. సవరించిన రాజ్యాంగ పీఠికను డౌన్‌లోడ్ చేశామని తెలిపారు. దాన్ని పదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాల కవర్ పేజీపై అతికించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో) ఈ ఆదేశాలకు అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు. అన్ని యాజమాన్యాల్లోని ఉన్నత పాఠశాలలకు హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాళ్లకు సవరించిన రాజ్యాంగ పీఠికను పంపించి ఆ పాఠ్యపుస్తకాల కవర్ పేజీపై అతికించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత నివేదికను వెంటనే ఎస్సీఈఆర్టీకి పంపించాలని కోరారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయమందివ్వాలి
- ఆత్మకూర్ టూ సదాశివపేటకు పేదల పాదయాత్ర
- తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా, వినతి
- పట్టాలిచ్చి పొజిషన్ చూపకపోతే ఇండ్లు నిర్మించుకుంటం: జయరాజు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని, గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామంలో పేదలకు పట్టాలిచ్చిన భూమిలో పొజిషన్ చూపి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుపేదలు ఆత్మకూర్ నుంచి సదాశివపేట తహసీల్దార్ కార్యాలయం వరకు 15 కిలో మీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. ముండుటెండల్ని లెక్కచేయకుండా వృద్ధులు, మహిళలు కాలినడకన తహసీల్‌కు వచ్చి అక్కడ బైటాయించారు. అధికారులు బయటికి రావాలని, పట్టాలిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలంటూ నినదించారు. తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. ఆత్మకూర్‌లో 170 సర్వే నెంబర్‌లో ఉన్న ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిలో టీడీపీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇండ్ల స్థలాలిచ్చి పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేసి పొజిషన్ చూపలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలోనైనా పేదలకు పొజిషన్ చూపి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తారని ఎదురు చూసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అందుకే పేదలంతా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పాదయాత్ర రూపంలో పోరాటానికి దిగాల్సి వచ్చిందన్నారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములున్నా పేదలకు వంద గజాల ఇంటి స్థలం ఇచ్చేందుకు మనసు రావట్లేదన్నారు. మరో పక్క రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కంపెనీలు, రాజకీయ నాయకులు మాత్రం ప్రభుత్వ భూముల్ని కబ్జా చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, లేని పక్షంలో పేదలతో కలిసి తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్రలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్, వ్యకాస జిల్లా కార్యదర్శి ఎం.నర్సింహులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పెద్దాపురం అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు మల్లేశం, శ్రీనివాస్, మహేష్, పోశయ్య, పుష్పమ్మ పాల్గొన్నారు.

చిరిగిన జాతీయ జెండా.. ట్వీట్‌తో అప్రమత్తం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్)లోని భారీ పోల్‌పై ఏర్పాటు చేసిన జాతీయ జెండా గాలికి చిరిగింది. దీన్ని ఓ యువకుడు ఫొటోలు తీసి సోషల్ మీడియాలో శుక్రవారం పోస్టు చేశాడు. కొందరు ప్రముఖులకు ట్వీట్ చేయడంతో హైదరాబాద్‌లో ఉన్న కలెక్టర్ వీపీ గౌతమ్ వరకు విషయం చేరింది. వెంటనే ఆయన కలెక్టరేట్ పాలన అధికారి కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ఆగమేఘాలపై వారు కొత్తజెండాను తీసుకొచ్చి, క్రేన్ సహాయంతో అమర్చారు.

లైంగికదాడికి యత్నించిన వ్యక్తిని .. ఇనుపరాడితో కొట్టి చంపిన మహిళ

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఇంట్లోకి వెళ్లి మహిళపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిని మహిళ రాడ్డుతో కొట్టి చంపింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగింది. స్థానికులు, సీఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. బుద్వేల్ ప్రాంతానికి చెందిన జయమ్మ రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో నిద్ర లేచి ఇంటి తలుపులు తీసింది. అదే సమయంలో పక్క ఇంట్లో ఉండే వ్యక్తి శ్రీనివాస్(45) ఆమె ఇంట్లోకి ప్రవేశించి జయమ్మపై లైంగికదాడికి ప్రయత్నించారు. వెంటనే ఆమె బయటకు వచ్చి పక్కనే ఉన్న రాడుతో శ్రీనివాస్ తలపై బలంగా కొట్టింది. అతడు అక్కడికక్కడే చనిపోయాడు. శ్రీనివాస్ ఆ సమయంలో బాగా మద్యం తాగి ఉన్నాడు. వెంటనే జయమ్మ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. తనపై లైంగికదాడికి ప్రయత్నించినందుకు రాడుతో కొట్టానని ఆమె పోలీసులకు తెలిపింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపా రద్దు కోసం ఐక్య పోరాటాలు

- తాడ్వాయి కుట్ర కేసును ఉపసంహరించుకోవాలి
- 146 మందిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఉపా చట్టాన్ని రద్దు చేయాలి. దేశద్రోహం, రాజద్రోహం, ఎన్ఐఏ చట్టాలను రద్దు చేయాలి. తాడ్వాయి కుట్ర కేసును ఉపసంహరించుకోవాలి. 152 మందిపై కేసు నమోదు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురిపైన ఉన్న కేసుల్నే ఎందుకు ఉపసంహరించుకుంది. ప్రభుత్వం విభజించు-పాలించు అనే రకంగా కుట్ర చేస్తున్నది. అందువల్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి' అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 'పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, 152మందిపై పెట్టిన తాడ్వాయి కుట్ర కేసును ఎత్తివేయాలి' అనే అంశంపై సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆ పార్టీ సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీలపై నిషేధం, నిర్బంధం సరైందికాదని అన్నారు. ఎర్రజెండాను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏమి చేయలేకపోయాయని గుర్తుచేశారు. ముమ్ముందు కూడా ఏమి చేయలేరని అన్నారు. కేసులు, జైళ్లు, నిర్బంధాలు ఎర్రజెండాలకు కొత్తేమికాదన్నారు. భీమాకోరేగావ్ కేసు దుర్మార్గమైందన్నారు. కుట్ర చేశారనే పేరుతో పూర్తి అంగవైకల్యం ఉన్న సాయిబాబాను జైళ్లో బంధించారని గుర్తుచేశారు. 152 మందిపై రాష్ట్ర ప్రభుత్వం ఉపా కేసు నమోదు చేయడం అన్యాయమని అన్నారు. బీజేపీకి తాను వ్యతిరేకమని గొప్పలు చెప్పిన కేసీఆర్ కూతురుపై కేసు పెట్టగానే ఢిల్లీకెళ్లారని గుర్తుచేశారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకొస్తుందనే నమ్మకం కేసీఆర్‌కు లేదని, కర్నాటక ఫలితాలు ఆయన్ను మరింత కలవరపెడుతున్నాయని అన్నారు. తాడ్వాయి కుట్ర కేసులోని 152 మందిలో కేవలం ఆరుగురిపై కేసును ఉపసంహరించుకోవడమేంటని ప్రశ్నించారు. ఉపా చట్టానికి వ్యతిరేకంగా అన్ని జిల్లాలో సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ అమెరికాలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం శోచనీయమన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి మాట్లాడుతూ రాజ్యాంగంలోని లౌకికవాదం, సౌమ్యవాదం అంశాలను పాఠ్యపుస్తకాల్లో తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉపా చట్టాన్ని రద్దు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేష్ మాట్లాడుతూ మాట, ఆట, పాటలపై నిర్బంధం కొత్తేమికాదన్నారు. ఇదే అంశంపై ఈనెల 27న తమ పార్టీ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తాడ్వాయి కుట్ర కేసు అనేది 152 మంది సమస్య కాదని, తెలంగాణ అస్థిత్వ, హక్కులకు సంబంధించిన సమస్యగా గుర్తించాలని అన్నారు. ప్రశ్నించేవారిని భయపెట్టడానికి దేశవ్యాప్తంగా 25,200 మందిపై ఉపా కేసులు పెట్టారని, వీటిలో 2శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయని తెలిపారు. కానీ అందరిని జైళ్లలో పెట్టారని గుర్తుచేశారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ మాట్లాడుతూ ఉపా చట్టం అవసరంలేదని, అందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ ఉపా చట్టం రద్దు, తాడ్వాయి కుట్ర కేసును ఉపసంహరించుకోవాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో ఆప్ తెలంగాణ కన్వీనర్ దిడ్డి సుధాకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు విమలక్క, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్, ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి రవి, ఎస్‌యూసీఐ రాష్ట్ర కార్యదర్శి మురహరి, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు హన్మేష్, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మహేష్, ఓపీడీఆర్ నాయకులు లక్ష్మి, రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధి కన్నెగంటి రవి, టీవీవీ రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, ఓయూ ప్రొఫెసర్ సమున్నత, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మన్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్, సామాజిక కార్యకర్త సజయ, హైకోర్టు న్యాయవాది లింగన్న, ఆఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు, కేంద్రప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు కృష్ణమోహన్, ఐఎఫ్‌టీయూ, పీవైఎల్, పీడీఎస్‌యూ, బీసీ సంఘం యువజన విభాగం, పౌరహక్కుల సంఘం, ప్రజాసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

'మణిపూర్'పై మౌనం ఇంకెన్నాళ్లు?

నేడు దేశమంతా మతం రంగు పులుముకుంటోంది. ఇది రోజు రోజుకూ దావాగ్నిలా రగులుకుంటోంది. ఏకంగా మనుషుల ప్రాణాలను బలిగొంటోంది. అయినా మన దేశొ నేత మౌనంగానే ఉంటున్నారు. మణిపూర్‌లో 'గిరిజన హోదా'పై కుకీలు, మెయిటీలు రెండు వర్గాల మధ్య చెలరేగిన వివాదం హింసాత్మక, ఉద్రిక్తతలకు దారితీసిన విషయం

> ఓ వైపు మణిపూర్ హింసాత్మక ఘటనల్లో మండిపోతుంటే.. మరో వైపు ప్రధాని అమెరికా వైట్‌హౌస్‌లో విందులు, యోగా వేడుకలు జరుపుకోవడం పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హింసాకాండకు వ్యతిరేకంగా కుకీ కమ్యూనిటీకి చెందినవారు దేశరాజధానిలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసం ఎదుట 'సేవ్ కుకీ లైవ్స్(కుకీల ప్రాణాలను కాపాడండి)' అనే సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేస్తున్నారు. నిజానికి ఇప్పుడు కాపాడాల్సింది కుకీలొక్కరినే కాదు మతకోరల్లో చిక్కుకుంటున్న దేశ ప్రజల్ని కూడా...

తెలిసిందే. ఇప్పుడు మణిపూర్ మంటల్లో కాలుతుంటే మన "విశ్వగురు" మాత్రం విమానమెక్కి విదేశీ పర్యటనలకు చెక్కేశారు... 'ఇక్కడ మేము ఆదుకునేవారి కోసం ఆర్తనాదాలు పెడుతుంటే ఈ దేశాధినేత ఎక్కడ విందు భోజనం ఆరగిస్తున్నార'ని మణిపూర్ వాసులు ప్రశ్నిస్తున్నారు. తల్లులు, పిల్లలు, వృద్ధులు ప్రశాంతమైన మణిపూర్ కావాలని నేడు రోడ్లమీదకొస్తే ఆయన మాత్రం ఎవరికీ అందకుండా 'గాల్లో' తేలుతున్నారు. అతను కావాలనే మణిపూర్‌పై మౌనంగా ఉంటున్నారా?

దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ రావాలనేది బీజేపీ నినాదం. అప్పుడే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి అవుతాయన్నది వారి విధానం! మరి మణిపూర్ బీజేపీ పాలిత రాష్ట్రమే. డబులింజన్ సర్కారే... అయినా అక్కడ రగిలిన చిచ్చును ఎందుకు ఆర్పడం లేదనేది సంశయం? ప్రజల ప్రాణాలు పోతున్నా, వారి ఆస్తులు ధ్వంసమవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదనేదే అంతర్మథనం. రాష్ట్రంలో ఇప్పటికే చాలా చర్చీలు తగలబడ్డాయి. 'మణిపూర్ మంటల్లో కాలిపోతుంటే మోడీ ఎక్కడా?' అని ఇటీవల వెలసిన పోస్టర్లను చూస్తే ప్రజల ఆవేదన అర్థమవుతోంది. అక్కడ ఘర్షణ ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నా వారిని పట్టించుకోక పోవడం వెనుక కారణాలేమిటి? ఈ భయానక, హింసాత్మక ఘటనల్లో ఏకంగా నూట ముప్పై మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయాల పాలయ్యారు. యాభై వేలకు పైగా నిరాశ్రయులయ్యారు. రాష్ట్రం రక్తమోడుతుంటే ప్రజలు భయంభయంగా బతుకు లీడుస్తున్నారు. కొంతమందైతే వలసబాట పట్టారు. ఇంత జరుగుతున్నా డబులింజన్ సర్కార్‌లో స్పందన లేదు!



అసలు మణిపూర్‌లో తమ స్వార్థ రాజకీయాలకు మత చిచ్చుకు ఆజ్యం పోసిందే బీజేపీ. అక్కడ కొండ ప్రాంతాల్లో ఉండే గిరిజన ప్రజల్లో కుకీల్లో క్రైస్తవులు అధికం. ఇక మైదాన, లోయ ప్రాంతంలో ఉండే మెయిటీల్లో హిందువులెక్కువ. ఈ మెయిటీల్లో తమకు గిరిజన హోదా కల్పిం చాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ మేరకు ఆ వర్గం ప్రజలు ఆందోళనలు, నిరసనలు, ర్యాలీలు కూడా చేపట్టారు. మెయిటీల డిమాండ్‌ను కుకీలు మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీన్ని ఒక అవకాశంగా తీసుకుని బీజేపీ ఈ వివాదానికి ఆజ్యం పోస్తూ వస్తోందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇటీవల ఆ రాష్ట్ర హైకోర్టు మెయిటీలను ఎస్టీ జాబితాలో చేర్చటాన్ని పరిగణలోకి తీసుకోవడంతో ఈ వివాదం మరింత తీవ్రరూపం దాల్చి నేటి అల్లర్లకు దారితీసింది. దీని వెనుక పాత్రదారి, సూత్రదారి బీజేపీయేనన్నది అక్కడి సామాజిక విద్యావేత్తల ఆరోపణ. సీఎం బీరెన్ సింగ్ స్వయానా మెయిటీ వర్గానికి చెందినవారు. ముఖ్యమంత్రే మెయిటీ వర్గం వ్యక్తి కావటం, అందులోనూ మెయిటీలంతా హిందువులవ్వడంతో బీజేపీ దీనిని రాజకీయంగా తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నమే ఈ హింసకు కారణమవుతోందన్నది విమర్శ.

మణిపూర్‌లో మత ఛాందసవాదం పెరిగిపోవటానికి బీజేపీ అనుసరిస్తున్న రాజకీయ వైఖరే కారణమని సామాజిక, ప్రజా సంఘాలు భావిస్తున్నాయి. కాగా, ఇది నిజమేనని ప్రధాని మౌనం, ప్రభుత్వాల తీరు నిరూపిస్తున్నాయి! మెయిటీ, కుకీల మధ్య వివాదాన్ని హిందూ, క్రైస్తవుల మధ్య గొడవగా చిత్రించే బీజేపీ, దాని అనుబంధ సంఘాలు ప్రయత్నాలు దీనిని మరింత బలపరుస్తున్నాయి. కుకీలు మయన్మార్ (బర్మా) నుంచి వచ్చారని ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను నెలకొల్పుతున్నారు. లేదు ఇదంతా అబద్ధమయితే ఈ మంటల్ని ఆర్పేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి కాదా! అటువైపు తొంగైనా చూడటం లేదెందుకు? ఓ వైపు మణిపూర్ హింసాత్మక ఘటనల్లో మండిపోతుంటే.. మరో వైపు ప్రధాని అమెరికా వైట్‌హౌస్‌లో విందులు, యోగా వేడుకలు జరుపుకోవడం పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హింసాకాండకు వ్యతిరేకంగా కుకీ కమ్యూనిటీకి చెందినవారు దేశ రాజధానిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాసం ఎదుట 'సేవ్ కుకీ లైవ్స్(కుకీల ప్రాణాలను కాపాడండి)' అనే సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేస్తున్నారు. నిజానికి ఇప్పుడు కాపాడాల్సింది కుకీలొక్కరినే కాదు మతకోరల్లో చిక్కుకుంటున్న దేశ ప్రజల్ని కూడా...

అర్ధఫాసిజం నుండి పూర్తి ఫాసిజం వైపునకు...

గత ఐదు దశాబ్దాల భారతదేశ రాజకీయ చరిత్ర నడక తీరు ఇది. నేడు దేశంలో హిందూత్వ శక్తులు అధికార పీఠంపై కూర్చున్నాయి. మతం పేరిట, మూఢవిశ్వాసాల పేరిట ఇతర మతాలపై విషప్రచారం సాగిస్తూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకి మూలస్తంభాలైన లౌకికతత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థలపై కేంద్ర బీజేపీ పాశవికంగా దాడిచేస్తున్నది. చివరకు భారత రాజ్యాంగాన్ని చుట్టి పారేయడానికి, దాని స్థానంలో అత్యంత క్రూరమైన, అమానవీయమైన మనుధర్మ శాస్త్రాన్ని ప్రతిష్ఠించడానికి అర్రులు చాస్తున్నది. ఈ పరిస్థితి హఠాత్తుగా జరుగుతున్నది కాదు. ఈ నియంతృత్వానికి బీజాలు 48సంవత్సరాల క్రితం అనగా 1975 జూన్ 25 అర్ధరాత్రి ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) ప్రకటించినప్పుడే బీజాలు ప్రారంభమైంది. 1975 జూన్ 25 నుండి 1977 మార్చి వరకు దాదాపు 21 నెలలపాటు ఎమర్జెన్సీ బీభత్సకాండ సాగింది. రాష్ట్రాల హక్కుల మీద దాడి, నక్సలైట్లను, ఆ పేరిట మరెందరో రాజకీయ ఖైదీలను మట్టుపెట్టడం, ప్రజాస్వామ్య ఉద్యమాలపై పైశాచిక దాడులు, ప్రలోభాలు వెదజల్లి ఇతర రాజకీయ పార్టీల నుండి పార్టీలు మార్పించడం వంటివి ఎమర్జెన్సీ కాలంలో యధేచ్ఛగా సాగించారు. బెంగాల్, కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాలలో వామపక్ష పార్టీల పైన, ఉధృతంగా సాగుతున్న భూపోరాటాలపైన కాంగ్రెస్ గుండాలు పోలీసుల అండదండలతో విరుచుకుపడ్డారు. 1974 రైల్వే కార్మికులు జరిపిన అపూర్వమైన అఖిల భారత సమ్మెను అత్యంత అమానుషంగా అణచివేశారు. వందలాది మంది కార్మిక నాయకులను ఉద్యోగాల నుండి తొలగించడం, జైళ్లల్లో కుక్కటం, కార్యాలయాలపై దాడులు నిర్వహించడం మనం చూశాం. అన్నింటికీ మించి వాక్ స్వాతంత్ర్యం పైన, పత్రికా స్వేచ్ఛ పైన, మానవ హక్కుల పైన కనీవినీ ఎరుగని రీతిలో సాగిన అణచివేత అది. అందుకే ఆ కాలాన్ని (పాలనని) అర్ధ ఫాసిస్ట్ అన్నారు.


ఆర్. రఘు

ఎమర్జెన్సీ ముందు, తర్వాత

1971లో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ మూడింత రెండొంతులు మెజారిటీ సాధించింది. వివిధ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికలలో కూడా విజయం సాధించింది. అయితే రాయబరేలిలో గెలుపు కోసం ఇందిరాగాంధీ అక్రమాలకు పాల్పడ్డారని ప్రత్యర్థి వేసిన పిటిషన్‌పై 1975లో జూన్ 12న అలహాబాద్ హైకోర్టు తీర్పు నిచ్చింది. ఆమె ఎన్నిక చెల్లదని, ఆరు సంవత్సరాల పాటు ఆమె పోటీకి అనర్హురాలని సంచలనమైన తీర్పునిచ్చింది. నిజానికి సీపీఐ(ఎం) పార్టీ 1972లో జరిగిన తొమ్మిదవ మహాసభలో "గణనీయమైన రాయితీలు చూపి జన సామాన్యంలోని పెద్ద భాగాన్ని సంతృప్తి పరిచేశక్తి కాంగ్రెస్‌కి లేకపోవడం, మరిన్ని భారాలు మోపటం, నిర్బంధ కాండను ప్రయోగించడం, వామపక్షాలు, ప్రతిపక్షాలు బలహీనంగా ఉండటం, పాలకపార్టీ ప్రతిపక్షాలను సహించలేని స్థితిలో ఉండటం... ఇవన్నీ ఏక పార్టీ నియంతృత్వానికి దారితీసే ప్రమాదం ఉంది. అన్ని ప్రజాతంత్ర పార్టీల ఉనికికి ప్రమాదం ఏర్పడింది. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఓటింగ్ హక్కుతో సహా కాంగ్రెస్ పాలనలో ఇక ఎంత మాత్రం సురక్షితంగా ఉండవు" అని హెచ్చరించింది. ఆ హెచ్చరిక మూడు సంవత్సరాల్లోనే వాస్తవ రూపం తీసుకుంది. ఓ పక్క అనేక పద్ధతుల ద్వారా కాంగ్రెస్ తన బలాన్ని నిరూపించుకుంటున్నా, మరో పక్క వర్గ పోరాటాలు వెల్లువెత్తాయి. స్వతంత్రం వచ్చిన 30సంవత్సరాలకే భారత పాలక వర్గాలైన బూర్జువా, భూస్వామ్య వర్గాల పాలన ఈ దేశాన్ని ముందుకు నడిపించలేదని, అలవిగాని సంక్షోభంలోకి దేశాన్ని నెడతాయని ఆ సందర్భంగా పాలకవర్గాలే తాము బాకాలూదుకునే సాధారణ ప్రజాస్వామ్యాన్ని కూడా సహించలేనిస్థితి దాపురించి, నిరంకుశత్వానికి తెరలేపుతాయని 1975లో నిరూపితమైంది. 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. ఇందిరాగాంధీ, ఆమె ముద్దుల కొడుకు సంజయ్‌గాంధీతో సహా కాంగ్రెస్ అధినాయకు లంతా మట్టికరిచారు. కాంగ్రెసేతర బూర్జువా పార్టీలు సంకలు గుద్దుకున్నాయి.

1978లో జరిగిన సీపీఐ(ఎం) పదవ మహాసభ "ఎన్నికలలో కాంగ్రెస్ పరాభవం సంభవించినా నియంతృత్వానికి అనుకూల వాతావరణ సృష్టించే వర్గాల పరాజయానికి ఇది దారితీయలేదు. అందువల్ల బాహాటంగా నియంతృత్వాన్ని రుద్దటానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఇంకా కొనసాగించాల్సి ఉంది" అని ప్రజానీకానికి హెచ్చరించింది. ఈ నాలుగు దశాబ్దాలపైన పరిస్థితి సీపీఐ(ఎం) చేసిన హెచ్చరికకు అద్దం పడుతున్నది. కాంగ్రెస్‌ని ఓడించి అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం తన వర్గస్వభావ రీత్యా ఎమర్జెన్సీ సృష్టించిన నియంతృత్వ పోకడలను, వాటిని చట్టబద్ధం చేయడానికి తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయడానికి పూనుకోలేదు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అందుకు జనతా ప్రభుత్వం ముందుకు తెచ్చిన 45వ సవరణ బిల్లును ఆమోదించలేక చాలా నెలలపాటు చర్చలతో కాలం వెళ్ళబుచ్చారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రతిపాదించిన అనేక ప్రతీఘాత అంశాలను అందులో చొప్పించారు. అందులో ముఖ్యమైనది, అత్యవసర పరిస్థితిని ప్రకటించుకునే హక్కు, నిర్బంధించే హక్కు పొందుపరిచారు. దీంతో ఎమర్జెన్సీకి దారితీసిన పరిస్థితులు, అటువంటి పరిస్థితులు వచ్చినప్పుడల్లా పాలకవర్గాలు ఎంత క్రూరమైన చర్యలకు పాల్పడతాయో మనకి అర్థమవుతుంది. జనతా పార్టీ ప్రభుత్వం ఈ ప్రధాన వైఫల్యం, ముఖ్యంగా ఈ నియంతృత్వ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య కాంక్షతో ఉద్య మాల్లోకి వచ్చిన కోటానుకోట్ల మంది జనం ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించడం వలన 1980లో జరిగిన ఎన్నికల్లో జనతా ప్రభుత్వం కూలిపోయి కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. వాస్తవానికి జనతా ప్రభుత్వం కూలిపోవడంలో, జనతా పార్టీ విచ్ఛిన్నం అవటంలో మరో ప్రధాన కారణం ఆర్ఎస్ఎస్ సభ్యత్వాన్ని వదులుకోమని తెగేసి చెప్పిన వాజ్‌పాయి, అద్వానీ వంటి ప్రముఖ హిందుత్వ నాయకుల పాత్ర ఉంది. జనతా విచ్ఛిన్నం తర్వాతే ఈ నాయకుల ఆధ్వర్యంలో 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడింది.

నిరంకుశత్వం, నియంతృత్వం సాధారణీకరించబడ్డాయి

జనతా పార్టీని కూల్చి బయటికి వచ్చిన హిందుత్వ శక్తుల పార్టీ బీజేపీ. ఎమర్జెన్సీ కాలాన్ని, ముఖ్యంగా ఇందిరాగాంధీని తిట్టిపోస్తారు తప్ప, నిరంకుశ పోకడలకు, అందుకు రాజ్యాంగాన్ని సైతం తారుమారు చేయడంలో వారెన్నడు నోరుమెదపరు. ఇప్పుడు ఆ పార్టీ అత్యధిక మెజారిటీతో కేంద్రంలోనూ, అనేక రాష్ట్రాలలోనూ

> నిజానికి ప్రభుత్వ వ్యతిరేకత, దేశ వ్యతిరేకత ఒకటి కాదు. ప్రభుత్వం మీదే కాదు, రాజ్యం మీద, రాజకీయ వ్యవస్థ మీద, ప్రస్తుతం సమాజంలో ఉన్న అనేక పెడధోరణుల మీద గొంతెత్తటం, అణగారిన ప్రజల్ని సమీకరించడం, పోరాటాలు నిర్మించడం ప్రజాతంత్ర వ్యవస్థలో అంతర్భాగం. కానీ దీన్నంతా తలక్రిందులు చేసి ప్రభుత్వాన్ని విమర్శించినా, వారి విధానాలను విమర్శించినా దేశద్రోహం క్రింద జమ గట్టి, రాజద్రోహం కింద కేసులు పెట్టే పరిస్థితికి ఈరోజు దేశం చేరింది. ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేసుకుంటూ తన "మన్ కీ బాత్"లో దేశ ప్రధాని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది.



అధికారంలోకి వచ్చింది. వచ్చింది మొదలు ప్రజాతంత్ర హక్కులపైన, రాజ్యాంగ విలువల పైన దాడి ప్రారంభించింది. అందుకు సిబిఐ, ఈడి, ఎన్నికల కమిషన్ చివరకు ఆర్బీఐ, సైన్యం, న్యాయస్థానాలు వంటి ఏ వ్యవస్థను వదలకుండా అన్నింటినీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్చలవిడిగా వాడుకుంటున్నారు. ఈరోజు దేశంలో అనేకమంది మానవ హక్కుల మేధావులు, రచయితలు, దళిత గిరిజన హక్కుల కోసం పోరాడే సామాజిక కార్యకర్తలు 'ఊపా' చట్టం కింద జైళ్లలో మగ్గుతున్నారు. ఈ పరిస్థితుల్లో సుప్రీంకోర్టు 2022లో దేశంలో సాగుతున్న రాజద్రోహం కేసులను నిలిపివేయాలని, ప్రభుత్వం దీనిపై ఒక సమగ్ర సమీక్ష జరపాలని ఆదేశించింది. తాజాగా లా కమిషన్ తన 279వ నివేదికను విడుదల చేసింది. భారత క్రిమినల్ చట్టంలోని సెక్షన్ 124ఏని కమిషన్ పునఃసమీక్షించింది. అత్యంత ప్రమాదకరమైన ప్రతిపాదనలు చేసింది. ఈ సెక్షన్ క్రింద నిర్బంధించిన వారు కనీస కాలపరిమితి మూడు నుండి ఏడు సంవత్సరాలకు పెంచింది. అలాగే ఈ సెక్షన్ కిందకు వ్యక్తుల రాతలు, ఉపన్యాసాలు, ప్రకటనలు ఉన్నాయా లేదా అని నిర్ధారించే ప్రాథమిక హక్కు పోలీస్ వారికి అప్పగించింది. అలాగే హింసను ప్రేరేపించడానికి అనుకూలంగా ఉండటం కూడా ఈ సెక్షన్ పరిధిలోకి తేవాలని లా కమిషన్ ప్రతిపాదించింది. ఈ 124ఏ సెక్షన్ అనేది 1870లో స్వాతంత్ర పోరాటయోధుల్ని అణచివేయడానికి బ్రిటిష్ వలస పాలకులు తెచ్చిన చట్టం. బాల గంగాధర తిలక్ ఛత్రపతి శివాజీని ప్రశంసిస్తూ రాసిన సంపాదకీయాలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతీయుల తిరుగుబాటుకు కారణమయ్యాయని ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధించింది. అంటే ఇది వలస పాలకులు స్వతంత్ర పోరాటాన్ని అణచివేయడానికి ప్రభుత్వంపై వ్యతిరేకత రెచ్చగొట్టడం అన్న అంశాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడింది. సుదీర్ఘ పోరాటం, అత్యంత త్యాగమయం, లక్షలాదిమంది ప్రాణతర్పణతో స్వాతంత్రం సాధించుకున్న ఒక దేశంలో వలస పాలన కాలంనాటి ఇటువంటి చట్టాలను కొనసాగించటం అత్యంత దుర్మార్గం.

బూర్జువా పార్టీలు ఇప్పటికే ఇటువంటి నిర్బంధ చట్టాల ఉపేక్షకు కారణం వారి వర్గ స్వార్థమేనని వేరే చెప్పనక్కరలేదు. నిజానికి ప్రభుత్వ వ్యతిరేకత, దేశ వ్యతిరేకత ఒకటి కాదు. ప్రభుత్వం మీదే కాదు, రాజ్యం మీద, రాజకీయ వ్యవస్థ మీద, ప్రస్తుతం సమాజంలో ఉన్న అనేక పెడధోరణుల మీద గొంతెత్తటం, అణగారిన ప్రజల్ని సమీకరించడం, పోరాటాలు నిర్మించడం ప్రజాతంత్ర వ్యవస్థలో అంతర్భాగం. కానీ దీన్నంతా తలక్రిందులు చేసి ప్రభుత్వాన్ని విమర్శించినా, వారి విధానాలను విమర్శించినా దేశద్రోహం క్రింద జమ గట్టి, రాజద్రోహం కింద కేసులు పెట్టే పరిస్థితికి ఈరోజు దేశం చేరింది. ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేసుకుంటూ తన "మన్ కీ బాత్"లో దేశ ప్రధాని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. అలాగే బీజేపీ నియంతృత్వ పాలనని విమర్శిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, బీజేపీ వారు బ్రిటిష్ పాలకుల నుండి నియంతృత్వ సామాగ్రిని అరువు తెచ్చుకున్నారనటం వారికి ఎమర్జెన్సీతో దేశాన్ని అతలాకుతలం చేసింది తమ అధినాయకులే అని గుర్తుకు రాకపోవడం యాధృచ్ఛికం కాదు.

పరిస్థితి ఎక్కడిదాకా వచ్చిందంటే కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారే కాదు, రాష్ట్రాలలో అధికారంలో ఉన్న, ఉండిన వైసీపీ, టీడీపీ, జనతాదళ్, కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ తమ పాలనలో ప్రభుత్వంపై విమర్శలను భరించలేక కొత్త కొత్త నల్ల చట్టాలను తెస్తూనే ఉన్నాయి. 'రాజ ద్రోహం' క్రిమినల్ చట్టం నుండి తొలగించకుండా జాగ్రత్త పడుతూనే ఉన్నాయి. అసహనం, నిర్బంధం, అణచివేతలు పాలక పార్టీల విధానాల్లో విడదీయరాని అంతర్భాగం అయి పోయాయి. రాజ్యాంగం ప్రసాదిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కనుమరుగవుతున్నాయి. ఈ పరిస్థితి హిందూత్వ శక్తులు నడుపుతున్న ఫాసిస్టు తరహా రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నాయి. అందువలన ఈ పరిస్థితిని సమూలంగా మార్చగల శక్తి, చారిత్రక బాధ్యత వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలది. పీడిత వర్గ పోరాటాలది. (జూన్25 ఎమర్జెన్సీ ప్రకటించిన రోజు)

సెల్: 9490098422



ఆకలిలేని లోకం చూడగలమా..?

ఐక్యరాజ్యసమితి ప్రధాన శాఖలైన ప్రపంచ ఆహార సంస్థ (యఫ్ఏఓ), యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ (ఐయఫ్ఏడి), వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ (డబ్ల్యూయఫ్‌పి)లు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనాల ఆధారంగా ఆహార నివేదికను విడుదల చేశారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో(యస్‌డిజి) భాగంగా 2030 నాటికి ప్రపంచంలో ఆకలి చావులు, పోషకాహార లోపం లేకుండా చూస్తూ, 'జీరో హంగర్ (ఆకలిలేని లోకం)' సాధించాలనే ఉన్నత, ఉత్తమ నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచంలో పోషకాహారలోపం అత్యధికంగా ఆసియా దేశాల్లో 418మిలియన్లు ఉండగా, ఆఫ్రికాలో 282మిలియన్లు ఉన్నారని తెలుస్తున్నది. ప్రత్యేక చర్యలు అమలు పరచని యెడల 2030 నాటికి 660మిలియన్ల పేదలు ఉంటారని, ఆకలిని అంతం చేయడం అసాధ్యమని తెలుస్తున్నది. కరోనా మహమ్మారి విజృంభనతో అదనంగా 30మిలియన్ల పేదలు ఆకలితో అలమటిస్తున్నారని అర్థం అవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 237కోట్లకు పైగా (ప్రతి ముగ్గురిలో ఒకరు) ప్రజలకు అవసరమైనంత ఆహారం లభించడం లేదని నివేదిక తెలుపుతున్నది. లింగ వివక్ష కారణంగా పురుషుల కన్న మహిళల్లో 10శాతం అధికంగా ఆహార అభద్రత అనుభవిస్తున్నారు. ఆహార ధాన్యాల అధిక ధరలు, ఆదాయం తగ్గడం వల్ల 300కోట్ల పేదలు పోషకాహారానికి దూరం అవుతున్నారు. పోషకాహారలోపం ప్రపంచ మానవాళికి శాపంగా వెంటాడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా 22శాతం (150 కోట్లు) ఐదేండ్ల లోపు పిల్లలు శరీర వృద్ధి నిలిచిపోవడం (స్టంటింగ్)తో, 6.7శాతం (4.54 కోట్లు) అభివృద్ధి తగ్గడం (వేస్టింగ్)తో, 5.7శాతం (3.89కోట్లు) అధిక బరువు (ఓవర్ వేయిట్) సమస్యలతో బాధపడుతున్నారు. ఆసియా, ఆఫ్రికా దేశాల్లో పిల్లల పోషకాహారలోపం అత్యధికంగా కనిపిస్తున్నది. ఆసియా, ఆఫ్రికా ప్రాంతాల్లో 15-49ఏండ్ల మహిళల్లో 30శాతం రక్తహీనత (ఎనీమియా) సమస్య కనిపించగా, అమెరికా, యూరప్‌లో 14.6శాతం మాత్రమే నమోదైంది. గర్భిణి మహిళల్లో రక్తహీనత, పిల్లల్లో ఎదుగుదల మందగించడం, తల్లిపాల లభ్యత పడిపోవడం, తక్కువ బరువుతో శిశుజననాలు, ఓవర్ వేయిట్ పిల్లలు పెరగడం, వయోజనుల్లో స్థూలకాయం లాంటి సమస్యల మధ్య 2030 నాటికి ఆకలిని అంతం చేయడం అసాధ్యమని వివరించారు.

ఆహార అభద్రత, పోషకాహారలోపం పెరగడానికి కారణాలుగా వాతావరణ అసాధారణ ప్రతికూల మార్పులు, ఆర్థిక మందగమనం, ఆర్థిక అసమానతలు, లాక్‌డౌన్, కర్ఫ్యూలు లాంటి అంశాలు పేర్కొనబడినవి. ఆహార ధాన్యాల దిగుబడి తగ్గడం, మార్కెటింగ్ శృంఖలంలో లొసుగులు (ఉత్పత్తి, పంట కోత, ప్రాసెసింగ్, రవాణా, మార్కెటింగ్, సరైన ధర పలకడం), ఆదాయాలు తగ్గడంతో పోషకాహారానికి పేదలు దూరమవుతున్నారు. పోషకాహార ఆహార లభ్యత పెరగడానికి కారణాలుగా మానవీయతను పోషిస్తూ శాంతి స్థాపనలు, వాతావరణ ఒడిదుడుకులను తట్టుకోగల ఆహార వ్యవస్థలు, ఆర్థిక కష్టాలను అధిగమించడం, ఆహార సరఫరా శృంఖలంలో నాణ్యతను పరిరక్షించడం, పేదరికంతో పాటు అసమానతలను తొలగించడం, పోషకాహారం పట్ల ఆరోగ్య అవగాహన కల్పించడం లాంటి అంశాలు పేర్కొనబడినవి. ఆర్థిక అసమానతలు పెరిగితే ప్రకృతి సహజ వనరులైన సారవంతమైన నేలలు, మత్స్యసంపద, అటవీ సంపద, నీటి వనరుల కోసం సంఘర్షణలు కలగడం సర్వసాధారణమని నమ్మాలి. సమాజంలో ఆదాయం, ఉత్పత్తి సామర్థ్యం, ఆస్తులు, టెక్నాలజీ, విద్య, ఆరోగ్య రంగాల్లో అసమానతలు పెరిగితే వాటి దుష్ప్రభావానికి అధికంగా మహిళలు, పిల్లలపై నేరుగా పడుతుంది.

ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి వినియోగం వరకు ఇమిడి ఉన్న పలు దశల్లో ఆహారం వ్యర్థం కావడం నేర సమానమని నమ్మాలి. ఆహారాన్ని ఆదా చేస్తే ఆహారం ఉత్పత్తి చేసిన దాని కన్న మిన్న అని తెలుసుకోవాలి. 'యుయన్ ఫుడ్ సిస్టమ్స్ సమిట్' సూచనల ప్రకారం ప్రపంచ దేశాలు తమదైన చర్యలను తీసుకుంటూ 2030 నాటికి 'జీరో హంగర్' దిశగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన ఆహార అభద్రత (యస్‌డిజి టార్గెట్-2.1), పోషకాహారలోపాలను (యస్‌డిజి టార్గెట్-2.2) అధిగమించి, అనుకున్న సదుద్దేశ్యాలను సగర్వంగా చేరుకోవాలని ఆశిద్దాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

నేటి నిజాలు

ఎక్కడైనా నిష్పాక్షికం ఉందా?
మనిషి పుట్టుకలో
మహా ప్రస్థానంలో
మంచి ఘడియల పేర
ప్రసవ మరణాలలో?
'కార్పో' ఆస్పత్రుల
కాసుల మాయే కదా?

అవును ఇప్పుడు రాజ్యాలు
కార్పొరేట్ల లాభాల భోజ్యాలు
జాతి జాతీయతల రాగాలు
వాటి చెప్పుకింద నలిగే తేళ్ళు
కుల మత అహాలు ఏవైనా
వాటి లాభార్జనల దాసోహాలు
ప్రపంచమొక పాడిపశువై
నిత్యం పితకాలి లాభాలు
దానికే దేశ పొలిమేరలు చెరిపే
పరదేశీ పెట్టుబడి వ్యాపారాలు

దేశమంటూ ఒకటుందని
చాటింపు వేయడానికే
ప్రజాస్వామ్య పాలక
ప్రభు వర్గ పీఠాలు
మాటలు ఏ కోటలు దాటినా
చేతలు 'కార్పొ'ల దాసోహాలు
దేశభక్తి ప్రభోద గీతాలేవైనా
మెదడుకెత్తిన మతం మత్తులే
కైపెక్కించే అర్థసత్యాల ఎత్తులే

బ్రాహ్మణ రెడ్డి కమ్మ కాపు
అస్తి భేషిజాలు దూసినా
మాల మాదిగ బిసిలమంటూ
అస్తిత్వ ఆర్తనాదాలు చేసినా
సరుకు కొనేవాడే
కార్పొరేటుకు దేవుడు
వినకుంటే కొనకుంటే
బెదిరేసి అదిరేసి పేరేది పెట్టినా
ఏ శాసన హద్దుల్లో బందీని చేసినా
పాలక పలకంపై దేశ ద్రోహి వాడు
రాజాదేశంతో చెరసాల బాధితుడే

'కార్పొ' లాభానికి లేని
కుల మత విభజనలు
నిత్యం కష్టం అమ్మి బ్రతికే
'శ్రముల'కేల ఈ కంపు

గింజ పుట్టించేది సరుకు సృష్టించేది
శ్రమశక్తి ఒక్కటే కష్టజీవి ఒక్కడే
గజమంత ఈ నిజము
జగమంత వెలిగినా
కోర మీసాలు తిప్పడం
కులమత తోకలెత్తడం వంటి
పౌరుషాల రసాలు ఉడికిస్తూ
విడదీసి పడదోస్తున్నారు
హద్దులే హద్దిప్పుడు
కులమతాధార అస్తిత్వాలు
కదపండి కలపండి
శ్రమైక్యతా రాగాలాపనలు

కుల మత అహాలు కత్తిరించి
శ్రమజీవుల రెక్క లెక్క కోసం
జనం కదిలి పిడికిళ్ళి లెగిస్తే
మంది బలం ముందు
మద బలం కూలదా?
కష్టాలెరుగని రోజు కోసం
కాలం పడవెక్కి నడపలేమా?
బాధల్లేని జన గానం
గుండె గొంతుకై పాడదా?

- ఉన్నం వెంకటేశ్వర్లు

ఆర్టీసీలను బలిపశువులను చేయకండి!

పుష్పా శ్రీనివాస్

కుక్కను చంపాలంటే ఆ కుక్కను పిచ్చికుక్క అని చిత్రీకరించితే చంపడం తేలికవుతుందన్న నానుడిలా కేంద్ర రవాణా మంత్రివర్యుల మాటలుండటం ఆందోళన కలిగిస్తున్నదని, పెట్టుబడిదారుల ప్రయోజనాలు పరిరక్షించడం కోసం ప్రజారవాణా సంస్థలైన ఆర్టీసీలను బలిపశువులను చేయవద్దని, ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్‌లను దోషులుగా చిత్రీకరించ వద్దని కేంద్ర రవాణాశాఖ మంత్రివర్యులకు ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ లేఖ రాసింది. భారతదేశంలో డీజిల్ బస్ ఒక కిలో మీటర్ నడపడానికి రూ.115లు ఖర్చవుతున్నదని, అదే విద్యుత్ బస్‌లకు ఖరారైన టెండర్స్‌లో ఏసీ బస్‌లుకు అయితే కి.మీ.కు రూ.41లు, నాన్ ఏసి బస్ అయితే రూ.39లుకి ఫైనల్ అయ్యాయని, అందువల్ల సగానికి పైగా ఖర్చు తగ్గుతుందని, మే 24, 2023న 'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండి యన్ ఇండస్ట్రీ' (సిఐఐ) వార్షిక సమావేశంలో కేంద్ర ఉపరితల రవాణాశాఖ మాత్యులు నితిన్ గడ్కరీ మాట్లాడటం అత్యంత దుర్మార్గం. ఇంతటితో ఊరుకోకుండా బస్‌లలో సింగిల్ డోర్ పద్ధతిని తీసుకొచ్చి, డిజిటల్ టిక్కెట్లు ఇవ్వడంతో పాటు, కండక్టర్లు చేస్తున్న ఫ్రాడ్‌ను తగ్గించడం కోసమేనని చెప్పి కండక్టర్ల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు. వారిపై నిందారోపణ చేశారు. అలాగే విద్యుత్ బస్‌లకు ఎందుకు వెళ్తున్నామంటే డ్రైవర్లు చేస్తున్న డీజిల్ దొంగతనాన్ని నివారించడం కోసమేనని, మొత్తం డ్రైవర్లందరిని డీజిల్ దొంగలుగా చిత్రీకరించడం అత్యంత హేయమైనది.

విద్యుత్‌బస్‌లవల్ల నిజంగా ఆర్టీసీలు బతుకుతాయా?

మంత్రిగారి మాటల ప్రకారం డీజిల్ బస్ ఒక కి.మీ. రూ.115లు ఖర్చవుతుంది అంటున్నారు. ఇది నిజమే అయితే లీటర్ డీజిల్ ఒక కి.మీ. కూడా రాదు. మరి తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ లెక్కల ప్రకారం ఒక లీటర్ 5.24కి.మీ. నడుస్తున్నాయి. అంటే కి.మీ. నడపడానికి కేవలం రూ.18లు మాత్రమే డీజిల్‌కు ఖర్చవుతున్నది. ఈ నిజం మంత్రికి తెలిసే, ఆర్టీసీలపై అభాండాలు వేస్తున్నారు. ఏసీ విద్యుత్ బస్‌లు అయితే రూ.42లు, నాన్ ఏసీ అయితే రూ.39లకే టెండర్లు వచ్చాయి అని కేంద్ర మంత్రివర్యులు చెప్తున్నది నిజమేనా? టీఎస్‌ఆర్టీసీ త్వరలో 1010 విద్యుత్ బస్‌లు సమకూర్చుకొంటున్నదని, 500 బస్‌లు టెండర్ సుమారు రూ.55లు ఉండగా, మరో 500 బస్‌ల కోసం టెండర్ రూ.58ల వరకు ఉంటుందని, డబుల్ డక్కర్ బస్‌లకు దాదాపు రూ.80ల వరకు టెండర్స్ వేసినట్లు, ఈ టెండర్లన్నీ గ్రాస్ కాస్ట్ కాంటాక్ట్ (బస్‌ల కొనుగోలు బదులు బస్‌సేవలను కొనుగోలు చేస్తారు) పద్ధతిపైనే ఇచ్చినట్లు పత్రికలో వార్తలు వచ్చాయి. అంటే విద్యుత్ బస్‌ల కాంట్రాక్టు రూ.39లకే నడుపుతుంటే, వద్దు వద్దు మేము రూ.55ల నుండి రూ.58లు ఇస్తామని ఆర్టీసీ అధికారులు అంటున్నారా? కానే కాదు. దేశంలో వేసిన ఏ విద్యుత్ బస్ టెండర్ కూడా మంత్రిగారు చెప్పిన రేటుకు రాలేదు అన్నది నిజం. ఇప్పటి వరకు భారతదేశంలో ఫైనల్ అయిన టెండర్లలో కనీస మొత్తం రూ.52ల నుండి రూ.70ల వరకు ఉన్నాయి. ఇవన్నీ కూడా జీసీసీ పద్ధతి లోనే నడుస్తాయి. ప్రతి బస్‌కు 50లక్షల రూపాయల మేర సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకే ఇస్తుంది. ఆ బస్‌లను కండక్టర్లతో నడపాలనుకుంటే ఆ ఖర్చు అదనంగా ఆర్టీసీలు భరించాల్సిందే. హైదరాబాద్‌లో రాబోయే విద్యుత్ బస్‌లకు కండక్టర్‌తో నడపాలంటే



సుమారు రూ.62లు ఆర్టీసీ చెల్లించాల్సి వుంటుంది. అంటే మంత్రి చెబు తున్న దానికి, నిజానికి మధ్య కి.మీ.కు రూ.20పైనే తేడా ఉంటుంది. ఈ నిజాన్ని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు?

భారాలు ప్రజలకు, లాభాలు కార్పొరేట్లకు

2022-23 ఆర్థిక సంవత్సరంలో కి.మీ. రూ.51లు ఆదాయం రాగా రూ.57లు ఖర్చయినట్లు ఆర్టీసి చెప్తున్నది. అంటే ప్రతి కి.మీ. రూ.6 ఎక్కువ ఖర్చవుతుందని, దానిని తగ్గించుకొనేందుకు కార్మికులపై భరించలేని పని భారాలు పెంచుతున్నారు. ప్రస్తుతం 44వేల మంది సంస్థలో ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. 2025లోపు 3500 విద్యుత్ బస్‌లు తెస్తామని ఆర్టీసీ అధికారులు ప్రకటిస్తున్నారు. ఇవన్నీ కూడా జీసీసీ పద్ధతి ప్రకారం నడుపుతారు అంటే ఇప్పుడు బస్ వెనుక ఆరుగురు పొందుతున్న ఉపాధిని కోల్పోతారు. (3500×6=21,000). ఇంత మంది కార్మికులు తగ్గిపోతే ఆర్టీసీ ఖర్చులు భారీగా తగ్గాలి కదా? మరి తగ్గుతాయా? ఇంతమంది ఉద్యోగాలు లేకుండాపోయిన తరువాత కూడా కండక్టర్‌తో నడపాలంటే రూ.60లపైనే విద్యుత్ బస్‌లకు చెల్లించాల్సి వస్తుంది. కిలో మీటర్‌కు ఇప్పుడు వస్తున్న ఆదాయం కచ్చితంగా వస్తుందను కుంటే కూడా ప్రతి కి.మీ. రూ.10లు అదనంగా విద్యుత్ బస్‌లు నడిపే సంస్థలకు చెల్లించాల్సి వస్తుంది. మరి ఆ డబ్బులు ఎక్కడ నుండి వస్తాయి? అంటే అంతి మంగా ప్రజల నుండి టిక్కెట్లు ఛార్జీలు పెంచడం ద్వారా, సెస్ రూపంలో భారం మోపాల్సి వస్తుంది. కార్పొరేట్ విద్యుత్ బస్‌ల కంపెనీలు లాభాలు దండుకొంటాయి. ఆర్టీసీలో మూడవవంతు అద్దె బస్‌లుండగా, మరో మూడవ వంతు కార్పొరేట్ విద్యుత్ బస్‌లు అయి, టీఎస్ ఆర్టీసీ అన్న బోర్డు మిగిలి, మొత్తం ప్రయివేటు కార్పొరేట్ల పెత్తనం లోకి వెళ్ళే ప్రమాదం ఉంది. ఈ విధంగా కార్పొరేట్లకు లాభాలు గ్యారెంటీ చేయడం కోసమే సిఐఐ మీటింగ్‌లో మంత్రి ఆర్టీసీలపై ఆ వ్యాఖ్యలు చేశారని అర్థం చేసుకోవాలి. ఈ విద్యుత్ బస్‌ల అనేక అంశాలపై స్పష్టత లేదు. పర్యావరణహితం మంచిదే. కానీ వీటి బ్యాటరీలను స్వాపింగ్ పాలసీ ఏమిటో మన దేశంలో లేదు. ఇప్పుడున్న బ్యాటరీల చార్జింగ్ 300కి.మీ. వరకు వస్తుంది. హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్ళేలోపు సూర్యాపేటలో ఒకసారి చార్జింగ్ చేయవలసి వస్తుందని వార్తలు వచ్చాయి. విద్యుత్ బస్‌ల చార్జింగ్ కోసం కనీసం 3గంటలకు పైగా పడ్తుంది. ఫలితంగా ఆర్టీసీ బస్‌ల షెడ్యూలింగ్ మొత్తం కుప్పకూలుతుంది. అలాగే బ్యాటరీ స్వాపింగ్ కోసం ప్రయతిస్తే, ఆర్టీసీ చెల్లించాల్సిన డబ్బులు రెట్టింపయ్యే ప్రమాదం ఉంది. అందుకని ఈ విద్యుత్ బస్‌ల వల్ల కలుగు తాయని చెపుతున్న ప్రయోజనాలు, నష్టాలు, ఆర్టీసీల భవిష్యత్, ప్రజల పరిస్థితులపై మొత్తం లబ్ధిదారులందరి అభిప్రాయాలు తీసుకోవాలి. ఇప్పుడున్న రూపంలోనైనా ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడానికి ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలి.

> కిలో మీటర్‌కు ఇప్పుడు వస్తున్న ఆదాయం కచ్చితంగా వస్తుందను కుంటే కూడా ప్రతి కి.మీ. రూ.10లు అదనంగా విద్యుత్ బస్‌లు నడిపే సంస్థలకు చెల్లించాల్సి వస్తుంది. మరి ఆ డబ్బులు ఎక్కడ నుండి వస్తాయి? అంటే అంతి మంగా ప్రజల నుండి టిక్కెట్లు ఛార్జీలు పెంచడం ద్వారా, సెస్ రూపంలో భారం మోపాల్సి వస్తుంది. కార్పొరేట్ విద్యుత్ బస్‌ల కంపెనీలు లాభాలు దండుకొంటాయి. ఆర్టీసీలో మూడవవంతు అద్దె బస్‌లుండగా, మరో మూడవ వంతు కార్పొరేట్ విద్యుత్ బస్‌లు అయి, టీఎస్ ఆర్టీసీ అన్న బోర్డు మిగిలి, మొత్తం ప్రయివేటు కార్పొరేట్ల పెత్తనం లోకి వెళ్ళే ప్రమాదం ఉంది.

'గృహలక్ష్మి'తో పేదల సొంతింటి కల అసాధ్యం

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.15లక్షలకు పైగా ఖర్చవుతుంది
- పేదల ఇంటి నిర్మాణానికి రాష్ట్రం రూ.5లక్షలు, కేంద్రం రూ.10లక్షలు ఇవ్వాలి
- నిరుపేదలందరికీ 125గజాల ఇంటి స్థలం కేటాయించాలి
- ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య



సభలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/ జగిత్యాల/ కోరుట్ల : గృహలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామని చెబుతున్న రూ.3లక్షలతో పేదల సొంతింటి కల సాధ్యం కాదని, ప్రభుత్వ నిబంధల ప్రకారం ఇల్లు నిర్మిస్తే రూ.15లక్షలకు పైగా ఖర్చవుతుందని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్ వీరయ్య అన్నారు. ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్ల సాధన కోసం తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా చెన్నూరు నుంచి జగిత్యాల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణినగర్, ఎస్సారెస్పీ చిన్న కెనాల్ పక్కన వడ్డెరా, బుడగ జంగాలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్ వీరయ్య విలేకరులతో మాట్లాడారు. జిగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణీనగర్, ఎస్సారెస్పీ చిన్న కెనాల్ పక్కన గుడిసెలు వేసుకుని కొన్నేండ్లుగా ఇక్కడే నివసిస్తున్న నిరుపేదలందరికీ 125గజాల ఇంటి స్థలం కేటాయించి, పట్టాలు ఇవ్వాలన్నారు. లేకుంటే తమ పోరాటం ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కోరుట్లలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. భూ పోరాటంలో భాగంగా కోరుట్లలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకోగా వారిపై పలుమార్లు దాడులు చేసి గుడిసెలను తొలగించి తగలబెట్టారని, 65 మందిపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. పది మందిపై లాఠీ చార్జి చేసి గాయపరిచినా పేదలందరూ జంకకుండా పోరాడుతున్నారని తెలిపారు. కోరుట్ల పట్టణంలో ఇంటి స్థలం లేని నిరుపేదలందరూ గుడిసెలు వేసుకోని భూ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధికారులు, నాయకులు దాడులు చేసినంత మాత్రనా ఉద్యమం ఆగదని, పేదల పక్షాన ప్రజా సంఘాల ఐక్య వేదిక అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంటి స్థలాల కోసం భూ పోరాటంలో పాల్గొన్న నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం 125గజాల స్థలం కేటాయించి పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామంటున్న గృహలక్ష్మి పథకం కూడా సమస్యలకు పరిష్కారం చూపదని, ఆ రూ.3లక్షలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోవన్నారు. పేదల ఇంటి నిర్మాణం కోసం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సభ ప్రారంభానికి ముందు భోనాలు, బతుకమ్మలతో భూ పోరాట పేదలు ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక నాయకులుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక నాయకులు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, వృత్తి సంఘాల రాష్ట్ర కో-కన్వీనర్ ఆశయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రమేష్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక జిల్లా కన్వీనర్ జి.తిరుపతి నాయక్, జిల్లా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



నాయకులు బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

మొక్కజొన్న సాగుపై శిక్షణ, ఉత్పాదకాల పంపిణీ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని గుంటపల్లి చెరువు తండా గ్రామములో శుక్రవారం సర్పంచ్ మాలోతు సునిత పున్యా నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా రబీ మొక్క జొన్న యాజమాన్య పద్ధతులు, ప్రత్యేక రకాల మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ అనంతరం టర్పాలీన్, మొక్కజొన్న విత్తనాలను 85మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ కోతుల బెడద నుండి పంటని కాపాడుకోవడానికి వారు స్వయంగా చేస్తున్న యూవి లైట్ పద్ధతి గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ మాట్లాడుతూ పంట మార్పిడి ప్రాధాన్యత, మొక్కజొన్న సాగు, ఆయిల్ పామ్, సాగు వలన లాభాలు, ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అందించే ప్రోత్సహకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పిల్లి రేణుక, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి, వి. భాస్కర్, నాయకులు గుళ్లపెల్లి నర్సింహారెడ్డి, వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ శాస్త్రవేత్తలు పి. మధుకర్, శ్రావణి, ఏట పద్మ, కె. మదన్ మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, వ్యవసాయ విస్తర్ణ అధికారులు మసుద్ పాష, ముకుంద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

యువరైతు ఆత్మహత్యాయత్నం

రెవెన్యూ అధికారుల బెదిరింపులే కారణం : బాధితులు

నవతెలంగాణ-కొనరావుపేట : రెవెన్యూ అధికారులు బెదిరింపులతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో శుక్రవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మర్తనపేట గ్రామానికి చెందిన గుర్రం నవీన్, తన తండ్రి రాములకు చెందిన సర్వే నంబర్ 581/బీలో గల వ్యవసాయ భూమిలో వారం రోజుల క్రితం బోరు వేశారు. గత శనివారం మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ పొలం వద్దకు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా బోరుబావి చేశారని, సీజ్ చేస్తామని తమను బెదిరించి కరెంట్ కనెక్షన్ తొలగించారు. దీంతో ఏం చేయాలో తెలియక, తమకు ఆధారమైన బోరు బావి కనెక్షన్ తొలగించారని యువకుడు ఆత్మ హత్యాయత్నం చేశారు. పది బోర్లు వేయగా ఒకటి పడిందని, అప్పుల్లో కురుకుపోయ్యామని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

ఉద్యమ ఉనికిని కాపాడింది కేకే...

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : తెలంగాణ మలిదశ పోరాటంలో ఉద్యమ ఉనికిడిని కాపాడిన కేకే మహేందర్‌రెడ్డిని కేసీఆర్ వెన్నుపోటు పొడిచారని కాంగ్రెస్ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ రాష్ట్ర నేత కేకే మహేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండిపడ్డారు. ఉద్యమ ద్రోహులకు పట్టం కట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదన్నారు. తెలంగాణ ఉద్యమ దశలో ఉద్యమాన్ని విస్తృతం చేస్తూ టీఆర్ఎస్‌ను సిరిసిల్ల నియోజకవర్గంలో బలోపేతం చేసిన కేకే మహేందర్ రెడ్డికి అన్యాయం చేసి కేసీఆర్ తన కొడుకు కేటీఆర్‌కు పార్టీ టికెట్ ఇచ్చాడన్నారు. ఇంకోసారి కేకేపై అవాకులు చెవాకులు పేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,మునిగల రాజు శ్రీకాంత్ గౌడ్, బాలసాని శ్రీనివాస్, పయ్యావుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనేరు ముంపు గ్రామాల త్యాగాలు వెలకట్టలేనివి

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : అందరి కోసం మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన ముంపు గ్రామాల త్యాగాలు వెలకట్టలేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జెండా పండుగను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్రెడ్డి హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్వాసితులకు రావాల్సిన పరిహారం ఇవ్వకుండా వారిని నానా ఇబ్బందులూ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ భూ సేకరణ చట్టం తెస్తే దాన్ని తుంగలో తొక్కి వారికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పోలీస్ పహారాలో పర్యటనలు చేస్తూ ప్రశ్నించే గొంతులను అణగదొక్కేప్రయత్నం మంత్రి కేటీఆర్ చేస్తుండని మండిపడ్డారు. చీర్లవంచ గ్రామ ప్రజల బతుకులను ఛిద్రం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి, శ్రీనివాస్, శ్రీకాంత్, పరుశురాం, మునిగల రాజు, బాలు, భరత్, గంగు మహేష్, కొండయ్య, ప్రభాకర్‌రావు, చంద్రరావు, రాజిరెడ్డి, మల్లయ్య, సాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలు ఆడంబరానికే

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశత్వం పాలనకు విసిగి వేసారి పోయిన ప్రజలు ఈ నియంతను గద్దె దించాలని దృఢ నిశ్చయంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలు కేవలం ఆడంబరానికి మాత్రమేనని ఇది ఒక్క రాజకీయ ఎత్తుగడే అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి,భానుచందర్, తిరుపతి రెడ్డి, పుల్లూరి రాజు, గుండెల్లి రమేష్, మడికంటి రమేష్, మడికంటి నవీన్, పల్నాటి రాజు, నిరటి శ్రీను, మిట్టపల్లి భాను, పల్నాటి బాబు, ఎర్ర స్టీవెన్, పల్నాటి అనీష్, మడికంటి హరీష్, ఎనగంటి కరుణాకర్ పాల్గొన్నారు.

ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు

నవతెలంగాణ - గంభీరావుపేట : అక్రమ ఇసుకను తరలిస్తున్న ఓ జేసీబీ రెండు ట్రాక్టర్‌లను గంభీరావుపేట పోలీసులు శుక్రవార సీజ్ చేశారు. ఎస్ఐ ఎం.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం నర్మాల గ్రామ శివారులో ఉదయం ఇసుకను అక్రమంగా ఓ జేసీబీ రెండు ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఘటనా స్థలానికి సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. జేసీబీ, రెండు ట్రాక్టర్‌ల యజమానులు, డ్రైవర్లపై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నూతన గ్రామపంచాయతీలలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ - ముస్తాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మండల కేంద్రంలోని పలు గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలలో రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ఆ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు గ్రామస్తులు కోరుతున్నారు. రామ్‌రెడ్డిపల్లె, తుర్కపల్లి, రామలక్ష్మణపల్లె, గన్నవారిపల్లె, మొర్రపూర్ తండా, గోపాల్ పల్లె తోపాటు నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీల వద్ద ప్రభుత్వం రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం పక్కన ఉన్న గ్రామాల నుండి తీసుకోచ్చుకుంటున్నట్టు తెలిపారు.

పక్కగ్రామాల నుంచి రేషన్ తెచ్చుకోవడం కష్టమవుతోంది



ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కోసం రేషన్ షాపులను నూతన గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. పక్క గ్రామాల నుండి బియ్యం తీసుక రావడం వృద్ధులకు కష్టమవుతుందన్నారు.

- పోచయ్య, రామ్‌రెడ్డిపల్లె సర్పంచ్

సాగుకు సర్వం సిద్ధం..

- రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో...
- డిమాండ్ ఉన్న పంటల సాగుతోనే అధిక లాభాలు
- రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్



నవతెలంగాణ - సిరిసిల్ల

వానకాలం పంటల సాగుకు రైతులు సిద్ధమయ్యారని రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు మార్కెట్లో సిద్ధంగా ఉంచామని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు.. రైతులు తొలకరి జల్లుతో వానకాల పంటల సాగు కు రైతులు సమయాత్తమవుతున్న సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారితో నవతెలంగాణతో ముఖాముఖితో పలు విషయాలు వెల్లడించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు అంచనాలు ఎలా ఉన్నాయి?

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సుమారు 2లక్షల 40వేల 061వందల, ఎకరాల్లో వివిధ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మండలాల వారీగా సాగు అంచనాలు ఇలా ఉన్నాయి. గంభీరావుపేట 19,569 ఎకరాలు, ఇల్లంతకుంట 38,321 ఎకరాలు, ముస్తాబాద్ 23,564 ఎకరాలు, సిరిసిల్ల 5,566 ఎకరాలు, తంగళ్ళపల్లి 21,993 ఎకరాలు, వీర్నపల్లి 7,517 ఎకరాలు, ఎల్లారెడ్డిపేట 21,832 ఎకరాలు, బోయినపల్లి 20,777 ఎకరాలు, చందుర్తి 21,849 ఎకరాలు,కోనరావుపేట 23,794 ఎకరాలు, రుద్రంగి 9,272 ఎకరాలు, వేములవాడ టౌన్10,848 ఎకరాలు, వేములవాడ రూరల్ 15,160 ఎకరాల పంట సాగుకు రైతన్నలు సిద్ధమవుతున్నట్లు అధికారిక అంచనాలు ఉన్నాయి.

సాగుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

జిల్లావ్యాప్తంగా 32,40,702లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 2,45,868లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలు, 108క్వింటాళ్లు మొక్కజొన్న విత్తనాలు, 7,024 కంది విత్తనాలు, ఇతర విత్తనాలు 8క్వింటాల్లు అవసరమవుతాయి. రైతులకు సరిపడా విత్తనాలు మార్కెట్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి..

రైతుల సాగుకు ఎరువుల డిమాండ్ ఎంత ఉంది..?

జిల్లాలో అన్ని రకాల పంటల సాగుకు 2,40,061ఎకరాలకు గాను యూరియా 22,480 వేల, మెట్రిక్ టన్నులు, డిఏపి 4,500 వేల, మెట్రిక్ టన్నులు, పొటాష్ 6,000 వేల, మెట్రిక్ టన్నులు, ఇతర కాంప్లెక్స్ ఎరువులు 15,000 వేల, మెట్రిక్ టన్నులు అవసరమవుతాయి. యూరియా 8 వేల 573 మెట్రిక్ టన్నులు, డిఏపి 1వేయి464 మెట్రిక్ టన్నులు, ఎంఓపి 111 మెట్రిక్ టన్నులు, ఎస్ పి కేఎస్ 4వేల308 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

రైతులు ఎక్కువగా ఏ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు..?

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి పంటపైన ఎక్కువగా రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాలో మిడ్ మానేరు ప్రాజెక్టు, అప్పర్ మానేర్ ప్రాజెక్టు, మల్కాపేట రిజర్వాయర్ సైతం అందుబాటలోకి రావడం వల్ల నీటి వనరులు సమృద్ధిగా ఉండటం వల్ల వరి పైనే ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇతర పంటల కంటే వరి సాగు చేస్తే నాట్లు వేయడానికి మాత్రమే కూలీలు అవసరం ఉంటుంది, మిగతా సమయాల్లో కూలీల అవసరం ఉండకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు.

పత్తి సాగుపై రైతులు ఆసక్తి చూపడం లేదా..?

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి తరువాత ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపే పంట పత్తి. జిల్లాలో 74,492 ఎకరాలు పత్తిసాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. గత సంవత్సరం పత్తి ధరలు అధికంగా ఉండడంతో ప్రస్తుతం దాన్ని దృష్టిలో పెట్టుకొని పత్తి వైపు కొంతమంది రైతులు మొగ్గు చూపుతున్నారు. తొలకరి జల్లులు కురవగానే పత్తి విత్తనాలు విత్తెందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.

పంట మెళకువలపై ఏలాంటి సూచనలు ఇస్తున్నారు?

జిల్లాలోని రైతులకు అధిక దిగుబడి వచ్చేందుకు దోహదపడే జీలుగు విత్తనాలను చల్లుకోవాలని సూచించాం. దానికి అనుగుణంగా చాలామంది రైతులు జీలుగు చల్లుకున్నారు. తద్వారా భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుంది.

రైతుల నేలల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారా..?

గతంలో భూసార పరీక్షలు నిర్వహించాం, కానీ కొంతకాలంగా పై అధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఆదేశాలు వస్తే తప్పకుండా భూసార పరీక్షలు నిర్వహిస్తాం. అంతే కాకుండా ఎవరైనా రైతులు భూసార పరీక్ష తమ భూమిలో కావాలని కోరితే కచ్చితంగా నిర్వహిస్తాం.

సంప్రదాయ పంటల నుంచి ఇతర పంటల వైపు రైతులను మళ్లించడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు..?

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సాంప్రదాయ పంటల నుండి రైతులను ఇతర పంటలకు మళ్లించడానికి ఆయిల్ ఫామ్ సాగును ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే 5వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోంది. మరో 4వేల ఎకరాలు త్వరలోనే సాగును ప్రారంభించేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు..


రైతులకు మీరు ఏం సూచనలు చేస్తారు..?

రైతులు సాంప్రదాయ పంటలను మానుకొని మంచి డిమాండ్ ఉండే పంటలను సాగు చేసుకొని అధిక దిగుబడి తెచ్చుకోవాలి. అలాంటి వాటిలో ముందు వరసలో ఆయిల్ పామ్ ఉంటుంది. ఆయిల్ పామ్‌ను సాగు చేసుకుని ప్రభుత్వ ద్వారా రాయితీలు తీసుకొని అధిక మొత్తంలో లాభాలను గడించవచ్చు. అదే కాకుండా ఇతర అంతర పంటలను సాగు చేసుకోవడం వల్ల కూడా అధిక లాభాలు గడించవచ్చు. ఆ వైపు రైతులు ఆలోచించి పంటల సాగును మార్చుకోవాలి.

ఏ 'గట్టు'నుండాలో..?

- ఉత్కంఠ రేపుతున్న "వేములవాడ" రాజకీయాలు
- ఆసక్తి కలిగిస్తున్న మంత్రి కేటీఆర్ వైఖరి...
- అయోమయంలో పార్టీ క్యాడర్
- ఎటూ తేల్చని అధిష్టానం





నవతెలంగాణ - వేములవాడ

"ఆ గట్టునుంటావా నాగన్న.... ఈ గట్టుకొస్తావా నాగన్న".. అంటూ అపుడేప్పుడో మారుమోగిన ఓ తెలుగు సినిమాలోని ఈ పాట...ఇప్పుడు రోజుకో నాటకీయ పరిణామం చోటు చేసుకుంటున్న వేములవాడ నియోజకవర్గ రాజకీయాలతో మరోమారు మారుమోగుతోంది. అయితే ఈ సారి సినిమాలో కాకుండా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల నోట ఈ పాట విరివిగా వినిపిస్తోంది.

ఆసక్తి రేపుతున్న మంత్రి కేటీఆర్ వైఖరి

వేములవాడ నియోజకవర్గం ఏర్పాటైన 2009నుండి ఇప్పటి వరకు ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వ వివాదం తప్పితే ఎలాంటి ఇతర అంశాలతో తెరపైకి రాని 'వేములవాడ' నేడు రాజకీయ రంగంలో జరుగుతున్న నాటకీయ పరిణామాలతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. దీనికి ప్రధాన కారణం బిఆర్ఎస్ శ్రేణుల్లో అయోమయం. వాస్తవానికి నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుండి ఇప్పటి వరకు వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంచి పట్టు సాధించిన రమేష్ బాబు మరో(ఐదో)సారి తన అదృష్టాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే సరిగ్గా అదే సమయంలో ఇదే నియోజకవర్గానికి చెందిన మరో సీనియర్ నాయకుడు చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఎంట్రీ ఇవ్వడం, వచ్చిన వెంటనే వేములవాడలో తన కార్యాలయాన్ని ప్రారంభించడం, తదనంతరం రమేష్ బాబుపై అసంతృప్తిగా ఉన్న నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు చల్మెడ 'చెంత'కు చేరడం చకచకా జరిగిపోయాయి. అయితే ఈ పరిణామాలు చాలదు అన్నట్లు సిరిసిల్లలో జరిగిన పలు కార్యక్రమాల్లో మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చల్మెడ పాల్గొనడం, అక్కడి నుండి ఆయన టిటిడి చైర్మన్‌తో కలసి హెలికాప్టర్‌లో వెళ్లడం, మరోసారి కేటీఆర్‌తో కలసి కారులో వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఈ సారి టిక్కెట్ 'చెన్నమనేని'కి కాకుండా 'చల్మెడ'కు ఇచ్చేందుకే కేటీఆర్ మొగ్గు చూపుతున్నాడని, ఈ క్రమంలోనే ఆయనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అదే సమయంలో చెన్నమనేనికి పరోక్షంగా 'టికెట్' లేదనే సంకేతాలు పంపిస్తున్నాడనే వాదనలు వినిపిస్తున్నాయి.

అయోమయంలో పార్టీ క్యాడర్..?

గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను చూస్తూ వస్తున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రోజుకో నాటకీయ పరిణామం చోటుచేసుకోవడం వారిని కలవరపెడుతోంది. ఏ క్షణాన ఏమి జరుగుతుందో..! టికెట్ ఎవరికి దక్కుతుందో..! తాము ఎవరి వైపు ఉండాలో...! ఎవరి వైపు ఉంటే అవతలి వారు ఏమనుకుంటారో..! అనే సందిగ్ధంలో ఉన్నారు.

అధిష్టానం ఆలోచన మరోలా!

కొద్దిరోజులుగా నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్న వేములవాడ నియోజకవర్గంపై పార్టీ అధిష్టానం ఆలోచన మరోలా ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే రమేష్ బాబు ఇప్పటికే నాలుగు సార్లు గెలిచి నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఉన్నప్పటికీ.. పౌరసత్వ వివాదంతో పాటు స్థానికంగా ఉండడం లేదనే ఆరోపణలు, కేడర్‌ను కలుపుకుపోవడంలో విఫలమవుతున్నాడనే పలు రకాల కారణాలు ఆయన్ను వెంటాడుతున్నాయి. ఈ క్రమంలో ఈసారి రమేష్ బాబును పక్కన పెట్టి, మరో బలమైన నేత చల్మెడకు టికెట్ ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించినట్లు తెలుస్తుంది. మరో కోణంలో రమేష్ బాబు వైఖరి నచ్చక ఆయనపై అసంతృప్తిగా నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు ఎన్నికలకు ముందు వేరే పార్టీల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడంలో భాగంగానే 'చల్మెడ'ను తెరపైకి తీసుకువచ్చారని, ఈ క్రమంలో అసమ్మతి నేతలందరిని చల్మెడ గూటికి చేర్చి పదిలంగా కాపాడుకోవాలని అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరి వేములవాడ నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న నాటకీయ పరిణామాలకు ఎన్నడు తెర పడనున్నదో వేచి చూడాల్సిందే.

ఉత్సవాలు కాదు రైతులను ఆదుకోండి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గంలో దశాబ్ది ఉత్సవాల కంటే ముందే రైతులను కాపాడితే బాగుండేదని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డిపైన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య చేసిన వ్యాక్యలను ఖండించారు. ఏ గ్రామానికి వెళ్లినా రైతులు విచారంలో ఉన్నారని ఒకవైపు అకాల వర్షాలకు, మిల్లర్ల దోపిడీకి గురయ్యారన్నారు. రైతులకు కేవలం సగం పంటనే మిగిలిందన్నారు. రైతులు విచారంలో ఉంటే ప్రభుత్వానికి సంబరాలు ఏమిటని ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గానికి మంత్రి కేటీ రామారావును మొట్టమొదటిగా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మల్లు గారి నర్సాగౌడ్, కేకే మహేందర్ రెడ్డిలు పరిచయం చేశారన్నారు. రాజకీయాలలో ఉన్నప్పుడు ఎన్నికలలో ఓడిపోవడం గెలవడం సహజమన్నారు. ప్రజలు ఆదరించిన రోజు తప్పకుండా గెలుస్తాన్నారు. ఓడిపోయినంత మాత్రాన చేతులు కట్టుకొని ఇంట్లో కూర్చోవడం లేదన్నారు. ప్రజల సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీయడం తమ బాధ్యతగా పరిగణిస్తామన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు ఎవరు సంతోషంగా ఉన్నారని దశాబ్ది ఉత్సవాల పేరిట వారిని రోడ్లపై తీసుకొచ్చి ఉత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజునాయక్, గంట బుచ్చాగౌడ్ పాల్గొన్నారు.

బాధితునికి సెల్ ఫోన్ అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి గత నెలలో సెల్ ఫోన్ పోగోట్టుకోగా శుక్రవారం పోలీసులు కనుగొన్న సెల్ ఫోన్‌ను బాధితునికి అప్పగించారు. రవి ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా ఐఎంఈఐ నెంబర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ యాప్‌లో అప్లోడ్ చేసి సెల్ ఫోన్ దొరికిన వ్యక్తిని గుర్తించి బాధితునికి ఎస్ఐ ప్రేమ్‌దీప్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రేమ్ దీప్ మాట్లాడుతూ ఎవరినైనా సెల్ ఫోన్‌లు దొంగలించబడ్డ, ఎక్కడైనా పోగొట్టుకున్న నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లయితే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి ద్వారా గుర్తించి వారికి ఫోనును అప్పగిస్తామన్నారు.

నేవూరి వెంకట్‌రెడ్డి బాపు విగ్రహా ఆవిష్కరణ ఎప్పుడు

నాలుగేండ్లుగా గదిలో బందీగా వెంకట్‌రెడ్డి రాతి విగ్రహం



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన నేవూరి వెంకట్‌రెడ్డి బాపు తన రాజకీయ జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నిస్వార్థ ప్రజాసేవకుడని, నేవూరి వెంకట్‌రెడ్డి సిరిసిల్ల పాత తాలుకా బ్లాక్ ప్రెసిడెంట్‌గా పని చేశారని, మండలాలు ఏర్పాడ్డకా మండల ప్రజా పరిషత్‌కు అధ్యక్షులు అయ్యారని, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీకి రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా గెలుపొందారురని, మండలానికి సేవలు అందించిన నేవూరి వెంకట్‌రెడ్డి విగ్రహా ఆవిష్కరణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. చాలాకాలంగా తన నిస్వార్థ జీవితాన్ని రాజకీయాల్లో కొనసాగించారని, దీంతో తనకున్న ఆస్తిపాస్తులన్ని అమ్ముకున్నారేకాని నాయా పైసా కూడా కూడబెట్టుకోలేకపోయారని, అంతేకాకుండా ఆయనకు సంతానం లేకపోవడతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు, మాజీ జెడ్పీటీసీ వడ్నాల నర్సయ్యలకు రాజకీయ గురువుగా వ్యవహరించి వారిని ఈ స్థాయిలోకి నిలబెట్టడం జరిగిందన్నారు. ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పడమే కాకుండా గ్రామంలోని మేగి నర్సయ్యకు, జవ్వాజి కొమురయ్యలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించి వారి రూపురేఖలను మార్చారన్నారు. ఏవన్ కాంట్రాక్టర్ జవ్వాజీ లింగంతో పాటు మరెందరికో ఉపాధి బాట చూపాడన్నారు. ఆయన సిరిసిల్ల పాత తాలుకాలో గాంధేయావాదిగా పేర పొందడం జరిగిందన్నారు.. మాజీ ముఖ్యమంత్రి విజయ్‌భాస్కర్‌రెడ్డి, మంత్రి చెన్నారెడ్డి, మాజీ మంత్రులు సత్యనారాయణరావు, చొక్కారావు, జి. వెంకటస్వామిలతో, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్‌లతో సన్నిహితంగా ఉండి రాజకీయ సంబంధాలు కొనసాగించేవారు. ఆయన చివరకు ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షునిగా పనిచేస్తూ నేవూరి వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ అనాధగా మృతిచెందాడు. ఆయన మృతిచెంది జూన్ 28వ తేదికి సరిగా 9 సంవ్సత్సరాలు కావస్తోంది. దీంతో గత ఏడాది జూన్ 28వ తేదిన గాంధీ విగ్రహం ఎదుట నేవూరి వెంకట్‌రెడ్డికి వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కటుకం రామచంద్రం, అల్లం లక్ష్మణ్, ద్యాగం రాములు, ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డితో ఫ్లెక్సీ ఏర్పాటు చేయించి 8వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి వడ్నాల నర్సయ్య, పలువురు గ్రామ ప్రముఖులు 9వ వర్ధంతిలోగా నేవూరి వెంకట్‌రెడ్డి యొక్క విగ్రహాన్ని పాలరాతితో తయారు చేయించి విగ్రహా ఆవిష్కరణ పెద్ద ఎత్తున చేయాలని, అన్నదాన కార్యక్రమం చేయాలని తెలిపారు. వర్ధంతికి ఇంకా ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున జవ్వాజీ కొమురయ్య తన స్వంత ఖర్చులతో నాలుగు సంవత్సరాల క్రితం తయారు చేయించి తన ఇంటి దగ్గర గదిలో సిద్ధంగా ఉంచిన విగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తారా ? పాలరాతితో విగ్రహం తయారు చేయించి ఆవిష్కరణ చేస్తారా ? ఆలోచించండి మరి మీరు ఆవిష్కరించకపోతే ఇతర పార్టీలవారు పార్టీలకు అతీతంగా ప్రజాసేవకు తను జీవితాన్ని అంకితం చేసిన వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామస్తులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కె గార్డెన్స్‌లో గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, దాగిటి సాగర్, బూరం రాధ, కోట రేణుక, భుసనవెని ప్రదీప్, కోట సాగర్, కోట శశి, భుషనవెని మధుకర్‌తో పాటు సుమారు 100 మంది మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి విజయరమణరావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్‌గౌడ్, కడార్ల శ్రీనివాస్, భుష్ణవేన సురేష్‌గౌడ్, భూతగడ్డ సంపత్, సయ్యుద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, తూముల సుభాష్, పోలసాని మల్లేష్, కొమ్ము కరుణాకర్,సాగర్,గన్నమనేని తిరుపతి రావు, గంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఒలంపిక్ డే



ఒలంపిక్ ప్రారంభించిన డైరెక్టర్

నవతెలంగాణ సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోనీ ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో అంతర్జాతీయ ఒలింపిక్ డే సంరద్భంగా పోలీస్ శాఖ సహకారంతో 2కే రన్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ మాటెటి కృష్ణప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనెల 25న విజయవాడలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ స్థాయి సమావేశంతో పాటు అవార్డు ఫంక్షన్ ఈనెల 25 ఆదివారం విజయవాడలో జరుగుతుందని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అయిల్నేని శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో సమావేశం జరుగుతుందని, ఇందులో జాతీయ చైర్మన్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణకిశోర్‌తో పాటు జాతీయ, రాష్ట్రస్థాయి సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు హాజరువుతున్నారని తెలిపారు.

కోరుట్ల ఎస్ఐకి సన్మానం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- కోరుట్ల

కోరుట్ల పోలీసు స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సరికెల్ల నరేష్, కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్, యువజన కాంగ్రెస్ నాయకులు తోకల నవీన్, మార్గం విజయ్‌కుమార్, సింగారపు గంగాశేఖర్ పాల్గొన్నారు.

ఆర్జీ2లో స్వచ్ఛతా పక్వాడ



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఆర్జీ2 అధికారులు

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

యైటింక్లైన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలోని ఆర్జీ2లో స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టూ జీఎం బచ్చ రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, డీజీఎం పర్సనెల్, అధికార అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, పాల్గొన్నారు

అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కంబ సురేష్



:మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -మెట్ పల్లి

రాష్ట్రంలోని అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కంబ సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. అమరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో వారి కుటుంబాలకు తగిన ప్రధాన్యం లభించడం లేదన్నారు. వారి త్యాగాల పునాదులపైన గద్దెనెక్కిన నాయకులు వారిని విస్మరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి,మండల ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు,కాంగ్రెస్ నాయకులు బొలుమల్ల నవీన్, పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ -మెట్ పల్లి

మెట్‌పల్లి పట్టణానికి చెందిన గుండవేని ప్రసాద్‌గౌడ్ ప్రమాదశాత్తు తన వాహనంతో సహా ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి మృతి చెందాడు. మృతుడు గాయత్రి బ్యాంకులో నిర్భయ సేవింగ్ ఇన్స్యూరెన్స్ తీసుకున్నాడు. ప్రసాద్‌గౌడ్ నామినిగా భార్య సురేఖ పేరు ఉండడంతో ఆమెకు తహసీల్దార్ సత్యనారాయణ చేతులకు మీదుగా ఇన్సూరెన్స్ చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ శశిధర్ చారి , కౌన్సిలర్ బంగారు కాళ్ల కిషోర్ పాల్గొన్నారు.

అమరుడి సంస్కరణ సభ

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల పట్టణంలోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్‌లో పడాల రాజు సంస్కరణ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్‌రెడ్డి హాజరై పడాల రాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

- సేవలను మరింత విస్తృత పరచాలి
- లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సింహరాజు కోదండరాములు



.ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

నవతెలంగాణ రాయికల్

పేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సింహరాజు కోదండరాములు, మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ లయన్స్‌క్లబ్ 10వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పట్టణంలోని వీఎస్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లయన్స్‌క్లబ్ వైస్ గవర్నర్ సింహరాజు కోదండ రాములు హాజరై 2023 -24 సంవత్సర నూతన అధ్యక్షుడిగా కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారిగా గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా బొడుగం అంజిరెడ్డితో ప్రమాణస్వీకారం చేయించారు. పట్టణంలోని వీధి వ్యాపారస్తులకు చలువ గొడవలను పంపిణీ చేశారు. గత ఏడాది నిరుపేదల కోసం 186సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. శుద్ధ నీటి కేంద్రం, బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన,ఆరోగ్యం, నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ గుంటుక చంద్ర ప్రకాశ్, చాప కిషోర్, జోన్ చైర్పర్సన్ రమాకాంత్,జోన్ చైర్పర్సన్ కాటి పెల్లి రామ్ రెడ్డి,డీసీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,గంప ఆనందం,చౌడారపు లక్ష్మీనారాయణ, అధ్యక్షులు ఎద్దండి దివాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి రంజిత్,కోశాధికారి కడకుంట్ల నరేష్,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్, వాసం స్వామి,వాసం ప్రసాద్,బొమ్మకంటి నవీన్, కట్కం కళ్యాణ్,కట్ల నర్సయ్య, ఆంజనేయులు, జక్కుల చంద్రశేఖర్,అనీల్, శ్రీనివాస్,రామ్ ప్రసాద్, సుదర్శన్, మురళి,వెంకట్ రెడ్డి,గొపాల్ పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ పట్టివేత



పట్టుబడిన ప్లాస్టిక్‌తో మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ -మెట్ పల్లి

మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాల్లో శుక్రవారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి ప్లాస్టిక్ సంచులు స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. చెత్తను మురుగు కాలువలో వేస్తున్న బేకరీ, అరటిపండ్ల బండ్ల యజమానులను గుర్తించి రూ.6వేల జరిమానా విధించారు. ఈ దాడుల్లో ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ నాయక్, పాల్గొన్నారు.

8వ వార్డులో స్వచ్ఛ శుక్రవారం



పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులు

నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్

పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ సేవా రత్నా బొంకూరి భాగ్యలక్ష్మి సూచనల మేరకు ఉర్దూ మీడియం స్కూల్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి క్లోరినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌రెడ్డి ఆల్కా జవాన్ ఇప్పిల్ల జయరాజ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ట్రినిటీలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్


పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నేడు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బహుళ జాతీయ కంపెనీలతో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఆ కళాశాల డైరెక్టర్ అకాడమీ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కళాశాలలో బీటెక్, ఎంబీఏ ఉత్తీర్ణులైన 2019 నుంచి 2023 చదివిన విద్యార్థులతో పాటు ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌కు హాజరయ్యేవారు 6 సెట్ల ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తమ కళాశాల చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

28న ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ జగిత్యాల

హైదరాబాద్‌లోని ప్రముఖ ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కోసం ఈనెల 28న జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉదయం 9:00 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు నోడల్ అధికారి బి. నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ (ఎంపీసీ, బైపీసీ) 2022-2023లో పాసైన యువతీయువకుల వయస్సు 20 ఏండ్లలోపు ఉండాలని తెలిపారు. వేతనం నెలకు రూ.11,000, సబ్సిడీస్ క్యాంటీన్, హాస్టల్ వసతి కల్పిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులకు కంపెనీవారి నిధులతో ప్రముఖ యూనివర్సిటీ నుండి 3 సంవత్సరాల డిగ్రీ చదివిస్తారని, ఎస్‌కేఎస్‌ఆర్ బాయ్స్ జూనియర్ కాలేజ్‌లో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9182063878లో సంప్రదించాలని పేర్కొన్నారు.

'మానస'లో ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-జగిత్యాలటౌన్:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస ఎక్స్ లెన్స్ స్కూల్‌లో న్యూ బీఎస్ కార్నివా 2023 పేరిట ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. స్కూల్‌లో కొత్తగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజితారావు, పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికారావు, సుమన్‌రావుతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-శంకరపట్నం



విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కూనమల్ల పరంధాములు(54) 1989లో సర్వీస్‌లో చేరి సేవా భావంతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ఉన్నతాధికారుల హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే పరంధాములు హుజురాబాద్ సబ్ జైల్లో గత కొన్ని రోజుల నుంచి డిప్యూటేషన్‌పై డ్యూటీ చేస్తున్నారు. శుక్రవారం హుజురాబాద్ జైలు డ్యూటీలో ఉన్న పరంధాములకు ఛాతిలో నొప్పిగా ఉందంటూ కరీంనగర్‌లో ఉన్న కుటుంబ సభ్యులకు, తోటి మిత్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశాడు. కరీంనగర్‌కు బస్సులో బయలుదేరిన పరంధాములు పరిస్థితి విషమించడంతో కేశవపట్నంలో బస్సులో నుంచి క్రిందికి దించి, అక్కడే ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని హుజురాబాద్ రూరల్ సీఐ బూర్గుల సంతోష్‌కుమార్, కేశవపట్నం ఎస్సై దేశ్ చంద్రశేఖర్ సందర్శించారు.

అనాథలను మోసం చేసిన ఘనత కేసీఆర్‌దే..

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ

నవతెలంగాణ-కరీంనగర్

అనాథలను మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ విమర్శించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎంఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ దండు అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో అనాథల అరిగోస దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ.. మంత్రి వర్గ ఉప సంఘం చేసిన సిఫార్సులను అమలు చేయాలన్నారు. అనాథలకు ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేయాలని, విద్య, ఉద్యోగ రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రరావు రాంచందర్ మాదిగ, దండు అంజయ్యా మాదిగ, తుంగ ఆంజనేయులు మాదిగ, తడగొండ శంకర్ మాదిగ, కొత్తూరి రాజన్న మాదిగ, గొర్రె రాజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ నూతన పాలసీ 'ధనవృద్ధి' ఆవిష్కరణ



పాలసీ ఆవిష్కరిస్తున్న డివిజనల్ మేనేజర్

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఎల్ఐసీ నూతనంగా ప్రవేశపెట్టిన ధన వృద్ధి పాలసీని సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాద్‌రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకేసారి డిపాజిట్ చేసి ఇటు బీమా సౌకర్యాన్ని, అటు అధిక లాభాలను ఆర్జించడానికి అత్యంత అనువైన పాలసీ అని వివరించారు. ప్రతి 1000 బీమా మొత్తానికి గరిష్ట కాలానికి తీసుకుంటే రూ.75వేల అత్యధిక గ్యారంటీడ్ ఆడిషన్స్ కలిగిన గొప్ప పాలసీ అని తెలిపారు. ఇది 30 సెప్టెంబర్, 2023 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎక్కువ శాతం యువకులు కోరుకునే టర్మ్ అష్యూరెన్స్ పాలసీలోలాగానే తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యంతో పాటు ఆప్షన్ 2 ఎంచుకోవడం ద్వారా కట్టిన ప్రీమియానికి 10రెట్ల బీమా కూడా పొందవచ్చునని వివరించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కరీంనగర్

నగరంలో సప్తగిరి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గడప కోటేష్ కుమార్ జన్మదిన వేడుకలను మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక అంధుల పాఠశాలలో అంధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ రమేష్ రెడ్డి, లయన్స్‌క్లబ్ కార్యదర్శి రామచందర్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు వెంకటరెడ్డి, రవి, రామారావు, గడప నారాయణ, కదారి ఐలయ్య, మానేరు విద్యాసంస్థల చైర్మెన్ అనంతరెడ్డి పాల్గొన్నారు.



వకిల్‌పల్లి గనిలోని బొగ్గు ఉత్పత్తిపై సమీక్ష



సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలిస్తున్న జీఎం ఏ.మనోహర్

నవతెలంగాణ- యైటింక్లైన్ కాలనీ

వకీల్‌పల్లి గనిని ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ శుక్రవారం సందర్శించారు. ముందుగా గని పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించి 3 సీమ్ టాప్ సెక్షన్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్, 4 సీమ్‌లో నడుస్తున్న ఎల్‌హెచ్‌డీ ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, గని మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితులున్నారు.

ఆర్థిక సాయం అందజేత



షాపును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన వెలుగండ్ల నవీన్ కంటింగ్ షాపు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి షాపును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుడికి ఆర్థిక సాయం రవీందర్‌రెడ్డి అందజేశారు. వారి వెంట బుర్ర ప్రమోద్, మొర్రి విజయ్, ఇత్తడి రాజారెడ్డి, బందెల మల్లయ్య, కసారపు లక్ష్మణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ దంపతుల ఔదార్యం



విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, బ్యాగులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవోపా జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, మోటూరి శ్రీనివాస్ ఉపాధ్యాయ దంపతులు రూ.10వేల విలువ గల నోటు పుస్తకాలు, పెన్నులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌత్ జయ, వైస్ ఎంపీపీ ములాసపు లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సరంజామా, సునీల్‌రావు, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



పరామర్శిస్తున్న ముదుగంటి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా మండల కార్యవర్గ సభ్యులు వెల్మ రాంరెడ్డి కుమార్తె హర్షిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట ఇత్తడి రాజిరెడ్డి, మొర్రి విజయ్, బుర్ర ప్రమోద్, కాసరపు లక్ష్మణ్, కుర్మాచలం సతీష్ పాల్గొన్నారు.

లీగల్ డిప్యూటీ చీఫ్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ జగిత్యాల :

జగిత్యాల జిల్లా కోర్టులో న్యాయవాది పొట్టవతిని సతీష్ లీగల్ డిప్యూటీ చీఫ్‌గా నియామకం కావడంతో వారిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తాంద్ర సురేందర్, న్యాయ వాది బద్రి రమేష్ ఉన్నారు.

ఎంఈవో కార్యాలయం సందర్శన



అధికారులతో మాట్లాడుతున్న డీఈవో జగన్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ- మల్యాల

మల్యాల మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయాన్ని జగిత్యాల డీఈవో జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్స్, రికార్డులను పరిశీలించారు. అలాగే ఇంటిగ్రేట్ హాస్టల్‌ను సందర్శించారు. ఆయన వెంట సెక్యూరిటీ ఆఫీసర్ రాజేష్, మండల విద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాగ్రి పంపిణీ



పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, షూ, బ్యాగులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్, గ్రామ పంచాయతీ పాలక వర్గంతో కలిసి శుక్రవారం అందజేశారు. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వేంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బీట్ల సరోజన, వైస్ ఎంపీపీ గౌర్ నాగేష్, నాయకులు కదుర్గ నరసయ్య, ఉప సర్పంచ్ రాజా నరయ్య నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ మైదానంలో శుక్రవారం అల్ఫోర్స్ ఒలంపిక్ డే ఉత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒలంపిక్ క్రీడలు చాలా ప్రాచీనమైనవని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా వివిధ క్రీడలలో పాల్గొని మంచి పేరు తెచ్చుకొని అగ్రగామిగా నిలవాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



ఒలంపిక్ లోగోగా విద్యార్థులు

తాడికల్ సింగిల్ విండో చైర్మన్ మధుకర్‌రెడ్డిపై వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ - శంకరపట్నం



హాజరైన డీసీఓ శ్రీమాల

మండలంలోని తాడికల్ సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్‌రెడ్డి పై శుక్రవారం అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్మన్‌పై గత నెల పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం ఏర్పాటు చేయాలని తీర్మానించి, సంబంధిత డీసీఓకు నోటీసు అందజేశారు. ఈ మేరకు డీసీఓ శ్రీమాల 9మంది డైరెక్టర్లు శుక్రవారం సమావేశానికి హాజరు కావాలని నోటీసులు అందజేశారు. దీంతో సహకార సంఘం అధికారి, ఎన్నికల అధికారి శ్రీ మాల నిబంధనల మేరకు అవిశ్వాస సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయము 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 8 మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరయ్యారు. నిబంధనల ప్రకారం టు బై థర్డ్ మెజార్టీ 9మంది డైరెక్టర్లు హాజరు కావాలి. 8మంది డైరెక్టర్లు హాజరవడంతో ఎన్నికల అధికారి ఇచ్చిన గడువు వరకు వేచి అనంతరం చైర్మన్ అవిశ్వాసం వీగిపోయిందని ప్రకటించారు. మరో ఏడాది పాటు అవిశ్వాసం పెట్టే అవకాశం లేదని డీసీఓ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ శైలజ, నోడల్ ఆఫీసర్ రామచంద్రం, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రమ్య, సంఘం సీఈవో వేణుమాధవ్, అసిస్టెంట్ సీఈవో పోలు వీరస్వామి, సిబ్బంది ఉన్నారు.

గర్శకుర్తిని తక్షణమే మండలంగా ప్రకటించాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం



మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - గంగాధర

ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం తక్షణమే గర్శకుర్తిని మండల కేంద్రం గా ప్రకటించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఆ గ్రామ మండల సాధన సమితి ఆధ్వర్యంలో 55 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కూర్చుని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గర్శకుర్తిని మండల కేంద్రంగా ప్రకటించడానికి కావాల్సిన జనాభా, అన్ని రకాల హంగులు ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అసమర్థత, చేతకానితనం వల్లే గర్శకుర్తి మండలం కాకుండా పోతుందని విమర్శించారు. ఎన్నో చిన్న మండలాలను ప్రకటించిన ప్రభుత్వం మేజర్ గ్రామమైన గర్శకుర్తితో పాటు మరో 10 గ్రామాలను కలుపుకుని మండలంగా ప్రకటించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో డీసీసీ ఉపాధ్యక్షుడు రామిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ ఎంపీటీసీ చిప్ప లావణ్యచక్రపాణి, మాజీ సర్పంచులు మహేశుని ఈశ్వరయ్య, బట్టు లక్ష్మీనారాయణ, గర్శకుర్తి మండల సాధన సమితి సభ్యులు రమేశ్, పొత్తూరి సురేశ్, శ్రీరామ్ శ్రవణ్, గడ్డం నారాయణ, పోరెడ్డి లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, గుండా రాజేశం, దూస శంకర్, చిందం బీమయ్య, రాజేశంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీపై బురద చల్లడం మానుకోవాలి

హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక

నవతెలంగాణ - హుజురాబాద్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై బురదచల్లడం మానుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందే రాధిక అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో చివరిరోజు గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో అమరవీరుల స్తూపాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించడాన్ని ఇతర పార్టీ వాళ్లు జీర్ణించుకోలేక అవాకులు చెవాకులు పేలడం సరికాదన్నారు. ఈ చర్యలను మానుకోవాలని అన్నారు. పాత అమరవీరుల స్తూపాన్ని అభివృద్ధిలో భాగంగా పాలకవర్గం తీర్మానం చేసి తొలగించమన్నారు. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారికి సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. దళిత బంధుపైన కూడా అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. అర్హులైన అందరికీ దళిత బంధు సాయం అందిందని, కొంతమందికి మాత్రమే రేషన్ కార్డు, సరైన పత్రాలు లేక జాప్యం జరిగిందని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు బర్మవతి యాదగిరి, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కల్లేపల్లి రమాదేవి, అపరాధముత్యంరాజు, కేసిరెడ్డి లావణ్య, బీఆర్ఎస్ నాయకుడు భాషబోయిన కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు విద్యాసంస్థలపై ఐటీ దాడులు నిర్వహించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్



నవతెలంగాణ - కరీంనగర్

రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజ్‌లో ఆదాయపు పన్ను శాఖ దాడులు జరిగిన తరహాలో ప్రయివేటు స్కూల్, కాలేజ్‌లో దాడులు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, కరోనా నష్టాలబాటలో మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలను ప్రయివేటు విద్యాసంస్థలు ఇబ్బడి ముబ్బడిగా ఎలాంటి ఆదాయశాఖ చట్ట పరిధిలో లేకుండా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. సూపర్ మార్కెట్ తరహాలో స్కూల్ బ్యాగ్స్, డ్రెస్సులు, షూస్, సాక్స్, బెల్ట్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, రబ్బరులు, పుస్తకాలకు వేసే అట్టలు కూడా రశీదు లేకుండా స్కూల్ కాలేజ్ అవరణంలోనే అమ్ముతున్నారని తెలిపారు. పేరెంట్స్ ఆన్‌లైన్ పేమెంట్ చేస్తామంటే ఒప్పుకోవటం లేదని, అలా చేస్తే ఐటీకి లెక్కలు చూపాలని, అందుకే నేరుగా డబ్బులే రశీదు లేకుండా వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే బస్ చార్జీలు ఆన్‌లైన్ పేమెంట్ కాకుండా రశీదు లేకుండా డబ్బులే వసూలు చేస్తున్నారని అన్నారు. పేరు మోసిన విద్యాసంస్థలు సీట్ బ్లాక్ చేసి ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రజలు నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న ప్రయివేటు స్కూల్, కాలేజీల మీద ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఐటీ శాఖ అధికారులను కోరారు.

మార్కెట్‌కు రెండురోజులు సెలవులు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా రెండు రోజులు శని, ఆదివారాలు సాధారణ సెలవులు కాగా తిరిగి ఈ నెల 26 సోమవారం మార్కెట్ పునఃప్రారంభమవుతుందని మార్కెట్ కార్యదర్శి గుగులోత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కాటన్ విడి పత్తి 254 క్వింటాళ్లు 17 వాహనాలలో రైతులు రైతులు విక్రయానికి తీసుకురాగా క్వింటాకు 7150 గరిష్ట ధర, మోడల్ ధర 7100, కనిష్ట ధర 6900 పలికిందని మార్కెట్ సెక్రటరీ తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు పూర్తయ్యేనో..

శిథిలావస్థ పాత వంతెనపైనే రాకపోకలు

ప్రయాణికుల భయాందోళన

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - రామడుగు



పూర్తికాని రామడుగు బ్రిడ్జి

రామడుగు మండల కేంద్రం శివారులో 1983లో మోతె వాగుపై నిర్మించిన పురాతన బ్రిడ్జిపై నిత్యం భారీ వాహనాలు వెళ్తుంటాయి. గతేడాది కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసమై బ్రిడ్జిపై ప్రయాణమంటే ఎప్పుడు కూలుతోందోని ప్రయాణికులు జంకుతున్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమై ఏండ్లకేండ్లు గడుస్తున్నా నత్తకే నడకనేర్పినట్లుగా కొనసాగుతోంది. తొంభైశాతం పూర్తయినా మిగిలిన పనులు చేయడంలో కాంట్రాక్టర్లు పట్టించుకోక బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో నూతన బ్రిడ్జి పనులు పూర్తికాక, పాత బ్రిడ్జి పూర్తిగా శిథిలమై రామడుగు, పెగడపల్లి, గంగాధర, చొప్పదండి మండలాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతేడాది భారీ వరదలకు బ్రిడ్జి ధ్వంసంకాగా స్థానిక నాయకులు మరమ్మతులు చేయించారు. ఇటీవల మళ్లీ పాత బ్రిడ్జిపై పెద్ద గోతి పడటంతో స్థానిక నాయకులు మరమ్మతులు చేసి పునరుద్ధరించారు.



ఇటీవల గుంత పడి శిథిలావస్థలో ఉన్న పాత బ్రిడ్జి

కాగా వర్షాకాలం ప్రారంభం కావడంతో బ్రిడ్జి నిర్మాణపనులు ఇప్పట్లో మొదలయ్యే అవకాశం కనబడటంలేదని ప్రజలు వాపోతున్నారు.

ఏండ్లకేండ్లుగా ఎదురుచూపులు..

2018లో రూ.7కోట్లా 90లక్షలతో మోతె వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన కొన్ని రోజులకు పనులు మొదలుపెట్టారు. స్థానిక వాగులోని ఇసుకను వాడి, నాసిరకంగా రాత్రికూడా పనులు నిర్వహిస్తున్నారని పలు పత్రికలు గగ్గోలుపెట్టినా అధికారులు పట్టించుకోవడంలేదంటూ స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు వినతి పత్రాల అందజేసి ఆందోళనలు చేశారు. తొంబైశాతం పనులు పూర్తిచేసినా మిగతా పనులు ఎందుకు పూర్తి చేయడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా భూసేకరణ చెల్లింపుల్లో కూడా తేడా ఉందని బాధితులు వాపోతున్నారు. ఇరువైపుల చేపట్టిన భూసేకరణకు పరిహారం అందలేదు. ఇటీవల ఇద్దరు రైతులకు పరిహారం మంజూరైనా నిధులు చెల్లించకపోవడంతో రైతులు బ్రిడ్జి పనులను నిలిపివేయించారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసి నూతన బ్రిడ్జిని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి శూన్యం

- 9ఏండ్ల పాలనలో ప్రగతిపథంలో తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌దే

బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

నవతెలంగాణ - కరీంనగర్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణను కాంగ్రెస్ దగా చేసిందని బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శుక్రవారం నగరంలోని 37వ డివిజన్ బీఆర్ఎస్ మీ సేవ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషిచేసి సాధించుకున్న కేసీఆర్ దేశంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే జూన్ 2 నుంచి జూన్ 22 వరకు తెలంగాణ సాధించిన విజయాలను దశాబ్ది ఉత్సవాల పేర నిర్వహించిదన్నారు. అభివృద్ధిలో భాగస్వాములైన అధికారులు, కార్మికులు, కర్షకులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఏ ఒక్క అధికారిని, కార్మికులను ప్రశంసించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60ఏండ్లలో చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం 9సంవత్సరాలలో చేసి చూపించిందన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దశాబ్ది ఉత్సవాలపై ఆరోపణలు చేయడం అవివేకం అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని కళ్లుండి చూడలేని కబోది మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అని విమర్శించారు. ఐదుసార్లు పోటీ చేసి ఒకసారి ఎంపీగా గెలిచిన పొన్నం మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్‌కుమార్‌పై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్ తన కార్యకర్తలను నాయకులుగా చేశారని, పొన్నం ఒక్కరిని కూడా నాయకుడిని చేయలేదని అన్నారు. కరీంనగర్ 60 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవకపోవడానికి పొన్నం కారణమని ఆరోపించారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ఉనికికోసం మంత్రిపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగేండ్లుగా కరీంనగర్‌లోని సమస్యలను, ప్రజలను పట్టించుకోని పొన్నం ఎన్నికల ముందు హడావుడి చేయడంతో కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఉన్న నాయకులే భయపడుతున్నారని తెలిపారు. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకరాలేదన్నారు. నమ్మి ఓటేసిన ప్రజలకు నాలుగేళ్లు ముఖం చాటేసిన సంజయ్ కరీంనగర్ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కోల్పోయారన్నారు. నగర్ ప్రజలు చైతన్యవంతులని.. పొన్నం, బండి సంజయ్‌ల ఆటలు ఇకపై సాగనివ్వరని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ దిండిగాల మహేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నగర అధ్యక్షుడు మీర్ షౌకత్‌అలీ, యూత్ అధ్యక్షుడు దీకొండ కుల్‌దీప్‌వర్మ నాయకులు వాజిద్, సాయికృష్ణ, ఆరె రవిగౌడ్, వొడ్నాల రాజు, నారదాసు వసంతరావు, సత్తినేని శ్రీనివాస్, మహ్మద్ అఫ్రోజ్ ఖాన్, గందె కల్పన, కర్రె పావని, అజంతా, నవీన్, శరత్‌చంద్ర, జెల్లోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు దిక్సూచి మానేరు విద్యాసంస్థలు : మేయర్ సునీల్ రావు

నవతెలంగాణ - కరీంనగర్ : ప్రస్తుత కాలంలో నాణ్యమైన విద్యా బోధనను అంతర్జాతీయ ప్రమాణాలతో అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలు దిక్సూచిలా నిలిచాయని మేయర్ సునీల్‌రావు అన్నారు. కరీంనగర్‌లోని 35వ డివిజన్ శ్రీనగర్‌కాలనీలో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాల హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ కిడ్స్ ప్లే స్కూల్‌ను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీలో భాగంగా కరీంనగర్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. ఇక్కడి విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంక్‌లను కైవసం చేసుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ మాట్లాడుతూ.. 37 సంవత్సరాల విద్యాబోధన సుదీర్ఘ ప్రయాణంలో కరీంనగర్, జగిత్యాల జిల్లాలో 4 బ్రాంచీలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, లయన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, పలు పాఠశాలల కరస్పాండెంట్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రిబ్బన్ కట్ చేస్తున్న మేయర్ సునీల్‌రావు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పల్లెల అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

నవతెలంగాణ - సైదాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పల్లెలు అభివృద్ధి చెందుతాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గొడిశాల గ్రామంలో పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న- గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో పర్యటించారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రెండు లక్షల రుణమాఫీ, గృహ నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, నాయకులు పల్లేని రవీందర్‌రావు, పోగు రమేష్, జున్నోతుల రాజేందర్‌రెడ్డి, దొంత సుధాకర్, గుండేటి నరేందర్, వై.ఆదిరెడ్డి, మేకల రవీందర్, చిట్యాల చంద్రమౌళి, సారాబుడ్ల రాజిరెడ్డి, లంకదాసరి మల్లయ్య, అనగొని శ్రీనివాస్ గౌడ్, ఏర్రల శ్రీనివాస్, నాదెండ్ల రాజ్ కుమార్, కలకోటి లత పాల్గొన్నారు.

నవోదయ సీట్ సాధించిన విద్యార్థినికి ఎస్ఐ అభినందన

నవతెలంగాణ - చొప్పదండి



విద్యార్థినిని అభినందిస్తున్న ఎస్ఐ ఉపేంద్రచారి

మండలంలోని ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నవోదయ కోచింగ్ ఇచ్చిన మొదటి సంవత్సరంలోనే విద్యార్థిని సీటు సాధించడం అభినందనీయమని చొప్పదండి ఎస్ఐ ఉపేంద్రచారి అన్నారు. సీటు సాధించిన పాఠశాల విద్యార్థిని ఎం.ప్రసన్నను, పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మిడి శ్రీమతిని శుక్రవారం ఎస్ఐ అభినందించారు. అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండానే ఏ ముఖం పెట్టుకొని, ఏం సాధించారని? దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారో ప్రజలకు చెప్పాలన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల నియామకం హామీలు అమలు చేయలేదన్నారు. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు.

భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

మాజీ మంత్రి సుద్దాల దేవయ్య



నిర్వాసితులకు మద్దతు తెలుపుతున్న మాజీ మంత్రి

నవతెలంగాణ - గంగాధర : కొత్తపల్లి-మనోహరా బాద్ రైల్వే లైన్ భూ నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య డిమాండ్ చేశారు. గంగాధర మండలం రంగారావుపల్లి, తాడిజెర్రి గ్రామాల ప్రజలు చేస్తున్న రిలే దీక్షకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామాలకు చెందిన వేలాది ఎకరాల భూములు కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో కోల్పోతున్నారని అన్నారు. భూములు కోల్పోయి ఓ వైపు.. పరిహారం అందక మరో వైపు నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నష్టపరిహారం చెల్లింపు కోసం ప్రభుత్వం, అధికారులు డిసెంబర్‌లో సంతకాలు సేకరించి జనవరిలో నష్టపరిహారం చెల్లిస్తామని నేటికి చెల్లింపులు చేయక తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఎప్పటిలోగా చెల్లిస్తారని కరీంనగర్ ఆర్డీవో ఆనంద్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడుతూ ప్రశ్నించారు. జనవరిలో చెల్లించాల్సిన నష్టపరిహారం వెంటనే నిర్వాసితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. దీంతో 15 రోజుల్లో నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఆర్డీవో ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీ మేరకు 15 రోజుల్లో నష్టపరిహారం చెల్లింపు చేయకపోతే ఆర్డీవో ఆఫీస్ ముట్టడిస్తామని సుద్దాల హెచ్చరించారు. మాజీమంత్రి దేవయ్య వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

రేపు దత్తత గ్రామాల్లో ఐఎంఏ వైద్యుల వైద్య సేవలు

ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు పొలాస రాంకిరణ్

నవతెలంగాణ - కరీంనగర్ : ఐఎంఏ ఆధ్వర్యంలో 'ఆవో గావ్ చలే' (గామాలకు వెళ్దాం) కార్యక్రమంలో భాగంగా వైద్యులు కరీంనగర్ జిల్లాలో దత్తత తీసుకున్న గ్రామాల్లో ఈ నెల 25న ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షుడు పొలాస రాంకిరణ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఐఎంఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. గ్రామాలను దత్తత తీసుకున్న వైద్యులు నెలకొసారి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు, మందులు పంపిణీ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కెల్లెడ గ్రామంలో డాక్టర్ వెంకట్‌రెడ్డి, తాడికల్‌లో డాక్టర్ వంశీధర్‌రెడ్డి, చామన్‌పల్లిలో డాక్టర్ కార్తీక్, గట్టుబుత్కూర్‌లో డాక్టర్ శరత్‌కుమార్, తోటపల్లిలో డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శివకుమార్, సిరికొండలో డాక్టర్ అరుణ్‌కతారి, కొదురుపాకలో డాక్టర్ ప్రదీప్, కూనాయపల్లిలో డాక్టర్ నరేందర్‌సాయిని, వెల్గటూర్‌లో డాక్టర్ చాందిని, గుంజపడుగులో డాక్టర్ శేషశైలజ, రామకృష్ణకాలనీలో డాక్టర్.విజయలక్ష్మి, రామడుగులో డాక్టర్ శివకుమార్, చొప్పదండిలో డాక్టర్ తిరుపతి, బుర్రన్నయిపేటలో డాక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, లింగాపూర్‌లో డాక్టర్ నిఖిల్, పొల్లంపల్లిలో డాక్టర్ సత్యనారాయణరెడ్డి, గుమ్లాపూర్‌లో డాక్టర్ జే.సురేష్ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని , ఆయా గ్రామ ప్రజలు వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణలో అత్యధికంగా 33 గ్రామాలను దత్తత తీసుకున్న జిల్లా కరీంనగర్ జిల్లా అన్నారు. సమావేశంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ శేషశైలజ, డాక్టర్ మహేశ్‌బాబు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, డాక్టర్ నీలిమా, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్



వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ జిల్లా విద్యాధికారి ప్రయివేటు పాఠశాలలకు కొమ్ముకా స్తున్నారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు పాఠశాలలో విచ్చలవిడిగా పుస్తకాలు, యూనిఫామ్స్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అమ్ముతున్నా చర్యలు తీసుకోకుండా ప్రయివేటు పాఠశాలలకు కొమ్ము కాస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. శ్రీచైతన్య స్కూల్స్ విచ్చలవిడిగా అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా వాటికి అండగా నిలబడుతూ పరోక్షంగా ప్రయివేటు ఫీజుల, పుస్తకాల దందాకు ఆయన అండగా ఉంటున్నారని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అస్తవ్యస్తంగా ఉండడం, అనేక సమస్యలు ఉన్న వాటిపై స్పందించకుండా ఉండడం, పర్యవేక్షణ లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు కొమ్ము కాస్తున్న జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావుపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పరపు రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే ఈటల రాజేందర్



నవతెలంగాణ - జమ్మికుంట : పీఎం మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం బీజేపీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మోర్చాల సంయుక్త సమావేశం జమ్మికుంట పట్టణంలో సభ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీకి మోర్చాలు పట్టుకొమ్మలని, బలంగా ఉంటేనే పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 9 సంవత్సరాల సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి మన పథకాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో మోర్చాల సంయుక్త కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి, బింగి కరుణాకర్, పుప్పాల రఘు, చిన్న మాధవ్ని నరసింహరాజు, పొనగంటి శంకరయ్య, బీజేపీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, రామడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కట్కూరి అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు సాధించే వరకు పోరాడతాం

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

గోదావరిఖనికి చేరుకున్న బస్సు యాత్ర

ఘన స్వాగతం పలికిన జిల్లా పోరాట వేదిక





బస్సు యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు , జెండా ఆవిష్కరిస్తున్న వేదిక రాష్ట్ర కన్వీనర్

నవతెలంగాణ-గోదావరిఖని: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేంత వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉంటామని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. జూన్ 17న మహబూబాబాద్‌లో ప్రారంభమైన బస్సు యాత్ర శుక్రవారం గోదావరిఖని ప్రాంతానికి చేరుకుంది. ఈ సందర్భంగా బృంద నాయకులకు పెద్దపల్లి జిల్లా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గోదావరిఖనిలో ప్రారంభించిన 4 భూ పోరాట కేంద్రాలు పవర్ హౌస్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీ, జంగాలపల్లి కేంద్రాలను సందర్శించిన అనంతరం పవర్ హౌస్ కాలనీలోని మల్లు స్వరాజ్యం విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం 23 జిల్లాల్లో 63 కేంద్రాలు ఏర్పాటు చేసి భూ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదల బాధలు చూసి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించాలని కోరారు. లేకపోతే భూ పోరాట కేంద్రాల ద్వారా ఉద్యమాలను ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, భూ పోరాట కేంద్ర బాధ్యులు యాకయ్య, మహేశ్వరి, వేల్పుల కుమార స్వామి, రామాచారి, లక్ష్మారెడ్డి, రమణ, ఉపేందర్, బిక్షపతి, నాగమణి, సాగర్ కృష్ణ కుమార్, సురేష్, రాజ్ కుమార్, షైమధా, క్రాంతి, ప్రవీణ్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల వెన్నంటే బీఎంఎస్

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సత్తయ్య



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

నవతెలంగాణ-గోదావరిఖని: హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మికుల వెన్నంటే బీఎంఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడీకే 2వ గనిపై శుక్రవారం జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.బీఎంఎస్ తెలిపిన విధంగా జూన్ నెల నుండి కొత్త జీతభత్యాలు చెల్లింపులకు కోల్ మినిస్ట్రీ నుండి ఆదేశాలు జారీ చేయించి, కోల్ సెక్రెటరీ ద్వారా కోల్ ఇండియా చైర్మన్‌కు సంబంధిత సంస్థలకు ఆదేశాలు జారీ చేయుటకు కోల్ మినిస్టర్ ప్రహ్లాద్ జోషితో యూనియన్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడినట్లు తెలిపారు. వేజ్ బోర్డు బకాయిలు సింగరేణి కార్మికులకు చెల్లించడానికి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామని, త్వరలోనే చెల్లించేలా బీఎంఎస్ పరంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.25 వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి గడించిన లాభాల నుంచి 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వై.సారంగపాణి, మాదాసి రవీందర్, పెంచాల వెంకటస్వామి, ఎల్లావుల కోటయ్య, పోతార బోయిన విజయ్ కుమార్, పోలు యాదగిరి, ఎర్రవెల్లి రమేష్, ఆరెల్లి వెంకటరాజం, ఆకుల కోటేష్ తదితరులున్నారు.

పీవైఎల్ పెద్దపల్లి జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయండి



ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని: జూలై 4, 5 తేదీల్లో రాష్ట్ర మహా సభలు ఇల్లెందులో జరుపుకోబోతున్నామని, ఇందులో భాగంగా పీవైఎల్ పెద్దపల్లి జిల్లా మహాసభను జూన్ 25న పెద్దంపేట్ భగత్ సింగ్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు పీవైఎల్ రాష్ట్ర నాయకులు తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సమ్మెట తిరుపతి తెలిపారు. రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద మహాసభ కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువజనులు, శ్రేయాభిలాషులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, రాబోయే కాలంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కోసం పీవైఎల్ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేశం, దూలం సతీష్, ఈదునూరి బాబు, కల్వల మహేందర్, కుమార్, సత్యం తదితరులున్నారు.

రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువులు, రుణాలు అందివ్వాలి

అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని: రైతులకు సరిపడా కల్తీ లేని విత్తనాలు, ఎరువులు, రుణాలు అందివ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కొల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్గాం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సన్న చిన్నకారు, పేద కౌలు రైతులకు సబ్సిడీపై నాన్యమైన విత్తనాలు, ఎరువులు, పంటరుణాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ పేద రైతులకు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఆర్‌బీఐ సూచన మేరకు అన్ని రకాల బ్యాంకులు 18 శాతం పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల సాంబన్న, కోశాధికారి టి.రాజ కొమురయ్య, నాయకులు మురుకుంట్ల శ్రీనివాస్, బి.మొండయ్య, కె.అంజయ్య లింగయ్య ఖాజామియా తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



బియ్యం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని: అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామానికి చెందిన గుడకందుల కొమురయ్య అనే రైతు ఇటీవల మృతి చెందగా, గ్రామ మాజీ ఎంపీటీసీ గంగాధరి శ్రీనివాస్ గౌడ్ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మడిపల్లి మల్లేష్‌కు ఫోన్ ద్వారా మృతుని కుటుంబ పరిస్థితిని తెలియజేశారు. స్పందించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ఇటీవల జన్మదినం జరుపుకున్న ఫౌండేషన్ సభ్యులు తలకోటి రఘు కుమార్తె తలకోటి నాగ సింధూర సహకారంతో ఎంపీటీసీ గంగాధరి శ్రీనివాస్ గౌడ్ ద్వారా 25 కిలోల బియ్యం, 5 కిలోల వంట నూనె శుక్రవారం అందజేశారు. ఆ కుటుంబ సభ్యులు దాతకు, మడిపల్లి మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

నవతెలంగాణ-గోదావరిఖని: గోదావరిఖని ఎల్బీ నగర్ మండలం 46వ డివిజన్ 122వ బూత్ శక్తి కేంద్రం అధ్యక్షురాలు మాతంగి రేణుక ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ హాజరై శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతి భారతీయుడికి అత్యంత అనుకూలమైన, స్థిరమైన జీవన విధానంగా రాజకీయ, సామాజిక భావజాలాన్ని ప్రోత్సహించడంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం మోహన్, మామిడి రాజేష్, మామిడి సంపత్, కిషోర్, రవి, సత్యనారాయణ చారి, వెంకట లక్ష్మి, ఉమారాణి, భారతి, రాజమ్మ, కనక లక్ష్మి తదితరులున్నారు.

ధాన్యం డబ్బుల కోసం రైతుల ఎదురుచూపు

- రైతుల ఖాతాలో డబ్బులు జమ కావడంలో జాప్యం
- పెద్దపల్లి జిల్లాలో 8,000 మంది రైతులకు రూ.100 కోట్ల డబ్బులు పెండింగ్

పండించిన పంట అమ్ముకున్న తర్వాత రైతులకు డబ్బులు అందడంలో జాప్యం అవుతోంది. రబీ సీజన్లో పండించిన ధాన్యం అమ్ముకున్న రైతులు డబ్బుల కోసం గత 20 రోజులుగా ఎదురు చూస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో 8 వేల మంది రైతులకు రూ.100 కోట్ల డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయి. వారిలో కౌలు రైతులకు సంబంధించి ఓటీపీ సమస్య వల్ల డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయడంలో మరింత జాప్యం అవుతోంది.



నవ తెలంగాణ-పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లాలో ఈ రబీ కాలంలో పండించిన ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఈసారి డబ్బులు జమ కావడంలో తీవ్రమైన జాప్యం అవుతోంది. ధాన్యం కొనుగోలు ముగిసి ఇప్పటికి నెల రోజులు కావస్తున్నా డబ్బులు మాత్రం రైతుల ఖాతాల్లో జమ కావడం లేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో ఈ రబీ సీజన్లో సాగైనా వరి సాగుకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై శాఖ, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో మూడు లక్షల నలభై తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకు గాను పెద్దపల్లి జిల్లాలో 303 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వాటిలో 225 పీఏసీఎస్, 57 ఐకేపీ, 14 డీసీఎంహెచ్, నాలుగు మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు చేశారు. వాటి పరిధిలో గత మూడు నెలల కాలంలో మూడు లక్షల 45 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. వాటికి సంబంధించి నలభై తొమ్మిది వేల పదిహేడు మంది రైతుల నుండి రూ.706 కోట్ల విలువ గల ధాన్యాన్ని సేకరించారు. గత నెల మే చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో దాన్యం కొనుగోలు పూర్తి కాగా కొనుగోలు కేంద్రాలను కూడా మూసివేశారు.

20 రోజులుగా ధాన్యం డబ్బులు పెండింగ్:

పెద్దపల్లి జిల్లాలో 49 వేల పదిహేడు మంది రైతుల నుండి రూ.706 కోట్ల విలువ గల ధాన్యం సేకరించారు. అందుకు సంబంధించి గత నెలలోనే కొనుగోలు పూర్తి అయినప్పటికీ వారిలో రూ.607 కోట్లకు సంబంధించిన డబ్బులకు 41,439 మంది రైతుల వివరాలను డాటా ఎంట్రీ చేశారు. వారికి సంబంధించిన 41,430 మంది రైతులకు సంబంధించి మాత్రమే రూ.560 కోట్ల డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఇంకా ఎనిమిది వేల మంది రైతులకు సంబంధించి రూ.100 కోట్ల వరకు డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయి. వారంతా డబ్బుల కోసం పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల నిర్వాహకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

కౌలు రైతులకు ఓటీపీ కష్టాలు:

ధాన్యం అమ్ముకున్న కౌలు రైతులకు ఓటీపీ కష్టాలు తీవ్రమయ్యాయి. గత సీజన్‌లో కౌలు రైతులకు సంబంధించి భూ యజమాని భూమిని సాగు చేయగా ధాన్యం అమ్మే సమయంలో కేవలం రైతుకు సంబంధించిన ఆధారు, బ్యాంకు ఖాతా ఇవ్వడంతో పాటు భూ యజమాని పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు ఇస్తే సరిపోయేది. అందుకు సంబంధించి గత సీజన్లో కేవలం కౌలు రైతుకు సంబంధించిన ఆధార్, ఫోన్ నెంబరు, ఓటీపీ మాత్రమే ఆన్‌లైన్‌లో ఫీడ్ అయ్యేవి. ఈ సీజన్‌లో కౌలు రైతుతో పాటు భూ యజమాని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, ఓటీపీ ఫీడింగ్ కూడా అడుగుతున్నారు. దీనివల్ల భూ యజమాని ఫోన్ నెంబరుకు ఓటీపీ రాకపోవడంతో కౌలు రైతులకు డబ్బులు జమ కావడంలో ఆలస్యం అవుతోంది.

ఈనెల 25 వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జామ అవుతాయి
డీఎం సివిల్ సప్లై ఇంచార్జి మేనేజర్ కోట వెంకటేశ్వర్

ధాన్యం డబ్బులకు సంబంధించి రైతుల వివరాలు ఆన్‌లైన్ ఫీడింగ్‌లో కొంత పెండింగులో ఉంది. దానివల్ల 7500 మంది రైతులకు సంబంధించి మరో వంద కోట్ల వరకు పెండింగ్ ఉన్నాయి. పెండింగులో ఉన్న ఆన్‌లైన్ ఫీడింగ్ ఈ రెండు రోజుల్లో పూర్తి చేస్తాం. పెండింగులో ఉన్న డబ్బులకు సంబంధించి ఈనెల 24 వరకు పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉంది. అందుకు మా వంతు కృషి చేస్తాం.

మృతుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న కార్పొరేటర్

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌కు చెందిన పోయుల శ్రీనివాస్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కార్పొరేటర్ ఇంహపురి పులిందర్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విషయాన్ని తెలియజేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయమ్మ ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కార్పొరేటర్ ఇంజపూర్ పులిందర్ విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కార్యదర్శి ఎదుల సిద్ధార్థ్ మృతుని కుటుంబానికి అంతిమ సంస్కారం నిమిత్తం ఆ నగదును శుక్రవారం అందజేశారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రచారం

తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్



మాట్లాడుతున్న గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని: రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేస్తూ బీఆర్ఎస్ ప్రచారాన్ని జరుపుకుందని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తూ మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ మోసాలను, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, రాబోయే ఎన్నకల్లో బీఆర్ఎస్‌ను ఓడిస్తారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు అల్లపు తిరుపతి, బాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, జనగాం లింగయ్య, మంద మొగిలి, కుమారస్వామి, జి.అఖిల్ వర్మ, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, కుమారి రాజేశ్వరమ్మ, ఆర్కెటి లక్ష్మి తదితరులున్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-గోదావరిఖని: అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన బియ్యాల భూమన్న తండ్రి బియ్యాల రాజయ్య, ఆకెనపల్లి గ్రామానికి చెందిన గుడికందుల కొమురయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం పరామర్శించారు. ఎన్టీపీసీలో శంకర్ కూతురి నామకరణ మహోత్సవంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు ఎండి ఆసిఫ్ పాషా, కార్పొరేటర్ ముస్తాఫా, సోషల్ మీడియా ఇన్‌చార్జి దూళికట్ట సతీష్, మురళీ, ముచ్చుకుర్తి రమేష్, రాము, మడ్డి తిరుపతి, బరుపటి శ్రీను, శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ విజయ్, శేకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



పరామర్శిస్తున్న మక్కాన్‌సింగ్

కంటి తుడుపుగా గృహలక్ష్మీ పథకం

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య



తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ-గోదావరిఖని: గృహలక్ష్మీ పథకం పేరిట ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు కంటితుడుపు చర్యగా ఉన్నాయని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న పేదలకు ఈ పథకం తీవ్ర నిరాశను మిగిల్చిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణం పునరాలోచన చేయాలని, వాస్తవాలను పరిశీలించి దానికి అనుగుణంగా మార్గదర్శకాలను సవరించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తున్నందున ఇళ్లపట్టాలివ్వకూడదని ప్రభుత్వం విధానంగా పెట్టుకుని ఛానాళ్లు కాలయాపన చేసిందని, జీఓ నెం.58 అమలయ్యే వరకు పట్టాల ఊసు లేకుండా గడిపిందని ఆరోపించారు. మరోవైపు లక్షల మంది ఇళ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని, వారికి ఇళ్లు ఇచ్చిందీ లేదని, దీంతో వందల కేంద్రాల్లో దాదాపు లక్ష మంది పేద ప్రజానీకం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ముఖ్యంగా బంజరు, శిఖం, బీడు భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని, గృహలక్ష్మీ పథకం మార్గదర్శకాల్లో వీటి ఊసే లేదని అన్నారు. పైగా ఇలా గుడిసెలు వేసి నివాసం ఉంటున్న వారిపై పోలీసులు దాడులు చేస్తున్నారని తెలిపారు. ఇంకేమాత్రం ఆలస్యం చేసినా జానెడు జాగా కూడా మిగిలే పరిస్థితి లేదనే భయం పేదలకు పట్టుకుందని, అందుకే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే 26 జిల్లాలకు ఉద్యమం వ్యాపించిందని, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నిర్ణయించిందని తెలిపారు. పేదలను ఉద్యమాల్లోకి చైతన్యపరిచేందుకు బస్సు యాత్ర చేస్తోందని తెలిపారు. యాత్ర ముగిసే లోపు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం విధానపరమైన ప్రకటన చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపును ఇస్తామని, పేదలంతా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: గోదావరిఖని పిజి సెంటర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టీఎస్ఎన్‌పీడీసీఎల్ అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ కొలిపాక మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధి మార్కండేయ కాలనీ ఫీడర్ ఏరియాలు మార్కండేయ కాలనీ, అశోక్ నగర్, దుర్గానగర్, గణేష్ నగర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, 11 కె.వి లైన్లో చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న సోమారపు లావణ్య

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: 38వ డివిజన్ ఇందిరా నగర్‌కు చెందిన సాగర్ ఎండదెబ్బతో మరణించాడు. అతనికి తల్లి, భార్య, పిల్లలున్నారు. వారు ఇంటి పెద్ద సాగర్‌ను కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నూనె వెంకటయ్య, మాతంగి రేణుక తదితరులున్నారు.

నూతన పాలకవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీతో పద్మశాలి జిల్లా నాయకులు

నవ తెలంగాణ-సుల్తానాబాద్ రూరల్: పద్మశాలీలు రాజకీయ చైతన్యంతో ఐక్యతగా ముందుకు సాగాలని పద్మశాలి సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తొగరాయి గ్రామంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు, ఎన్నికల కమిటీ చైర్మన్ గుండ మురళి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పద్మశాలి కులస్తులు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నికలు జరగగా తొగర్రాయి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుండ కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గుండా వెంకటేశం, ఉపాధ్యక్షులుగా గుండ మహేందర్, గుండ రమేష్, కోశాధికారిగా ఆడెపు సదయ్య, కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్, తుమ్మ రమేష్, ప్రచార కార్యదర్శిగా ఆడేపు రామస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భక్త మార్కండేయ శివాలయ టెంపుల్ నిర్మాణానికి స్థలాన్ని కొని దేవాలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని నూతన పాలక వర్గం తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు ఆడెపు అంబదాస్, పేగడ పరశురాములు, తుమ్మ లక్ష్మీనారాయణ, గుండ ప్రభాకర్, తుమ్మ శంకరయ్య, వార్డు మెంబర్ గుండ లక్ష్మీనారాయణ, ఎల్లె రాజ్ కుమార్, గుండ వెంకటేశం, గుండా సతీష్, గుండా రామచంద్రం, గుండ సంపత్, గుండ రవీందర్ పెద్ద ఎత్తున పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్

నవతెలంగాణ-జూలపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో విష జ్వరాలతో బాధపడుతున్న వారి కోసం మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి శుక్రవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలకు వైద్యాన్ని అందించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా కుల పెద్దలు డాక్టర్ సంపత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ కుల పెద్ద మానుమండ్ల శ్రీనివాస్, నెరువట్ల హనుమయ్య మదనపల్లి బుచ్చయ్య, నెరువట్ల రాజు, పాతకుల దేవేంద్ర, నెరువట్ల రజిత, పాతకుల రజిత, నెరువట్ల కృష్ణ, మదనపల్లి కొండయ్య, నెరువట్ల ప్రణయ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకి ఘన సన్మానం



రాజయ్యను సన్మానిస్తున్న ఎంఆర్‌సీసీఆర్‌పీ సిబ్బంది

నవతెలంగాణ-ఓదెల: మండల కేంద్రంలో శుక్రవారం మండల విద్యాధికారి రాజయ్యను ఎంఆర్ సీసీఆర్‌పీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఓదెల శ్రీరాంపూర్ మండలాల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్యను జూన్ 20న సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సన్మానం పొందిన ఆరేపల్లి రాజయ్య ను శుక్రవారం ఓదెల మండల విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు ఎంఈఓని సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్, సీసీవో కుమార్, సీఆర్పీలు ఆది తిరుపతి, టీ ఓంకార్, టీ రాజేందర్, బి.రజిత పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్ పాసులు పంపిణీ

నవతెలంగాణ-జూలపల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో కోనరావుపేట గ్రామానికి చెందిన దివ్యాంగులందరికీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి తమ సొంత ఖర్చులతో బస్సు పాసులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారపు అంజయ్య, బూస రజిత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

సింగరేణి ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్



చెత్తా చెదారం తొలగిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం కూడా బాగుంటుందని సింగరేణి ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని పవర్ హౌస్ కాలనీ సేవా సెంటర్ పక్కన శుక్రవారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం చింతల శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. స్వచ్ఛమైన భారత దేశం నిర్మాణంలో స్వచ్ఛతా పక్షోత్సవాలు ముఖ్య భూమికను పోషిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు గండ్ర దామోదర్ రావు, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, 7వ డివిజన్ కార్పొరేటర్ వేగోలపు రమాదేవి శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, అధికారులు రామక్రిష్ణ, నవీన్, ప్రభాకర్, డినెల్ కుమార్, వీరారెడ్డి, అఫ్రిన్ సుల్తానా, శ్రీనివాస్, రాజన్న, దుర్గా ప్రసాద్, మల్లేశం, సీనియర్ పీవో బంగారు సారంగపాణి తదితరులున్నారు.

విగ్రహా ఆవిష్కరణకు ఆహ్వానిస్తే ఎన్నికల సభలా వాడుకున్నాడు

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌పై కాంగ్రెస్ నేతల ఫైర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం: ఓడేడు గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన సోదరుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి.. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను ఆహ్వానిస్తే దాన్ని ఎన్నికల సభలా వాడుకున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్వర్గీయ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహాన్ని ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఏర్పాటు చేసి గురువారం విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఆ కార్యక్రమానికి హాజరైన జడ్పీ చైర్మన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉంటారని, తగిన బుద్ధి కూడా చెబుతారని అన్నారు. సమావేశంలో నాయకులు బియ్యాని శివ కుమార్, మద్దెల రాజయ్య, కోల విజయ్, దాసరి చంద్రమౌళి తదితరులున్నారు.

సీతంపేటలో ఆగ్రోస్ సేవా కేంద్రం ప్రారంభం



సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-ముత్తారం: మండలంలోని సీతంపేట గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, సర్పంచ్ పులిపాక నగేష్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేందకే ఆగ్రోస్ సేవ కేంద్రాలను ప్రాంభిస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేందుకు రైతుల కోసం ఆగ్రోస్ రైతుల సేవ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, బీఆర్ఎస్ నాయకులు రావుల కుమార్, కురాకుల ఓదెలు, లక్కేపురం నరేష్, బొద్దుల బాలాజీ, సదయ్య, మల్లయ్య దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

మానవి
www.navatelangana.com
నవతెలంగాణ

ప్రొఫెషనల్‌గా ఉండాల్సిందే

ప్రస్తుతం కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పిస్తున్నాయి. మరికొన్ని మూడు రోజులు ఆఫీస్‌కు వచ్చి, మూడు రోజులు ఇంటి నుంచి పని చేసేలా అవకాశం కల్పిస్తున్నాయి. ఆఫీస్‌కి వెళ్ళడం అంటే నీట్‌గా రెడీ అయిపోయి వెళ్తాం. కానీ ఇంటి నుండి పని చేయడమంటే రెడీ అవడంలో కాస్తంత అశ్రద్ధ ఉంటుంది. అయితే ఇంటి నుండి పని చేసే సమయంలో ఆన్‌లైన్, వీడియో కాన్ఫరెన్స్‌లు ఎక్కువగా జరుగుతుంటాయి. ఆ మీటింగ్ సమయంలో మీరు ఇంట్లో వుండి వర్క్ చేస్తున్నప్పటికీ ప్రొఫెషనల్‌గా



కనిపించాలి. అలాంటి ప్రొఫెషనలిజం కోసం కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేమిటో చూద్దాం రండి.

- ఆఫీస్‌లో మీ పని ప్రదేశం ఎలా ఉంటుందో మీ హెూమ్ ఆఫీస్ కూడా వీలున్నంత వరకూ అలాగే సెట్ చేసుకోండి. వర్క్ మొదలుపెట్టబోయే ముందే మీ వైర్లెస్ హెడ్ ఫోన్స్, నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ .. మీకు ఏవి కావాలనుకుంటే అవి రెడీగా పెట్టుకోండి. మీటింగ్ మధ్యలో పరిగెత్తి తెచ్చుకునే పద్ధతికి స్వస్తి చెప్పండి.
- ఆఫీసు ఆఫీసే ఇల్లు ఇల్లే. ఆఫీస్ మధ్యలో ఇంటి పనుల కోసం లేవకండి. ఆఫీసులో ఎలా ఉంటారో ఇంట్లో కూడా అలాగే ఉండండి. ఆఫీసులో టీవీ చూడరు కదా, ఇంట్లో కూడా చూడకండి. ఇరవై ఐదు నిమిషాలు పని చేశాక ఐదు నిమిషాలు అటూ ఇటూ తిరిగి, మంచి నీళ్ళు తాగి, ముఖం మీద నీళ్ళు చల్లుకుని మళ్ళీ వచ్చి కూర్చోండి. ఆఫీస్‌లో కొలీగ్స్‌తో కలిసి తీసుకునే టీ బ్రేక్ సమయంలో ఇలా చేయండి.
- నీట్‌గా డ్రెస్ అయితేనే ఉత్సాహంగా పని చేయగలం. మనం వేసుకునే బట్టలే మన మూడ్‌ని డిసైడ్ చేస్తాయి. అందుకే మంచి షేడ్స్‌లో ఉన్న డ్రెస్ సెలెక్ట్ చేసుకుంటే హ్యాపీగా పని చేయగలం. అంతే కాక సెలెక్ట్ చేసుకునే షేడ్స్ కూడా కెమెరాకి అనువుగా ఉండాలి. స్ట్రిప్స్, చెక్స్ ఉన్నవి ఆన్‌లైన్ మీటింగ్స్‌లో అంత నీట్‌గా కనిపించవు. న్యూట్రల్ షేడ్స్‌లో, ప్లెయిన్ కలర్స్‌తో ఉన్న షర్ట్స్ వీడియో కాల్స్‌కీ, మీటింగ్స్‌కీ బాగా సరిపోతాయి.
- కెమెరా ఎప్పుడూ మీ కంటికి ఎదురుగా ఉండేలా లాప్టాప్ అడ్జస్ట్ చేసుకోండి. దాంతో సడన్‌గా ఎటెండ్ అవ్వాల్సిన మీటింగ్స్‌కి సరిపోయేలా ఐ లెవెల్ ఉంటుంది. అలాగే ఒక కర్చీఫ్ పక్కనే ఉంచుకోండి. మీరు ఐరన్ చేసిన డ్రెస్ వేసుకుని ఉంటే పరవాలేదు. లేదంటే నీట్‌గా ఐరన్ చేసిన లైట్ కలర్ డ్రెస్ ముందురోజే పక్కన పెట్టుకోండి.

సూర్యకాంతి లేకున్నా..

మొక్కలు పెంచుకోవాలని చాలా మంది అనుకుంటారు. కాని బయట స్థలం లేక పెంచుకోలేకపోతున్నామని అంటుంటారు. పట్టణాల్లో అయితే సూర్యకాంతి పడని ఇండ్లు చాలా ఉంటాయి. అందుకే మొక్కలు పెంచుకోవాలనే కోరిక చాలా మందికి కల గానే ఉంటుంది. అయితే సూర్యరశ్మి లేకపోయినా పచ్చగా ఉండి బాగా పెరిగే కొన్ని మొక్కలు ఉన్నాయి. వీటిని తక్కువ కాంతి మొక్కలు అంటారు. అందువల్ల ఇంట్లో తక్కువ వెలుతురు ఉన్న ప్రదేశంలో నాటవచ్చు. ఇవి ఇంటి అందాన్ని కూడా పెంచుతాయి.



కాస్ట్ ఐరన్ ప్లాంట్ : ఈ మొక్కకు దాని లక్షణాల కారణంగా ఆ పేరు వచ్చింది. మొక్కలు నాటడం మీద పెద్దగా అనుభవం లేకున్నా, దీనిని సులభంగా పెంచుకోవచ్చు. ఎందుకంటే ఈ మొక్కకు ఎక్కువ పోషణ అవసరం ఉండదు. అలాగే, సూర్యరశ్మి లేకుండా కూడా సులభంగా పెరుగుతుంది.

చైనీస్ ఎవర్ గ్రీన్ ప్లాంట్ : ఈ మొక్కను అగ్లోనెమా అంటారు. దీనికి కనీస కాంతి అవసరం కాబట్టి మీరు ఈ మొక్కను ఇంటి లోపల నాటవచ్చు. కానీ ఈ మొక్కలకు క్లోరిన్ ఉన్న నీటిని పోస్తే ఎండిపోయే అవకాశం ఉంటుంది.

ఫిలోడెండ్రాన్ ప్లాంట్ : ఈ మొక్క గాలిని శుద్ధి చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఫిలోడెండ్రాన్ మొక్కలో అనేక రకాలు ఉన్నాయి. ఈ మొక్క పెరగడం ప్రారంభించినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి కుండలో పెంచుతూ నిటారుగా ఉండే కర్రను ఆధారంగ ఉంచాల్సి ఉంటుంది. తద్వారా ఈ మొక్క సరిగ్గా పెరుగుతుంది.

సింగోనియం మొక్క : ఈ మొక్కను 'యారోహెడ్' అని కూడా అంటారు. ఈ మొక్క ఆకులు బాణపు తలల వలె ఉంటాయి. ఈ మొక్క ఏదైనా భాగాన్ని తీసుకునైనా నాటవచ్చు. ఇది ఆక్సిజన్‌ను పుష్కలంగా అందిస్తుంది. గాలిని శుద్ధి చేస్తుంది. దీనిని నేల, నీరు రెండింటిలోనూ పెంచవచ్చు. అంతేకాదు, చిన్న మొక్కలను సీసా లేదా పూల కుండల్లో కూడా నాటవచ్చు.

స్నేక్ ప్లాంట్ : స్నేక్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడానికి ఉత్తమమైన మొక్కగా పేర్కొనవచ్చు. ఈ మొక్క మట్టిలో, నీటిలో రెండింటిలోనూ నాటవచ్చు. ఈ మొక్కకు ప్రతిరోజూ నీరు పెట్టవలసిన అవసరం లేదు. ఇంట్లో ఎక్కడైనా ఉంచుకోవచ్చు.

స్మార్ట్ ఫోన్ వచ్చిన తర్వాత అందరి జీవితాలు చాలా మారిపోయాయి. కంటికి కనిపించిన ప్రతి అందమైన దృశ్యాన్ని అందులో బంధించాలని అనుకుంటారు. అంత వరకు మంచిదే. కానీ కొంత మంది మితిమీరిపోయి నాలుగ్గోడల మధ్య వుండాల్సిన విషయాలను కూడా వీడియోలు తీసేస్తున్నారు. దీనివల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. అలాంటి సమస్యతోనే ఈ వారం ఐద్వా అదాలత్‌కు వచ్చింది లత. అసలు ఆమె సమస్య ఏంటో తెలుసుకుందాం...

ఐద్వా అదాలత్
సెల్ : 9490098024

మారకపోతే అతనితో కష్టం



లతది మధ్యతరగతి కుటుంబం. డిగ్రీ చేసింది. భర్త సురేష్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. పెండ్లి తర్వాత ఇద్దరూ సిటీకి వచ్చేశారు. సురేష్ అక్క కూడా సిటీలోనే ఉంటుంది. ప్రతి చిన్న విషయం అక్కతో పంచుకోవడం సురేష్‌కి అలవాటు. తన ఇంట్లో జరిగే విషయాలను కూడా కెమెరాలు పెట్టి అక్కకు చూపించేవాడు. అంతేకాదు ఆమె ఎప్పుడు కావాలంటే అప్పుడు చూసేందుకు లైవ్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశాడు. అలా చూస్తూ ఆమె ఆ లైవ్‌లోనే 'ఇదిగో ఈ పని సరిగ్గా చేయలేదు, ఆ పని సరిగ్గా చేయలేదు, ఈ బట్టలు ఎందుకు వేసుకున్నావు, వేరేవి వేసుకో, మా తమ్ముడికి ఇలాంటి బట్టలు నచ్చవు' అని చెప్పేది. చివరకు వంట కూడా ఆమె చెప్పిందే వండాలి. ఇదంతా లతకు అస్సలు నచ్చలేదు. కెమెరాలు తీసేయమంటే సురేష్ వినడు.

చిన్న చిన్న మోడ్రన్ డ్రెస్సులు తీసుకొచ్చి వేసుకోమంటాడు. లతకు అలాంటి బట్టలు వేసుకోవడం ఇష్టం లేదు. అయినా భర్త అడిగాడని, ఇంట్లోనే కదా అని వేసుకుంది. అయితే ఆమె ఆ బట్టలు వేసుకున్న తర్వాత సురేష్ ఫొటోలు తీసేవాడు. 'ఫొటోలు ఎందుకు తీస్తున్నారు, ఎవరైనా చూస్తే బాగోదు' అన్నా వినడు. ఆ ఫోటోలు లత అన్నయ్యకు పంపించి 'మీ చెల్లి వద్దన్నా వినకుండా ఇలాంటి డ్రెస్సులు వేసుకొని తిరుగుతుంది. నేనేమైనా అంటే 'మనం ఉండేది సిటీలో ఈ మాత్రం వేసుకోకపోతే ఎలా' అటుంది' అని చెప్పాడు. దాంతో లతను తల్లిదండ్రులు కోప్పడ్డారు. 'కుటుంబ పరువు తీస్తున్నావు. సురేష్ చెప్పినట్లు విను, నీకు అంతగా వేసుకోవాలి అనిపిస్తే చుడిదార్ లాంటివి వేసుకో. ఇంకో సారి సురేష్‌ని బాధ పెట్టకు' అన్నారు.

> పెండ్లి అనేది రెండు మనసులకు సంబంధించిన అందమైన బంధం. అలాంటి బంధాన్ని నువ్వు అవహేళన చేస్తున్నావు. భార్యాభర్తలు నాలుగు గోడల మధ్య చేసే పనిని కూడా వీడియోలు తీస్తున్నావు. వాటిని నీ స్నేహితులకు చూపిస్తున్నావు. ఇది ముమ్మాటికీ తప్పే? మీ అక్క ఇంటికి వచ్చినప్పుడు లత ఏదైనా పొరపాటు చేస్తే సరిచేయవచ్చు. కానీ కెమెరాల్లో చూస్తూ ప్రతి రోజూ, ప్రతి పనిలో లోపాలు వెదకడం సరికాదు. నువ్వూ, మీ అక్క ఇలాంటివి చేయడం వెంటనే మానుకోవాలి

ఇలా ప్రతి విషయంలో తనదే తప్పు అన్నట్టు చూపించేవాడు. లత తన పుట్టింకి వెళ్లినా, బయటకు ఎక్కడికైనా వెళ్లినా వెంట తీసుకువెళ్లే బ్యాగ్ చెక్ చెస్తాడు. 'ఎందుకు ఇలా చేస్తున్నావు' అంటే 'ఇక్కడి నుండి ఏమైనా తీసుకొని మీ అమ్మ వాళ్లకు ఇస్తావేమో' అని, అంటాడు. 'ఈ చిన్న హ్యాడ్ బ్యాగ్‌లో ఏం తీసుకెళ్తాను' అన్నా వినేవాడు కాదు. దాంతో ఆమె ఎక్కడికి వెళ్లినా బ్యాగ్ తీసుకెళ్ళడమే మానేసింది. కనీసం బట్టలు కూడా తీసుకెళ్ళదు. ఫంక్షన్, పెండ్లి లాంటివి జరిగితే సురేష్ తీసుకువస్తే వేసుకునేది, లేదంటే వాళ్ళ వదినల బట్టలు వేసుకునేది.



తన స్నేహితులు ఎవరైనా ఇంటికి వస్తే లతను మాట్లాడవద్దంటాడు. అది అమ్మాయిలైనా సరే. 'ఏంటి నీ భార్య అసలు ఎవరితో మాట్లాడదు, ఎందుకు ఇలా ఉంటుంది' అంటే 'తను ఎప్పుడూ అంతే, ఇలాగే ఉంటుంది' అని చెబుతాడు. రూమ్‌లోకి వచ్చిన తర్వాత ఫోన్లో పిచ్చి పిచ్చి వీడియోలు చూస్తుంటాడు. లతను కూడా అలా చేయమంటాడు. అలా చేయకపోతే ఆ విషయం కూడా అక్కకు చెబుతాడు. ఆమేమో 'నిన్ను పెండ్లి చేసుకుంది ఎందుకు, వాడిని ఆ మాత్రం సుఖ పెట్టలేవా, భర్తను ఎలా చూసుకోవాలో నేర్పించ లేదా మీ వాళ్లు' అంటూ దెప్పిపొడిచేది.

ఒక రోజైతే లత మంచంపై పడుకుంటే ఆమె చుట్టూ తిరుగుతూ వీడియో తీస్తున్నాడు. ఇలాంటివి ఎందుకు వీడియో తీయడం అని చెప్పినా వినకుండా ప్రతి రోజు వీడియోలు తీసేవాడు. ఒక రోజు ఆ వీడియోలు తన స్నేహితులకు చూపించాడు. అది లతకు తెలిసి భర్తతో గొడవపెట్టుకొని పుట్టింటికి వెళ్ళిపోయింది. తెలిసిన వారి ద్వారా ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

లీగల్‌సెల్ సభ్యులు ఫోన్ చేసి సురేష్‌ని పిలిపించి మాట్లాడితే 'నాకు నా భార్య రోజూ కొత్తగా, మోడ్రన్‌గా కనిపించాలి. నేను ఉద్యోగం చేసే దగ్గర అందరూ ఎంతో అందంగా ఉంటారు. లతను కూడా అలా ఉండు అని చెప్పడం తప్పా. నా భార్య అందాలను ఫోన్లో దాచుకుంటున్నాను. అది కూడా ఆమెకు ఇష్టం ఉండదు. ఫొటోలు, వీడియోలు తియ్యొద్దు అంటుంది. ఇక నేను ఇంట్లో లేనప్పుడు ఆమె ఏం చేస్తుందో నాకెలా తెలుస్తుంది. అందుకే ఇంట్లో కెమెరాలు పెట్టాను. అది అప్పుడప్పుడు అక్క చూస్తుంది. లత ఏదైనా పొరపాటు చేస్తే చెబుతుంది అంతే. అది కూడా తప్పా. పల్లెటూరి అమ్మాయిని పెండ్లి చేసుకుంటే ఇలాగే ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చాడు.

పెండ్లి అనేది రెండు మనసులకు సంబంధించిన అందమైన బంధం. అలాంటి బంధాన్ని నువ్వు అవహేళన చేస్తున్నావు. భార్యాభర్తలు నాలుగు గోడల మధ్య ఉండాల్సిన విషయాలను కూడా వీడియోలు తీస్తున్నావు. వాటిని నీ స్నేహితులకు చూపిస్తున్నావు. ఇది ముమ్మాటికీ తప్పే? మీ అక్క ఇంటికి వచ్చినప్పుడు లత ఏదైనా పొరపాటు చేస్తే సరిచేయవచ్చు. కానీ కెమెరాల్లో చూస్తూ ప్రతి రోజూ, ప్రతి పనిలో లోపాలు వెదకడం సరికాదు. నువ్వూ, మీ అక్క ఇలాంటివి చేయడం వెంటనే మానుకోవాలి' అని చెప్పి అతని ఫోన్లో వున్న లత వీడియోలు, ఫొటోలు మొత్తం డిలిట్ చేయించారు. ఇక ముందు ఇలాంటి పనులు చేస్తే పరిస్థితి మరోరకంగా ఉంటుందని గట్టిగా హెచ్చరించారు.

'సురేష్ తన ప్రవర్తన మార్చుకొని మంచిగా ఉంటేనే అతనితో కలిసి ఉంటాను. లేదంటే వెళ్ళిపోతాను' అని అందరి ముందు లత నిర్భయంగా చెప్పింది. లత కుటుంబ సభ్యులు కూడా ఆమెకు అండగా నిలబడ్డారు. దాంతో సురేష్ ఆలోచనలో పడ్డాడు. భార్య తనతో ఇక ఉండదని, భార్య వదిలేసి పోయిందని ఊర్లో తెలిస్తే పరువు పోతుందని భయపడ్డాడు. చేసేది లేక 'సరే మేడమ్, ఇకపై తనకు ఇష్టం లేని పని చేయను. ఇకపై నా వల్ల లతకు ఎలాంటి సమస్యా ఉండదు. ఒక వేళ అలా జరిగితే మీరు ఏ శిక్ష వేసినా భరిస్తాను' అని చెప్పి లతను తీసుకొని వెళ్ళిపోయాడు.

- వై. వరలక్ష్మి, 9948794051

గృహలక్ష్మితో గూడు గోస తీరదు

(మొదటిపేజీ తరువాయి)

యాత్ర శుక్రవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం బావురావుపేట్ పోరాట కేంద్రానికి చేరుకుంది. బావురావుపేట్ శివారులో రెండు నెలలుగా పేదలు చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాటానికి మద్దతు తెలిపారు. పోరాట కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరయ్య మాట్లాడారు.

పేదలు చేపట్టిన భూపోరాటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చితీరాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిందని, ఈ పథకం ద్వారా పేదలకు ఎలాంటి ప్రయోజనమూ ఉండదని అన్నారు. ఇంటి స్థలం ఉంటే గృహలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలు ఇస్తామని చెబుతోందని ఈ నిధులతో నిర్మాణం చేయడం కష్టమని అన్నారు. ఇంటి స్థలం కోసంలేని వారెవరూ గృహలక్ష్మి పథకంతో లబ్దిపొందలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం గంపగుత్తగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు రూ.8లక్షలతో నిర్మిస్తుంటే పేదలు వ్యక్తిగతంగా రూ.3లక్షలతో ఇంటి నిర్మాణం ఎలా పూర్తి చేసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇంటి సమస్య తీరాలంటే రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వడంతోపాటు రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు మొత్తం రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు, స్థలం లేనివారు తప్పనిసరై ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఎక్కడైతే గుడిసెలు వేసుకున్నారో అక్కడే స్థలం ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మోసం చేసినందున, రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పకుండా పేదలకు న్యాయం చేయాలన్నారు. ఒక్క చెన్నూర్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 61 కేంద్రాల్లో గతేడాది నుంచి పోరాటం కొనసాగుతోందన్నారు. ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్న వారికి మద్దతుగా చేపట్టిన ఈ బస్సు యాత్ర 27న రంగారెడ్డి జిల్లాకు చేరుకుంటుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో బహిరంగ సభకు ముందే ఇండ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేల ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని, అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బస్సు యాత్ర బృందం సభ్యులు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, వృత్తిదారుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ పైళ్ల ఆశయ్య, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బొప్పని పద్మ డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట రమేశ్, అనుగంటి వెంకటేశ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్, ,తదితరులు పాల్గొన్నారు.

వేగంగా విస్తరిస్తున్న నైరుతి

(మొదటిపేజీ తరువాయి)

జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సిద్దిపేట, సూర్యాపేట, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలున్నాయి. శుక్రవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 401 ప్రాంతాల్లో వర్షం పడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో అత్యధికంగా 8.10 సెంటీమీటర్ల వాన పడింది. 93 ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.

పటాన్‌చెరు వరకు మెట్రో పొడిగిస్తామనడం హాస్యాస్పదం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నడిబొడ్డున మెట్రోరైల్‌కు దిక్కులేదు కానీ పటాన్‌చెరు వరకు పొడిగిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ విమర్శించారు. ఓల్డ్ సిటీ (పాతబస్తీ) మీదుగా ఇమ్లిబన్ నుంచి ఫలక్‌నుమా కారిడార్ వరకు 5.5 కిలోమీటర్ల మెట్రో రైలును విస్తరించే ప్రణాళికను 2018లోనే అసెంబ్లీలో సీఎం ప్రకటించారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ఆ పనులను ప్రారంభించలేదని పేర్కొన్నారు.

నిరుపేదలందరికీ 125 గజాల స్థలం ఇవ్వాలి

- తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలందరికీ వెంటనే 125 గజాల స్థలం ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా చెన్నూరు నుంచి జగిత్యాల జిల్లాకు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని వాణినగర్, ఎస్సారెస్పీ చిన్న కెనాల్ పక్కన వడ్డెరా, బుడగ జంగాలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని నాయకులు సందర్శించారు. గుడిసెవాసులు, పేదలు బోనాలు, బతుకమ్మలతో యాత్ర బృందానికి స్వాగతం పలికారు. అనంతరం కోరుట్లలో నిర్వహించిన సభలో నేతలు మాట్లాడారు. జిగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణీనగర్, ఎస్సారెస్పీ చిన్న కెనాల్ పక్కన గుడిసెలు వేసుకుని కొన్నేండ్లుగా ఇక్కడే నివసిస్తున్న నిరుపేదలందరికీ 125గజాల ఇంటి స్థలం కేటాయించి, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ పోరాటంలో భాగంగా కోరుట్లలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకోగా వారిపై పలుమార్లు దాడులు చేసి గుడిసెలను తొలగించి తగలబెట్టారని, 65 మందిపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. పది మందిపై లాఠీచార్జి చేసి గాయపరిచినా పేదలందరూ జంకకుండా పోరాడుతున్నారని తెలిపారు. ఆ సమయంలో వర్షం కురిసినా లెక్కచేయకుండా సభ సాగగా.. పేదలు సైతం కదల్లేదు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక నాయకులు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్‌రాములు, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, వృత్తి సంఘాల రాష్ట్ర కో-కన్వీనర్ ఆశయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రమేష్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పాల్గొన్నారు.

సీఎం సారూ...కనికరించండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమైంది. దీంతో బడులకు స్పౌజ్ టీచర్లు హాజరవుతున్నారు. అయితే భర్త ఒకచోట, భార్య మరో చోట.. పిల్లలు మరోచోట ఉంటున్నారు. ఇక స్పౌజ్ టీచర్లపైనే ఆధారపడి ఉన్న తల్లిదండ్రులు మరింత ఇబ్బంది పడుతున్నారు. కుటుంబాలకు దూరంగా ఉండలేక, ఉద్యోగం చేయలేక వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, భాషా పండితుల స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

ఆ జిల్లాల్లో ఖాళీలున్నా...

అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయ దంపతుల బదిలీలు చేపట్టేందుకు అవసరమైన ఖాళీలు అందుబాటులో ఉన్నాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ఉదాహరణకు సూర్యాపేట జిల్లాలో 21 మంది ఎస్జీటీలు స్పౌజ్ బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ జిల్లాలో సుమారు 300 ఎస్జీటీ పోస్టుల ఖాళీలు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో కేవలం ఐదుగురు మాత్రమే స్పౌజ్ బదిలీ కోసం దరఖాస్తు చేశారు. అక్కడ వందల సంఖ్యలో ఖాళీలున్నట్టు సమాచారం. స్పౌజ్ బదిలీలు జరగని మిగతా జిల్లాలైన వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, సిద్దిపేట, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మంచిర్యాల, ఖమ్మం జిల్లాల్లో కూడా దాదాపు ఇదే విధమైన పరిస్థితి నెలకొంది. ఆ 13 జిల్లాల్లోని స్పౌజ్ బదిలీలను చేపట్టేందుకు పాఠశాల విద్యాశాఖ ఎందుకు ఆసక్తి చూపడం లేదంటూ ఉపాధ్యాయ దంపతులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపడితే ఉపాధ్యాయ ఖాళీలుండబోవని, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

మలిదశ ఉద్యమానికి సిద్ధమవుతాం : వివేక్

మలిదశ ఉద్యమానికి సిద్ధమవుతామని స్పౌజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వివేక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. 13 జిల్లాల్లో స్పౌజ్ టీచర్లకు బదిలీలు చేపట్టి న్యాయం చేసేంత వరకు ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తామని వివరించారు.

పొలిటికల్ హీట్

(మొదటిపేజీ తరువాయి)

మొదలైంది. ఇక ఐటీ, ఈడీ, సీబీఐలను నమ్ముకున్న బీజేపీ 'మునుగోడు'తో డీలాపడి, కర్నాటక ఫలితాలతో 'బేర్' మంటూ రాష్ట్రంలో తమ స్థానం ఎక్కడోనని వెతుకులాట మొదలెట్టింది. ఏ నేత ఎప్పుడు ఎటు జంప్ అవుతాడో అర్థంకాని స్థితిలో ఎవరికి వారు తమ రాజకీయ భవిష్యత్ కోసం పావులు కదుపుతున్నారు. కర్నాటకలో కాంగ్రెస్ విజయం తర్వాత రాష్ట్రంలో రాజకీయపరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ విషయాన్ని బీఆర్ఎస్ కూడా గమనించింది. అందుకే ఇటీవలి బహిరంగ సభల్లో సీఎం కేసీఆర్ సహా మంత్రులంగా తమ వాగ్బాణాల్ని కాంగ్రెస్‌పైకి ఎక్కుపెడుతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయ వేడి రగిలిస్తున్నారు. మరోవైపు సీఎం కేసీఆర్ కోవర్టులు బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్నారనీ, ఆయారాం, గయారాంల సమాచారంపై ఆయనకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతున్నదనే ప్రచారమూ జరుగుతున్నది. అదే సమయంలో పోలీస్ ఇంటలిజెన్స్ వ్యవస్థ కూడా రాజకీయ పరిణామాలు, నేతల కదలికలపై సీఎం కేసీఆర్‌కు ఎప్పటికప్పుడు రిపోర్టులు ఇస్తున్నట్టు సమాచారం.

ఢిల్లీ వెళ్తారా?

బీజేపీతో కొంత కాలంగా అంటీముట్టనట్టున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎంపీ రాజగోపాల్‌రెడ్డికి అధిష్టానం నుంచి పిలుపువచ్చినా, వారు వెళ్తారా...లేదా అనే చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతున్నది. దానికితోడు ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావుతో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భేటీ రాష్ట్రంలో మరింత రాజకీయ వేడిని రగిల్చింది. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కర్నాటక కాంగ్రెస్ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం చర్చనీయాంశమైంది. రాజగోపాల్‌రెడ్డికి మార్గాన్ని సుగమం చేయడం కోసమేనంటూ ప్రచారం జరుగుతున్నది. ఈటల, రాజగోపాల్‌రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు రాగానే శుక్రవారం సాయంత్రం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో బండి సంజయ్ సమావేశమవడం పలు ఊహాగానాలకు తావిస్తున్నది.

బీఆర్ఎస్ రివర్స్ ఆపరేషన్

రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌తో అప్రమత్తమైన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కూడా రివర్స్‌గేర్‌లో పని మొదలుపెట్టారు. రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్‌లోని కీలక నేతలను బీఆర్ఎస్‌లోకి లాక్కోవడంపై దృష్టిపెట్టారు. అందులో భాగంగానే సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌పై ఫోకస్ పెట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. ఆ క్రమంలోనే ఉత్తమ్‌తో సీక్రెట్‌గా ఎమ్మెల్సీ వద్దిరాజు రవిచంద్ర సమాశమైనట్టు తెలిసింది. ఎమ్మెల్సీ కవితపై ఈడీ కేసులు స్తబ్దుగా మారడానికి బీఆర్ఎస్, బీజేపీ మధ్యలో కుదిరిన ఒప్పదమేనంటూ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే శుక్రవారం బహిరంగంగా విమర్శించారు. అమిత్‌షాతో కేటీఆర్ భేటీ కూడా అందులో భాగమేనంటూ కొనసాగింపును ఇచ్చారు. ఆయన ప్రశ్నలోనూ అర్థముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు అలవెన్స్‌లు పెంపు

(మొదటిపేజీ తరువాయి)

30 శాతం.

- బదిలీపై వెళ్లే ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ 30శాతం.
- సెలవురోజుల్లో పనిచేసే లిఫ్ట్ ఆపరేటర్లు, డ్రైవర్లకు అదనంగా రూ. 150 చెల్లింపు.
- షెడ్యూల్ ఏరియాలో పనిచేసే ఉద్యోగులకు స్పెషల్ కాంపన్సేటరీ అలవెన్స్ 30శాతం.
- వికలాంగ ఉద్యోగులకు ఇచ్చే కన్వీనియన్స్ అలవెన్స్ రూ. 2వేల నుంచి రూ. 3వేలకు పెంపు.
- ఇండ్లు నిర్మించుకునే ఉద్యోగులకు ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ. 30లక్షలకు పెంచుతూ నిర్ణయం.
- కారు కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ. 6 లక్షల నుంచి రూ.9 లక్షలకు పెంపు.
- మోటార్ సైకిల్ కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ రూ.80వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతూ నిర్ణయం.
- ఉద్యోగుల పిల్లల వివాహాలకు సంబంధించి.. కుమార్తె పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ. లక్ష నుంచి రూ. 4 లక్షలకు పెంపు.
- కుమారుడి పెండ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ. 75వేల నుంచి రూ. 3 లక్షలకు పెరిగింది.
- స్టేట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ ఉద్యోగులకు ఇచ్చే ఇన్సెంటివ్ 30శాతం.
- గ్రేహౌండ్స్, ఇంటిలిజెన్స్, ట్రాఫిక్, సీఐడీ, ఆక్టోపస్, యాంటీ నక్సలైట్ స్క్వాడ్ విభాగాల్లో పని చేసే పోలీసులకు ఇచ్చే స్పెషల్ అలవెన్స్‌ను 2020 పే స్కేల్ ప్రకారం వర్తింపజేయాలని నిర్ణయం.
- పెన్షనర్లు మరణిస్తే అందించే తక్షణ సాయం రూ. 20 వేల నుంచి రూ. 30వేలకు పెంపు.
- ప్రొటోకాల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తించే అన్ని విభాగాల్లోని ఉద్యోగులకు అదనంగా 15శాతం స్పెషల్ అలవెన్స్ ఇవ్వాలని నిర్ణయించింది. కొద్దిరోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం 2.73 శాతం డీఏ ప్రకటించింది. తాజాగా మరింత ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. విభాగాల వారీగా ఆదేశాలు జారీ చేసింది.

చైనాతో ప్రచ్ఛన్న యుద్ధం పేరిట... మోడీతో జట్టు కట్టొద్దు

(మొదటిపేజీ తరువాయి)

మోడీ నేతృత్వంలో భారతదేశం ఎలా ఉన్నదో అమెరికా పౌరులు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. హిందూ జాతీయతావాద సిద్ధాంతం అనే పదునైన ఆయుధంతో ఆయన ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారని వివరించారు.

'నరేంద్ర మోడీ కొందరికి గర్వకారణం కావచ్చు. కానీ చాలా మంది ఆయన నిరంకుశత్వాన్ని, అణచివేతను చవిచూశారు. ఇది మనందరికీ ఆందోళన కలిగిస్తోంది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ, విద్యా స్వేచ్ఛ వంటి ప్రపంచ సూచికలలో భారత్ స్థానం పడిపోయింది. ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై వేధింపులు పెరిగిపోతున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, మీడియా కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయి. స్వేచ్ఛను హరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. పార్లమెంట్ సభ్యత్వం రద్దు ద్వారా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా కుట్ర పన్నారు. పాఠ్య పుస్తకాల నుండి ముస్లింల చరిత్రను తొలగించారు. కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం తగ్గిపోయింది. సంపన్నులు మరింత సంపన్నులు అవుతున్నారు. ఆహారధాన్యాల ధరలు పెరిగాయి. ఆరోగ్య రంగంలో ప్రభుత్వ వ్యయం తగ్గింది. పర్యావరణ కార్యకర్తలపై ఉక్కుపాదం మోపుతున్నారు' అని జససోఫ్ వివరించారు. భారత్‌లో మత విద్వేషాలు పెచ్చరిల్లాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ అల్లర్లకు కారకుడంటూ మోడీకి అమెరికా వీసా నిరాకరించిందని గుర్తు చేశారు.

శాంసన్‌కు పిలుపు

- రుతురాజ్, ముకేశ్‌లకు సైతం
- విండీస్‌తో వన్డేలకు భారత జట్టు

ముంబయి : సంజు శాంసన్ భారత వన్డే జట్టుకు ఎంపికయ్యాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు సారథ్యం వహిస్తున్న సంజు శాంసన్‌కు జాతీయ జట్టు తరఫున న్యాయమైన అవకాశాలు లభించలేదనే విమర్శ ఎక్కువగా వినిపిస్తోంది. స్వదేశంలో ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో బిగ్ హిట్టర్ సంజు శాంసన్‌కు సీనియర్ సెలక్షన్ కమిటీ జట్టులో చోటు కల్పించింది. ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో భేటీ అయిన సీనియర్ సెలక్షన్ కమిటీ విండీస్ పర్యటనలో మూడు వన్డేలకు జట్టును ఎంపిక చేసింది. విండీస్‌తో టీమ్ ఇండియా ఐదు టీ20లు సైతం ఆడాల్సి ఉంది. పొట్టి ఫార్మాట్‌కు జట్టును తర్వాత ప్రకటిస్తామని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. భారత్, విండీస్ తొలి వన్డే జులై 27న క్వీన్ పార్క్ ఓవల్‌లో, చివరి వన్డే ఆగస్టు 1న బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో జరుగనున్నాయి.



రుతురాజ్‌కూ చోటు : యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు సంజు శాంసన్ వన్డే జట్టులోకి వచ్చాడు. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ సాధించి సెలక్షన్‌కు అందుబాటులో ఉంటే.. ఈ ఇద్దరిలో ఒకరు త్యాగానికి సిద్ధం కావాల్సిందే. దీంతో విండీస్ టూర్‌లో ఉత్తమ ప్రదర్శన చేసేందుకు ఇటు కిషన్, అటు శాంసన్ సిద్ధమవుతున్నారు. టాప్ ఆర్డర్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్, పేసర్ ముకేశ్ కుమార్ సైతం వన్డేలో చోటు దక్కించుకున్నారు. రోహిత్ సారథ్యంలో.. హార్దిక్ పాండ్య వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో మూడు సార్లు సున్నా పరుగులకే నిష్క్రమించిన సూర్యకుమార్ యాదవ్ జట్టులో చోటు నిలుపుకున్నాడు. వాషింగ్టన్ సుందర్ జట్టులో చోటు కోల్పోగా.. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌కు తోడు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లు జట్టులో నిలిచారు. మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, జైదేవ్ ఉనద్కత్, ముకేశ్ కుమార్‌లు పేస్ విభాగంలో ఉన్నారు.

భారత వన్డే జట్టు

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శార్దుల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, జైదేవ్ ఉనద్కత్, మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్ కుమార్.

పుజారాపై వేటు



- యశస్వి జైస్వాల్‌కు పిలుపు
- రహానెకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు
- విండీస్‌తో టెస్టులకు భారత జట్టు ఎంపిక

సీనియర్ సెలక్షన్ కమిటీ ఎట్టకేలకు ఓ పెద్ద నిర్ణయం తీసుకుంది!. కొంతకాలంగా పేలవ ప్రదర్శన చేస్తున్న చతేశ్వర్ పుజారాకు ఉద్వాసన పలికింది. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్లో తేలిపోయిన పుజారాను సెలక్షన్ కమిటీ టెస్టు జట్టు నుంచి తప్పించింది. అతడి స్థానంలో యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌కు జట్టులో చోటు కల్పించింది. కరీబియన్లతో భారత్ రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది.

నవతెలంగాణ-ముంబయి

2025 ఐసీసీ డబ్ల్యూటీసీ వేటను టీమ్ ఇండియా భిన్నంగా మొదలుపెట్టనుంది. మరో రెండేండ్ల తర్వాత టెస్టు చాంపియన్‌షిప్ మెగా పోరు ఉండటంతో.. భవిష్యత్‌ను గమనంలో ఉంచుకుని టెస్టు జట్టుకు రూపకల్పన చేస్తోంది!. అందులో భాగంగానే ఫామ్ కోల్పోయి జట్టుకు భారమైన చతేశ్వర్ పుజారాను జట్టు నుంచి తప్పించింది. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. జులై 12న భారత్, వెస్టిండీస్ తొలి టెస్టు డొమినికాలో ఆరంభం కానుండగా.. రెండో టెస్టు జులై 20 నుంచి పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో షెడ్యూల్ చేశారు. 2019 కరీబియన్ పర్యటనలో టెస్టు సిరీస్‌ను భారత్ 2-0తో క్వీన్‌స్వీప్ చేసింది. విండీస్ గడ్డపై వరుసగా గత నాలుగు టెస్టు సిరీస్ విజయాలు సాధించిన టీమ్ ఇండియా.. తాజాగా వరుసగా ఐదో టెస్టు సిరీస్‌ను సొంతం చేసుకోవాలని చూస్తుంది. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్ సహా రిషబ్ పంత్ ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్‌లో కొనసాగుతున్నారు. విండీస్ పర్యటనకు సెలక్షన్ కమిటీ ఈ ముగ్గురిని పరిగణనలోకి తీసుకోలేదు.

ముగ్గురికి పిలుపు : రుతురాజ్ గైక్వాడ్ గైర్హాజరీలో ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు స్టాండ్‌బై ఆటగాడిగా ఎంపికైన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్.. తాజాగా టెస్టు జట్టులోకి వచ్చాడు. ఐపీఎల్, దేశవాళీ ఫస్ట్ క్లాస్ సీజన్లో నిలకడగా రాణిస్తున్న జైస్వాల్‌కు సెలక్షన్ కమిటీ తొలిసారి జాతీయ జట్టు పిలుపు అందించింది. యశస్వి జైస్వాల్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్, పేసర్ ముకేశ్ కుమార్‌లు టెస్టు జట్టుకు ఎంపికయ్యారు. స్టార్ పేసర్ మహ్మద్ షమికి విశ్రాంతి లభించగా.. ఉమేశ్ యాదవ్‌పై వేటు పడింది. ఉమేశ్ యాదవ్ స్థానంలో నవదీప్ సైని జట్టులో చోటు సాధించాడు. మహారాష్ట్ర తరఫున రుతురాజ్ 28 మ్యాచుల్లో ఎనిమిది సెంచరీలు బాదాడు. రుతురాజ్ బ్యాటింగ్ సగటు 42.19. ఇక యశస్వి జైస్వాల్ ముంబయి తరఫున 26 ఇన్నింగ్స్‌ల్లో 80.21 సగటుతో అదరగొట్టాడు. ఇటీవల ఇరానీ కప్‌లోనూ జైస్వాల్ 213, 144 ఇన్నింగ్స్‌లతో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఓపెనర్, నం.3 బ్యాటర్‌గా జైస్వాల్‌కు మంచి రికార్డుంది. పేసర్ ముకేశ్ కుమార్ బెంగాల్ తరఫున ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. 39 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 149 వికెట్లు పడగొట్టాడు.



రహానెకు వైస్ కెప్టెన్సీ : ఈ ఏడాది ఫిబ్రవరిలో టెస్టు జట్టు నుంచి ఉద్వాసనకు గురైన అజింక్య రహానె ఐపీఎల్16లో అనూహ్యంగా కొత్త అవతారంలో అదరగొట్టాడు. ఐపీఎల్ మెరుపులతో ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆడే అవకాశం దక్కించుకున్న రహానె.. తాజాగా వెస్టిండీస్ టూర్‌లో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు సైతం అందుకున్నాడు. ఇక చతేశ్వర్ పుజారాపై వేటుతో భారత జట్టు నం.3 స్థానంలో కొత్త బ్యాటర్‌ను చూడబోతుంది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా రానుండగా.. యశస్వి జైస్వాల్ నం.3 స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం కనిపిస్తుంది. యశస్వి జైస్వాల్ జాతీయ జట్టు తరఫున అరంగ్రేటం కోసం ఎదురు చూస్తున్నాడు. మరోవైపు రుతురాజ్ వైట్‌బాల్ ఫార్మాట్‌లో అరంగ్రేటం చేయగా.. ముకేశ్ కుమార్ సైతం ఏ ఫార్మాట్‌లోనూ ఇంకా తొలి మ్యాచ్ ఆడలేదు.

పేస్ దళపతి సిరాజ్ : హైదరాబాద్ మియా భాయ్ మహ్మద్ సిరాజ్ భారత జట్టు నయా పేస్ దళపతి. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో దూరం కాగా, మహ్మద్ షమికి విశ్రాంతి లభించింది. దీంతో సెలక్షన్ కమిటీ మహ్మద్ సిరాజ్ సారథ్యంలోని పేస్ విభాగాన్ని ఎంచుకుంది. సిరాజ్ ముందుండి నడిపించనుండగా.. శార్దుల్ ఠాకూర్, నవదీప్ సైని, ముకేశ్ కుమార్, జైదేవ్ ఉనద్కత్‌లు అతడికి సహకారం అందించనున్నారు. స్పిన్, ఆల్‌రౌండర్ విభాగంలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్ జట్టులో నిలిచారు. వికెట్ కీపర్లుగా తెలుగు తేజం శ్రీకర్ భరత్, ఇషాన్ కిషన్‌లు ఎంపికయ్యారు. రోహిత్, విరాట్‌లకు విశ్రాంతి లభిస్తుందని అంచనాలు ఏర్పడినా.. స్టార్ క్రికెటర్లు ఇద్దరూ కరీబియన్ టెస్టు సవాల్‌కు సిద్ధం కానున్నారు.

భారత టెస్టు జట్టు

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, అజింక్య రహానె (వైస్ కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దుల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, జైదేవ్ ఉనద్కత్, నవదీప్ సైని.



టాలన్స్‌కు ఎదురుందా?

- గోల్డెన్ ఈగల్స్‌తో నేడు సెమీఫైనల్
- ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ 2023

జైపూర్ : ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్) తుది అంకానికి చేరుకుంది. ఆరు జట్లు పోటీపడిన అరంగ్రేట సీజన్ గ్రూపు దశ మ్యాచులు గురువారంతో ముగియగా.. నేడు సెమీఫైనల్స్‌తో అంతిమ ఘట్టానికి తెర లేవనుంది. గ్రూప్ దశలో ఏడు విజయాలతో తెలుగు టాలన్స్, మహారాష్ట్ర ఐరన్‌మెన్ అగ్రస్థానాల్లో నిలువగా.. రాజస్థాన్ పేట్రియాట్స్, గోల్డెన్ ఈగల్స్ యూపీ టాప్-4లో నిలిచి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. నేడు తొలి సెమీఫైనల్లో రాజస్థాన్ పేట్రియాట్స్‌తో మహారాష్ట్ర ఐరన్‌మెన్ తలపడనుంది. గ్రూప్ దశలో ఐరన్‌మెన్‌పై గెలుపొందిన జట్లలో రాజస్థాన్ పేట్రియాట్స్ ఒకటి. ఇక రెండో సెమీఫైనల్లో తెలుగు టాలన్స్‌తో గోల్డెన్ ఈగల్స్ ఉత్తర్‌ప్రదేశ్ తలపడనుంది. రాత్రి 7 నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో మ్యాచులు ప్రసారం.

ఇక తెలుగు టాలన్స్ నేడు సెమీఫైనల్లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. గోల్డెన్ ఈగల్స్ యూపీతో గ్రూప్ దశలో రెండు మ్యాచుల్లోనూ విజయాలు సాధించిన టాలన్స్ నేడు హ్యాట్రిక్‌పై కన్నేసింది. నసీబ్ సింగ్ (72), కైలాష్ పటేల్ (53), దేవిందర్ సింగ్ భుల్లార్ (52) అర్థ సెంచరీ గోల్స్‌తో తెలుగు టాలన్స్‌ను ముందుండి నడిపిస్తున్నారు. తెలుగు టాలన్స్ గోల్ కీపర్ రాహుల్ 150కి పైగా సేవ్‌లతో లీగ్‌లోనే విజయవంతమైన గోల్‌కీపర్‌గా కొనసాగుతున్నాడు. ఒత్తిడిలో రెట్టింపు ఉత్సాహంతో చెలరేగటం తెలుగు టాలన్స్ అదనపు బలం. గ్రూప్ దశలో ఎన్నో మ్యాచుల్లో వెనుకంజలో నిలిచినా.. వరుస గోల్స్ నమోదు చేసి ఆధిక్యమే కాదు విజయాలు నమోదు చేసింది. తెలుగు టాలన్స్‌ను నేడు సెమీఫైనల్లో గోల్డెన్ ఈగల్స్ యూపీ ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి.

ప్రణయ్ పరాజయం

తైపీ ఓపెన్ బ్యాడ్మింటన్

తైపీ (చైనీస్ తైపీ) : తైపీ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో భారత పోరాటానికి తెరపడింది. క్వార్టర్‌ఫైనల్స్‌కు ముందే భారత షట్లర్లు ఇంటిముఖం పట్టగా.. క్వార్టర్స్‌లో స్టార్ ఆటగాడు హెచ్.ఎస్ ప్రణయ్ పోరాటం ముగించాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ఐదో సీడ్, హాంగ్‌కాంగ్ ఆటగాడు లాంగ్ ఆంగాస్ 21-19, 21-8తో ప్రణయ్‌పై విజయం సాధించాడు. 38 నిమిషాల్లోనే ముగిసిన మ్యాచ్‌లో మూడో సీడ్ ప్రణయ్ ఆశించిన ప్రదర్శన కనబరచలేదు. తొలి గేమ్ నువ్వా నేనా అన్నట్టు సాగగా.. 11-9తో విరామ సమయానికి హెచ్.ఎస్ ప్రణయ్ ఆధిక్యంలో నిలిచాడు. ద్వితీయార్థంలో ప్రతి పాయింట్ ఆధిక్యం మారుతూ సాగింది. 12-12తో స్కోరు సమం చేసిన ఆంగాస్.. ప్రణయ్‌ని వెంబడించాడు. 19-19 వద్ద ప్రణయ్‌ని వెనక్కి నెట్టి హాంగ్‌కాంగ్ షట్లర్ పైచేయి సాధించాడు. ఇక రెండో గేమ్‌లో ప్రణయ్ చేతులెత్తేశాడు. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయాడు. 11-6తో విరామ సమయానికి ముందంజలో నిలిచిన ఆంగస్.. 21-8తో రెండో గేమ్‌ను, సెమీఫైనల్స్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు.



కరాటే చాంప్స్ చరణ్య, జయంతి



హైదరాబాద్ : ఏపీ, తెలంగాణ ఐసిఎస్ఈ, ఐఎస్‌సి రీజినల్ జాతీయ కరాటే చాంపియన్‌షిప్స్‌లో చరణ్య, జయంతి విజేతలుగా నిలిచారు. కింగ్‌కోఠిలోని సెయింట్ జార్జ్ గర్ల్స్ గ్రామర్ స్కూల్‌లో జరిగిన అండర్-14 (26-30 కేజీలు) గర్ల్స్ ఫైనల్లో సాయి హర్షితపై పి. జయంతి 8-3తో గెలుపొందింది. 30-34 కేజీల విభాగంలో 2-0తో అంజలిపై విజయం సాధించిన చరణ్య టైటిల్ అందుకుంది. 34-38 కేజీల విభాగంలో మార్యమ్, 34-38 కేజీల విభాగంలో లీలా జేన్, 42-46 కేజీల విభాగంలో సిరి, ఓవర్ 50 కేజీల విభాగంలో స్వాతి విజేతలుగా నిలిచారు. విజేతలకు సెయింట్ జార్జ్ గర్ల్స్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ మార్లీన్ ఏస్తర్ బహుమతులు ప్రదానం చేశారు.

ఉత్సాహంగా ఒలింపిక్ డే రన్



హైదరాబాద్ : అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ఒలింపిక్ డే రన్ ఉత్సాహభరితంగా సాగింది. హైదరాబాద్ వ్యాప్తంగా 15 కేంద్రాల నుంచి క్రీడాకారులు, విద్యార్థులు ఒలింపిక్ స్ఫూర్తి రన్‌తో ఎల్‌బి స్టేడియంకు చేరుకున్నారు. 15000 మందికి పైగా పాల్గొన్న ఒలింపిక్ డే రన్ ముగింపు వేడుక ఎల్బీ స్టేడియంలో జరిగింది. రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, తెలంగాణ ఒలింపిక్ సంఘం ఆఫీస్ బేరర్లు 15 కేంద్రాల నుంచి వచ్చిన ఒలింపిక్ జ్యోతిలను అందుకున్నారు. 'లెట్స్ రన్' నినాదంతో ప్రతి రోజు 30 నిమిషాల వ్యాయామంతో ఆరోగ్యం, ఆహ్లాదం సొంతం చేసుకోవాలని ఈ సందర్భంగా క్రీడాకారులు, విద్యార్థులకు సూచించారు.



రామ్

నయా రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

రామ్ పోతినేని హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. దసరా సందర్భంగా అక్టోబర్ 20న విడుదల చేయాలని మేకర్స్ తొలుగ భావించారు. అయితే ఆ విడుదల తేదీకి ముందుగానే ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 15న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ లుక్ అందర్నీ అలరిస్తోంది. ఇందులో శ్రీలీల రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది.

రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ థండర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. భారీ అంచనాలతో ఈ సినిమా సెప్టెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాత: శ్రీనివాస చిట్టూరి, ప్రెజెంట్స్: జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్, సంగీతం: ఎస్ఎస్ తమన్, డివోపీ: సంతోష్ డిటాకే, ఎడిటింగ్: తమ్మిరాజు.

భిన్న కాన్సెప్ట్‌తో ఎస్కేప్



శ్రుతి పులారి

బాణాల క్రియేటీవ్ వర్క్స్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం 'ఎస్కేప్'. ఈ సినిమా బెస్ట్ స్టోరీ, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ మూవీ, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్, బెస్ట్ కెమెరామెన్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ ఫిమేల్ సింగర్ ఇలా దాదాపు 30 జాతీయ-అంతర్జాతీయ అవార్డులు గెలుచుకుంది.

ఈ సందర్భంగా మేకర్స్ సినిమా విశేషాలను షేర్ చేసుకోవడానికి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరోయిన్ శ్రుతి పులారి మాట్లాడుతూ,'మొదటి సినిమాకే ఇంత మంచి హీరోయిన్ పాత్ర రావడం, అందులోనూ సింగిల్ క్యారెక్టర్ మూవీ చేయటం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా 5 భాషల్లో విడుదల అవుతుంది. సినిమా విడుదలకు ముందే ఇలా ఎన్నో అవార్డులు గెలుచుకోవడం అద్భుతమైన విషయం' అని తెలిపారు.'ఈ సినిమాని కొత్త తరహ చిత్రీకరణ విధానంతో కేవలం పది రోజుల్లోనే చిత్రీకరణ పూర్తి చేశాం. ప్రస్తుతం ఈ చిత్రం చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇప్పటికే మాంగో మ్యూజిక్ ద్వారా ఈ చిత్రంలోని రెండు పాటలని విడుదల చేశాం. అవి ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నాయి' అని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్ కుమార్ పీ.ఏ అన్నారు.

నిర్మాత టి.రామసత్యనారాయణ మాట్లాడుతూ,'వైవిధ్యమైన కథతో దర్శకులు శ్రీధర్ బాణాల ఎంతో క్రియేటీవ్‌గా తెరకెక్కించారు' అని చెప్పారు. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ ప్రజ్వల క్రిష్ ఒక పాటని అందించగా, మరో పాటని వెంకట్ ఐనాల అందించారు. బ్యాగ్రౌండ్ స్కోర్ జె. భాను ప్రసాద్ సమకూర్చారు.

నవచిత్రం

కచ్చితంగా నాన్న పోలికే..



రామ్‌చరణ్, ఉపాసన

'ఏ తండ్రైనా తన బిడ్డను తొలిసారి తాకగానే ఎలాంటి అనుభూతి, ఆనందం కలుగుతుందో నాకూ అలాగే ఉంది. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న తరుణం వచ్చింది. ఓ తండ్రికి ఇంతకన్నా ఆనందం ఏముంటుంది. ఆనందంలో మాటలు కూడా రావడం లేదు' అని హీరో రామ్‌చరణ్ అన్నారు.

రామ్ చరణ్, ఉపాసన దంపతులకు ఈనెల 20న పాప పుట్టిన సంగతి తెలిసిందే. పాప పుట్టిన మూడో రోజున హాస్పిటల్ నుంచి ఉపాసన డిశ్చార్జ్ అయిన నేపథ్యంలో మీడియాతో రామ్ చరణ్ మాట్లాడుతూ, "ఉపాసన, పాప రికవర్ కావటంతో హాస్పిటల్ నుంచి ఇంటికి వెళుతున్నాం. డాక్టర్ సుమన, డాక్టర్ రుమ, డాక్టర్ లత, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ అమితా ఇంద్రసేన, తేజస్విగారు సహా ఎంటైర్ అపోలో టీమ్‌కి థాంక్స్. చాలా బాగా చూశారు. అలాగే మా అభిమానుల ప్రార్దనలు, వాళ్ల చేసిన పూజలు గురించి ఎంత చెప్పినా తక్కువే. వాళ్లను ఎప్పటికీ మరచిపోలేను. మీరందరూ అందించిన బ్లెస్సింగ్స్ మా పాపకు ఎప్పుడూ ఉంటాయి. ఇంతకన్నా మధుర క్షణాలను మరచిపోలేను. ఈ అభిమానం మా పాపకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. 21వ రోజు పాపకు పేరు పెడదామని అనుకుంటున్నాను. నేను, ఉపాసన ఇప్పటికే ఓ పేరు అనుకున్నాం. తప్పకుండా అది అందరికీ తెలియజేస్తాను. చాలా సంవత్సరాలుగా మేం ఎదురు చూస్తున్న మంచి తరుణమిది. పాప ఎవరి పోలిక అని అందరూ అడుగుతున్నారు.. ఇంకెవరు కచ్చితంగా నాన్న పోలికే (నవ్వుతూ)'. పాప రాకతో మాతోపాటు నాన్న(చిరంజీవి), అమ్మ అందరం చాలా సంతోషంగా ఉన్నాం. మీ ప్రేమ, అభిమానాలు ఎప్పటికీ ఉంటాయని ఆశిస్తున్నాను' అని చెప్పారు.

దర్శకుడు నీలకంఠ తెరకెక్కిస్తున్న తాజా సినిమా 'సర్కిల్'. ఈ చిత్రంలో సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై కీలక పాత్రల్లో నటించారు.

సర్కిల్.. సరికొత్త థ్రిల్లర్



రిచా పనై. సాయి రోనక్

ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎమ్.వి శరత్ చంద్ర, టి సుమలత అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని జూలై 7న విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఒక ఫొటోగ్రాఫర్ జీవితం చుట్టూ అల్లుకున్న కథతో ఈ సినిమా తెరకెక్కింది. తన జీవితంలో శత్రువులెవరో, మిత్రులెవరో తెలియని సందిగ్ధంలో హీరో ఏం చేశాడనేది ఆసక్తికరంగా చూపించబోతున్నారు దర్శకుడు నీలకంఠ. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సినిమా కూడా ప్రేక్షకాదరణ పొందు తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతున్నారు.

యూనిక్‌గా ఉండే చిత్రం

చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన సినిమా "అన్నపూర్ణ ఫోటో స్టూడియో". మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 21న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను డైరెక్టర్ మారుతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమాని చెందు 80, 90 బ్యాక్ డ్రాప్‌లో నేటివిటీ ఎక్కడా మిస్ కాకుండా యూనిక్‌గా తెరకెక్కించాడు. లావణ్య చైతన్య ప్రామిసింగ్‌గా నటించారు. ఇలా క్రియేటివిటివ్‌గా, ప్యాషన్‌గా రూపొందించే చిత్రాలు చాలా తక్కువగా ఉంటాయి. టీజర్ చూస్తే ఇదొక క్వాలిటీ ఫిల్మ్ అనిపిస్తోంది. సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. 'టీజర్‌తో మా సినిమా ఎలా ఉండబోతుందో అర్థమవుతుంది. మా సినిమాలోని బ్యూటీ చూడబోతున్నారు' అని హీరో చైతన్యరావ్ అన్నారు. దర్శకుడు చెందు ముద్దు మాట్లాడుతూ, 'నా గత చిత్రంలాగే ఇందులో కూడా సరికొత్త స్క్రీన్ ప్లే చూస్తారు. ఒక మంచి కథను ఆసక్తికర కథనంతో, అందమైన లొకేషన్స్‌తో, ఆకట్టుకునే మ్యూజిక్‌తో తెరకెక్కించాను. ఇప్పుడొస్తున్న చిత్రాలతో పోలిస్తే ఖచ్చితంగా భిన్నంగా ఉంటుంది. ఫస్ట్ కాపీ రెడీగా ఉంది. వచ్చిన అవుట్ పుట్‌తో సంతోషంగా ఉన్నాం. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రమవుతుంది' అని తెలిపారు.



రైతు సమస్యలతో..

జై యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి క్రియేషన్స్ సమర్పణలో యస్.యం.కె.ఫిల్మ్స్ పతాకంపై మోహన్ కృష్ణ, సౌజన్య, హరిణి రెడ్డి హీరో హీరోయిన్స్‌గా శ్రీ లక్ష్మణ్ దర్శకత్వంలో సింగులూరి మోహన్ రావు నిర్మించిన చిత్రం 'మోహన్ కృష్ణ గ్యాంగ్ లీడర్'. ఈ సినిమా విడుదలకు సిద్ధమైన సందర్భంగా సుమన్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడుతున్న ఒక బర్నింగ్ సమస్యపై నా క్యారెక్టర్ ఉంటుంది. రైతు పాత్రలో నటించినందుకు చాలా హ్యాపీగా ఉంది.' అని తెలిపారు. 'రైతు మీద, ఫ్రెండ్స్ మీద, రాజకీయం, స్నేహం ఇలా ఐదు బర్నింగ్ ఇష్యూస్ గురించి ఈ సినిమాలో చూపించాం. ఇందులో ఉన్న ఆరు పాటలకు ఘన శ్యామ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఐదు ఫైట్స్‌ను రామ్ సుంకర బాగా కంపోజ్ చేశారు. ఈ సినిమాను జూలై 7న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం' అని హీరో మోహన్ కృష్ణ అన్నారు. దర్శకుడు శ్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ, 'రైతు గురించి మంచి కాన్సెప్ట్ తీసుకొని చేసిన ఈ సినిమా లో జై కిసాన్, జై జవాన్ అనే నినాదం ఎంత గొప్పదో ఈ చిత్రంలో చూడొచ్చు' అని చెప్పారు.



ఫీల్ గుడ్ సినిమా..

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య రాజీవ్ కనకాల కీలక పాత్రధారులుగా శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్త్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఈ సినిమాలోని 'ఓసిని వయ్యారి రామ చిలుకో' అంటూ సాగే లిరికల్ వీడియోను హీరో ఆది సాయికుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ మధ్యన నాన్న కథల ఎంపికలో ఆచితూచి అడుగేస్తున్నారు. ఇందులో అయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫీల్ గుడ్ సినిమా అని, తన పాత్ర కొత్తగా ఉంటుందని నాన్న చెప్పారు. తాజాగా విడుదల చేసిన పాట నాకు బాగా నచ్చింది. లిరిక్స్ అర్థవంతంగా ఉన్నాయి. సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'జబర్దస్త్ కమెడీయన్‌గా ప్రేక్షకులు నన్ను ఆదరించారు. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేసి దర్శకుడిగా తొలి ప్రయత్నం చేశాను. కథ, మాట, పాటలు నేనే రాసుకుని నిర్మాతల సహకారంతో ఈ సినిమా పూర్తి చేశాం' అని తెలిపారు. 'మంచి కథతో తొలి ప్రయత్నం చేశాం. ఇందులో సాయి కుమార్ కొత్తగా కనిపిస్తారు. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం' అని నిర్మాత అన్నారు.



ప్రశాంత్, ఆది సాయికుమార్, శాంతి కుమార్

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.